# కరీంనగర్ వార్త

శుక్రవారం 2, డిసెంబర్ 2022 | 16 పేజీలు


## మన ఊరు - మన బడి పనులు వేగవంతం చేయాలి



16లో...

## సిండికేట్‌తో ప్రభుత్వ ఆదాయానికి గండి

**సిరిసిల్ల, ప్రభాతవార్త :** రాజన్న సిరిసిల్ల జిల్లాలో టాస్క్‌ఫోర్స్, పోలీసులు, పౌరసరఫరాల అధికారులు ప్రజా పంపిణీ రేషన్ బియ్యంను ప్రతిచోట జిల్లాలో ఏదోచోట పట్టుకుంటున్నారు. అయినా రేషన్ బియ్యం దందాను ఆపలేకపోతున్నారు. జనవరి 2021 నుండి సెప్టెంబర్ 2022 వరకు ప్రజా పంపిణీ రేషన్ బియ్యంను దొంగ చాటున సరఫరా చేస్తున్న వారిని అధికారులు పట్టుకొని 108 కేసులు నమోదు చేశారు. జిల్లా వ్యాప్తంగా పట్టుబడిన రేషన్ బియ్యం 3531.65 క్వింటాళ్లను స్వాధీనం చేసుకున్నారు. ఈ రేషన్ బియ్యం వేలం పాటలో పాల్గొన్న ట్రేడర్స్ అందరూ ప్రతి రైస్ మిల్లర్ల బినామీలతో టెండర్ వేస్తున్నారు. అందరూ వీరి దగ్గరి స్నేహితులే కావడం గమనార్హం. ఈ వేలం పాట ద్వారా రూ.59 లక్షల 42 వేల 350 రూపాయలు ప్రభుత్వ ఖజానాలో జమ చేశారు. పేదల బియ్యం పక్కదారిన రవాణా చేస్తూ పట్టుబడిన బియ్యానికి 59 లక్షలు ఇంత విలువ ఉంటే ఇంకా దొంగచాటున జిల్లాలో ఎన్ని కోట్ల రూపాయల రేషన్ దందా నడుస్తుందో అర్థం చేసుకోవచ్చు. రేషన్ బియ్యం అక్రమ రవాణా చేస్తూ పట్టుబడిన వాహనాలను సమీప పోలీస్ స్టేషన్‌లో కానీ రైస్ మిల్లులో కానీ వాహనాలను భద్రపరుస్తారు. అక్రమ రవాణా చేసే వాహనాల నంబర్లు వేరొక నంబర్ వేసుకొని దందా కొనసాగిస్తున్నారు.

2 లో..





## కాంగ్రెస్, బీజేపీ పాలనలో రాష్ట్ర అభివృద్ధి శూన్యం

**కేంద్ర ప్రభుత్వం రాష్ట్ర అభివృద్ధికి అడ్డుపడుతుంది**

**కేంద్ర ప్రభుత్వం చెప్పేదొకటి చేసేది ఒకటి**

**ఈ నెల 7న జగిత్యాలకు ముఖ్యమంత్రి రాక**

**మంత్రి తన్నీరు హరీష్ రావు**

2లో...

**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :** ఈనెల 7న జగిత్యాల జిల్లా కేంద్రంలో రాష్ట్ర ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు మొదట టిఆర్ఎస్ 100 కోట్లతో నిర్మిస్తున్న మెడికల్ కళాశాల భవనానికి శంకుస్థాపన చేసి, నూతనంగా నిర్మించిన జగిత్యాల కలెక్టర్ సముదాయాన్ని ప్రారంభించనున్నారని రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ, ఆర్థికశాఖ మంత్రి తన్నీరు హరీష్‌రావు తెలిపారు. అనంతరం అధికారులతో ప్రజాప్రతినిధులతో సమావేశం కానున్నారు. మధ్యాహ్నం 2.00 గంటల నుంచి సాయంత్రం 4.30 గంటల వరకు మోతె బహిరంగ సభలో పాల్గొంటారు.





2వ పేజీలో...

## ఓటరు జాబితా రూకల్పనలో రాజకీయ పార్టీలు సహకరించాలి

**పెద్దపల్లి జిల్లా ఎలక్ట్రోల్ రోల్ అబ్జర్వర్ ఎ.వాణి ప్రసాద్**

**పెద్దపల్లి జిల్లాబ్యూరో, ప్రభాతవార్త:** అర్హులందరికీ ఓటు హక్కు కల్పిస్తూ ఓటరు జాబితా రూపకల్పనలో రాజకీయ పార్టీలు తమ వంతు సహకారం అందించాలని జిల్లా ఎలక్ట్రోల్ ఏ.వాణి ప్రసాద్ రాజకీయ పార్టీ ప్రతినిధులను కోరారు.

## దేశంలో నెంబర్ వన్ స్థానంలో నిలిచిన సింగరేణి థర్మల్ పవర్ ప్లాంట్

**90.86శాతం పిఎల్‌ఎఫ్‌తో ప్రభుత్వ, ప్రైవేట్ విద్యుత్ కేంద్రాల్లో కెల్లా అగ్రస్థానం**

**అభినందించిన సింగరేణి చైర్మన్ అండ్ మెనేజింగ్ డైరెక్టర్ ఎన్.శ్రీధర్**



**గోదావరిఖని, ప్రభాతవార్త**

సింగరేణి థర్మల్ విద్యుత్ కేంద్రం దేశంలోనే సుమారు 250కి పైగా ఉన్న ప్రభుత్వ, ప్రైవేట్ థర్మల్ కేంద్రాల కన్నా అత్యధిక ప్లాంట్ లోడ్ ఫ్యాక్టర్ (పిఎల్‌ఎఫ్)ను సాధించి ఈ ఆర్థిక సంవత్సరం నవంబర్ నాటికి అత్యుత్తమ థర్మల్ విద్యుత్ కేంద్రంగా రికార్డు సృష్టించింది. ఈ ఆర్థిక సంవత్సరంలో నవంబర్‌తో ముగిసిన 8 నెలల కాలంలో అత్యుత్తమ సగటు పిఎల్‌ఎఫ్ 90.86శాతంతో ఈ ఘనతను సాధించింది. దీనిపై సంస్థ చైర్మన్ అండ్ మెనేజింగ్ డైరెక్టర్ ఎన్.శ్రీధర్ తన హర్షం ప్రకటిస్తూ ప్లాంట్ ఉద్యోగులు, అధికారులకు తన అభినందనలు తెలియజేశారు. సింగరేణి థర్మల్ విద్యుత్ కేంద్రం ప్రారంభించి కేవలం 6 సంవత్సరాలే అయినప్పటికీ మొదటి నుంచి ఈ ప్లాంట్ తన అత్యుత్తమ పిఎల్‌ఎఫ్‌తో దేశంలోని 25 అత్యుత్తమ ప్లాంట్ల జాబితాలో అగ్ర స్థానాల్లో నిలిస్తూ వస్తోంది.

2 లో..

# కాంగ్రెస్, బీజేపీ పాలనలో రాష్ట్ర అభివృద్ధి శూన్యం





మొదటి పేజీ తరువాయి...

గురువారం రాష్ట్ర ముఖ్యమంత్రి జగిత్యాల పర్యటన దృష్ట్యా ఐడిఓసిలో ఏర్పాట్లును మంత్రులు తన్నీరు హరీష్‌రావు, కొప్పుల ఈశ్వర్, ఎమ్మెల్సీ కవిత, స్థానిక శాసన సభ్యులు డా.సంజయ్ కుమార్‌లు, జిల్లా కలెక్టర్ జి.రవి, ఎస్పీ సింధూ శర్మలతో కలిసి పరిశీలించారు. అనంతరం మోతెలో బహిరంగ సభాస్థలాన్ని సందర్శించి ఏర్పాట్లును పరిశీలించారు. సభ సజావుగా జరిగేందుకు వీలుగా ప్రజా ప్రతినిధులు, అధికారులు సూచనలు చేస్తారు. ఈ సందర్భంగా మంత్రి హరీష్ రావు మాట్లాడుతూ కాంగ్రెస్,బిజెపి హయాంలో రాష్ట్రాలు ఏమాత్రం అభివృద్ధి చెందలేదని,తెలంగాణ రాష్ట్రంలో నేడు 33 జిల్లాలలో 33 మెడికల్ కాలేజి ఏర్పాటు చేస్తున్నామని సిఎం కెసిఆర్ ప్రత్యేక దృష్టితో విద్య వైద్యరంగంపై ఎంతో ఖర్చు పెట్టడం జరుగుతుందని పేర్కొన్నారు.కేంద్రం రాష్ట్రాలకు 29.6% మాత్రం వాటినే ఇస్తుందని కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి 42% వాటా ఇస్తున్నామని తెలపడం సమంజసం కాదన్నారు. కిషన్‌రెడ్డి ఇష్టం వచ్చినట్లు మాట్లాడుతున్నారు. జీఎస్టీ కింద తెలంగాణకు 8.5 వేల కోట్లు ఇచ్చామంటున్నారు.కిషన్‌రెడ్డి తెలిసి,తెలువక మాట్లాడుతారు.అసలు జీఎస్టీ కింద మీరు ఇచ్చింది ఏం లేదు,తెలంగాణ రాష్ట్రమే జీఎస్టీ సెస్సు కింద కేంద్రానికి ఇచ్చింది 30 వేల కోట్లు ఇస్తే,కేంద్రం తెలంగాణకు ఇచ్చింది 8 వేల కోట్లు మాత్రమేనన్నారు. బండి సంజయ్ తలా తోక లేకుండా మాట్లాడుతారు. కేంద్ర ప్రభుత్వం ఈ దేశ ప్రజల మీద నెలకు లక్ష కోట్ల అప్పు వేస్తున్నది.నెల తిరిగితే లక్ష కోట్ల అప్పు.ఈ 8 ఏళ్ల బిజెపి పాలనలో కోటి కోట్ల అప్పు చేశారు.అప్పుల కుప్పగా దేశాన్ని మార్చింది మీరు.ప్రతి పౌరుడి మీదా 1.24 లక్షల రూపాయలు చేసింది బిజెపి ప్రభుత్వం.బిఎస్ఎన్ఎల్,ఎల్ఐసి,రైల్వే సంస్థలను ప్రైవేటు కరణ చేద్దామనుకోవడం సరికాదన్నారు.బిజెపి నాయకుల యాత్రలు చూస్తుంటే,టీఆర్ఎస్ పార్టీ మీటింగ్ల వద్ద లాస్టుకు ఉంటే జనం అంత మంది కూడా ఉండటం లేదు.వారి పాదయాత్రలు వెలవెలబోతున్నాయని తెలిపారు. బ్లాక్ మెయిల్ రాజకీయాలకు బిజెపి పాల్పడుతున్నది. ఎన్నికలు వస్తే చాలు ఈడీలు,ఐటీలు,రైడింగ్లు చేస్తుంది.ఏ రాష్ట్రంలో ఎన్నికలు వస్తే అక్కడ రైడ్లు చేస్తారని అన్నారు.బిజెపి పెట్టించే పార్టీలు ఉన్నాయి.బిజెపి వదిలిన బాణాలు ఉంటాయి. మీ ఉత్తరప్రదేశ్‌లో, బిహార్‌లోనో మీ బాణాలు పార్టీలు, కుట్రలు, ఐటీలు నడిచియాయి కాని ఉద్యమాల గడ్డ మీద నడువని మంత్రి హరీష్‌రావు అన్నారు. ఈ రోజు బిజెపి ఎన్ని కుట్రలు చేసినా ఎన్ని కుతంత్రాలు చేసినా టిఆర్ఎస్ పార్టీ తెలంగాణ సమాజం వైపు నిలబడుతుందని,తెలంగాణ ప్రజల కోసం నిలబడుతుందని,ఇక్కడి ప్రజల శ్రేయస్సు కోసం నిలబడుతామని,ఎక్కడా తలవంచం,గట్టి పోటీ చేస్తామన్నారు.మీకు రాజకీయం,అధికారం ముఖ్యమని,మాకు మాత్రం తెలంగాణ ప్రజలు ముఖ్యమని,అభివృద్ధి ముఖ్యమని తెలిపారు.మొన్న ఎంఎఆర్(మాతృ మరణాలు) లెక్కలు కేంద్రం విడుదల చేస్తే అందులో మీ డబుల్ ఇంజన్ ఉత్తరప్రదేశ్ చివరి స్థానంలో ఉందన్నారు.తెలంగాణ దేశంలోనే మూడో స్థానంలో ఉందన్నారు.దేశంలో 157 మెడికల్ కాలేజిలు ఇస్తే,మీరు ఒక్కటి కూడా ఇవ్వడం లేదని,ఇవ్వకపోయినా సిఎం కెసిఆర్ జిల్లాకు ఒక మెడికల్ కాలేజి ఏర్పాటు చేస్తున్నారని అన్నారు.ఇక్కడి ప్రజలకు వైద్యం,విద్యను చేరువ చేస్తున్నారని తెలిపారు.తెలంగాణ ప్రజల సంక్షేమం కోసం,తెలంగాణ అభివృద్ధి కోసం టిఆర్ఎస్ పార్టీ పని చేస్తుందని,మహారాష్ట్రలోని రెండు,మూడు తాలుక సర్పంచులు వచ్చి మమ్మల్ని తెలంగాణలో కలుపుమని కోరుతున్నారన్నారు.బిజెపి పాలిత సర్పంచులు వచ్చి ఐకే రెడ్డి గారికి వినతులు ఇచ్చారని అన్నారు.కిషన్‌రెడ్డి ఇవ్వనవి ఇచ్చినట్లు చెప్తున్నాడని,కేంద్రం రాష్ట్రానికి లక్షకోట్ల బకాయిలు పడిందని,42 శాతం ఇచ్చినామని కిషన్‌రెడ్డి చెబుతున్నాడని,కేంద్రం ఇచ్చిన వాటిని లెక్కపెడితే 8 ఏళ్లలో ఇంకా 32 వేల కోట్లు రాష్ట్రానికి రావాలని,వాటిని తీసుకురావాలని కిషన్‌రెడ్డికి సవాల్ విసిరారు.ఏపి నుంచి రావాల్సిన విధ్యుత్ బకాయిలు సుమారు రూ.18 వేల కోట్లుగా ఉందని,ఏపి ఖాతాల్లో తప్పుగా బదిలీ చేసిన సిఎస్ఎస్ నిధులు రూ.495 కోట్లను 8 ఏళ్ల పూర్తయినా,నేటి వరకు తెలంగాణకు తిరిగి ఇవ్వలేదని వాటిని తీసుకురావాలని కిషన్‌రెడ్డికి సవాల్ విసిరారు.కేంద్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఏర్పాటు చేసిన నీతి ఆయోగిఫార్సులను కూడా కేంద్రం బుట్టదాఖలు చేసిందని,మిషన్ భగీరథకు రూ.19205 కోట్లు,మిషన్ కాకతీయకు రూ.5000 కోట్లు ఇవ్వాలని నీతి ఆయోగ్ సిఫార్సు చేసినప్పటికీ కేంద్రం ఇప్పటి వరకు నయా పైసా విడుదల చేయలేదన్నారు.ఇలా కేంద్రం నుంచి తెలంగాణ రాష్ట్రానికి హక్కుగా రావాల్సిన రూ.1 లక్ష కోట్లను తీసుకువచ్చి కిషన్‌రెడ్డి మాట్లాడాలని హితవు పలికారు.రాష్ట్ర ముఖ్యమంత్రి పర్యటన ఏర్పాట్లు కొప్పుల ఈశ్వర్ నేతృత్వంలో జరుగుతున్నాయని మంత్రి హరీష్ రావు తెలిపారు.బహిరంగ సభకు జగిత్యాల జిల్లా నుంచే కాక కరీంనగర్ జిల్లాలోని కొంతభాగం,ఆర్మూర్,బాల్కొండ,నియోజకవర్గాల నుంచి పెద్ద ఎత్తున ప్రజలు పాల్గొనున్నట్లు తెలిపారు.

**సిఎం కెసిఆర్ వల్లే జిల్లా,మెడికల్ కళాశాల:** తెలంగాణ స్వరాష్ట్ర స్వప్నం సహకారం కావడం,రాష్ట్ర ముఖ్యమంత్రిగా కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు బాధ్యతలను చేపట్టడం వల్లే జగిత్యాల ప్రాంత ప్రజల చిరకాల స్వప్నం జగిత్యాల జిల్లాను సాకారం చేసుకున్నామని మంత్రి తెలిపారు.అలాగే జిల్లా కేంద్రంలో మెడికల్ కళాశాలను కూడా ఏర్పాటు చేసుకున్నట్లు మంత్రి తెలిపారు.తెలంగాణ స్వరాష్ట్రం ఏర్పడకుండా,ఉద్యమ నాయకుడు కేసిఆర్ ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టకపోతే ఇవన్నీ సాధ్యమయ్యేనా అని అన్నారు.కార్యక్రమంలో శాసన మండలి కల్వకుంట్ల కవిత,సభ్యులు రమణ, కౌశిక్‌రెడ్డి, భానుప్రకాష్‌రావు, శాసన సభ్యులు సంజయ్‌కుమార్,ఆశన్న గారి జీవన్‌రెడ్డి, విద్యాసాగర్‌రావు, చెన్నమనేని రమేష్‌బాబు, సుంకె రవిశంకర్,జెడ్పి చైర్‌పర్సన్ దావ వసంతసురేష్, జిల్లా కలెక్టర్ జి.రవి,ఎస్పీ సింధూశర్మ, జిల్లా అదనపు కలెక్టర్‌లు మకరంద్,బిఎస్ లత,తదితరులు పాల్గొన్నారు.

## సిండికేట్‌తో ప్రభుత్వ ఆదాయానికి గండి



మొదటి పేజీ తరువాయి...

కేసులు నమోదైన వ్యక్తులు వారిపై ఎలాంటి కఠినమైన శిక్షలు, చర్యలు లేకపోవడంతో అదే పనిగా యథేచ్ఛగా అధికారుల సహాయ సహకారంతోనే రేషన్ దందా కొనసాగిస్తున్నారని ప్రతిపక్ష నాయకులు, ప్రజలు అనుకుంటున్నారు. పిడిఎస్ రవాణా కేసులో పట్టుబడిన వ్యక్తులపై కేసులను రాజన్న సిరిసిల్ల జిల్లా అడిషనల్ కలెక్టర్ విచారణ చేస్తారు. వారు చేసిన కేసు తీవ్రతను బట్టి సుమారు పదివేల నుండి 50 వేల వరకు జరిమానా విధించి వారి వాహనానికి రిలీజ్ ఆర్డర్ ఇస్తారు. జరిమానా కట్టని యెడల వాహనం రిలీజ్ ఆర్డర్ అధికారులు ఇవ్వరు. పట్టుబడిన రేషన్ బియ్యాన్ని సెప్టెంబర్ 2021 రోజున 672 క్వింటాళ్ల బియ్యాన్ని పౌరసరఫరా అధికారులు వేలం వేశారు. ఇందులో 9 మంది ట్రేడర్స్ టెండర్‌లో పాల్గొన్నారు. రూ.13 రూపాయల కిలో చొప్పున 8 లక్షల 78 వేల 800 రూపాయలు వచ్చాయి. మార్చి 2022 రోజున 899.11 క్వింటాళ్ల బియ్యాన్ని రూ.21.50 కిలో చొప్పున వేలం పాటలో పాడినవారు దక్కించుకున్నారు. దీని ద్వారా 19 లక్షల 33 వేల 85 రూపాయలు వచ్చాయి. 10 మంది ట్రేడర్స్ టెండర్ వేశారు. మే 2022 రోజున 1151 క్వింటాళ్ల రేషన్ బియ్యం వేలం పాటలో 9 మంది ట్రేడర్స్ టెండర్ వేశారు. రూ.16 రూపాయల కిలో చొప్పున 18 లక్షల 41 వేల 600 రూపాయలు వచ్చాయి. సెప్టెంబర్ 2022 రోజున క్వింటాళ్ల రేషన్ బియ్యాన్ని వేలం పాటలో 14 మంది ట్రేడర్స్ టెండర్ వేశారు. రూ.16 రూపాయల కిలో చొప్పున 12 లక్షల 88 వేల 864 రూపాయలు వచ్చాయి. పట్టుబడిన రేషన్ బియ్యాన్ని వేలం పాటలో పెట్టిన ప్రతిసారి టెండర్‌లో పాల్గొనే వ్యక్తులు ఈ జిల్లాలో కాకఉండా ఇతర జిల్లాలో రేషన్ దందా చేసే ఒక వ్యక్తి చక్రం తిప్పుతున్నాడు. టెండర్లు పాల్గొన్న వ్యక్తులకు ఒక్కొక్కరికి 10 వేలు ఇచ్చి తక్కువ ధరకు రేషన్ బియ్యాన్ని దక్కించుకుంటున్నాడు. టెండర్లో అందరూ పాల్గొన్నప్పుడు ప్రభుత్వానికి ఎక్కువ ధర వచ్చింది. అతను బినామీ పేర్లతో టెండర్లు వేసి దక్కించుకోవడానికి సహకరిస్తున్నది ఎవరు.... లాభం ఎవరికి చేకూరుతుంది. ఈ విషయం అధికారులకు తెలిసే జరుగుతుందా లేదా... అనేది అంతు చిక్కని బేతాళ ప్రశ్న....దీంతో ప్రభుత్వానికి వచ్చే ఆదాయం లక్షల రూపాయలు నష్టం వస్తుంది. ఇలా వచ్చిన బియ్యాన్ని మళ్లీ మిల్లర్లకు లేదా గుజరాత్‌కు పెద్ద పెద్ద కంటైనర్‌లో తరలిస్తూ ఉన్నాడు. గతంలో జిల్లా సరిహద్దులో గుజరాత్ ఇతర రాష్ట్రాలకు వెళ్లే క్రమంలో కంటైనర్లను పోలీసులు పట్టుకొని కేసులు నమోదు చేశారు. వేలం పాట పారదర్శకంగా నిర్వహించాలి. పేదల రేషన్ బియ్యాన్ని పక్కదారి పట్టకుండా పటిష్టమైన చర్యలు చేపట్టాలి.

## ఆర్ఎఫ్‌సిఎల్ నుంచి నవంబర్‌లో 72,687.24 మెట్రిక్ టన్నుల యూరియా ఉత్పత్తి

- పూర్తి సామర్థ్యంతో ఉత్పత్తి చేశాం: ఆర్ఎఫ్‌సిఎల్ సిజిఎం సుధీర్ కుమార్‌జా



**గోదావరిఖని, ప్రభాతవార్త:** రామగుండం ఫర్టిలైజర్స్ అండ్ కెమికల్స్ లిమిటెడ్ (ఆర్ఎఫ్‌సిఎల్) నుంచి నవంబర్ మాసంలో 72,687.24 మెట్రిక్ టన్నుల యూరియాను ఉత్పత్తి చేసినట్లు సిజిఎం సుధీర్ కుమార్ జా తెలిపారు. నవంబర్ మాసపు యూరియా ఉత్పత్తి వివరాలను ఆర్ఎఫ్‌సిఎల్ యాజమాన్యం గురువారం ఒక ప్రకటనలో వెల్లడించింది. పూర్తి స్థాయి ఉత్పత్తి సామర్థ్యంతో 72,687.24 మెట్రిక్ టన్నుల యూరియా ఉత్పత్తి జరుగగా ఇందులో నుంచి తెలంగాణకు 37,209.60 మెట్రిక్ టన్నులు, ఆంధ్రప్రదేశ్‌కు 17.946.90 మెట్రిక్ టన్నులు, కర్ణాటకకు 17,530.74 మెట్రిక్ టన్నుల యూరియాను సరఫరా చేసినట్లు వివరించారు. కాగా పూర్తి స్థాయి సామర్థ్యంతో ఉత్పత్తిని సాధించడంలో కీలక పాత్ర పోషించిన కార్మికులు, ఉద్యోగులు, అధికారులను సిజిఎం సుధీర్ కుమార్ జా అభినందించారు. అలాగే ఆర్ఎఫ్‌సిఎల్‌కు మద్దతుగా ఉన్న రాష్ట్ర, జిల్లా యంత్రాంగానికి కేంద్ర ఎరువులు, రసాయనాల మంత్రిత్వ శాఖకు ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

## దేశంలో నెంబర్ వన్ స్థానంలో నిలిచిన సింగరేణి థర్మల్ పవర్ ప్లాంట్

మొదటి పేజీ తరువాయి...

2021-22 ఆర్థిక సంవత్సరంలో జాతీయ స్థాయిలో రాష్ట్ర ప్రభుత్వాలు నిర్వహిస్తున్న థర్మల్ విద్యుత్ కేంద్రాల్లో అత్యుత్తమంగా 88.97శాతం పిఎల్ఎఫ్‌తో మొదటి స్థానంలో నిలవగా, అదేవిభాగంలో 2020-21లో రెండో స్థానంలో నిలిచింది. కాగా ఈ సారి ప్రభుత్వ, ప్రవేట్ థర్మల్ విద్యుత్ కేంద్రాల్లో కెల్లా సింగరేణి థర్మల్ విద్యుత్ కేంద్రం మొదటి స్థానంలో ఉండగా, ఛత్తీస్‌ఘడ్ రాష్ట్రంలో గల ఎన్టీపీసీ కోర్బా సూపర్ పవర్ థర్మల్ స్టేషన్ 90.01శాతం పిఎల్ఎఫ్‌తో రెండవ స్థానంలో, ఎన్టీపీసీకి చెందిన సింగ్రౌలి థర్మల్ పవర్ ప్లాంట్ 89.94శాతం పిఎల్ఎఫ్‌తో మూడవ స్థానంలో నిలిచాయి. ఉమ్మడి తెలుగు రాష్ట్రాల్లో జాతీయ స్థాయిలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన సింగరేణి థర్మల్ విద్యుత్ కేంద్రం తెలంగాణ ప్రతిభను చాటింది. 2016 ఆగస్టులో ప్రారంభమైన సింగరేణి థర్మల్ ప్లాంట్ ఆది నుంచి తన ప్రతిభ చాటుతూ ఇప్పటికే నాలుగు సార్లు 100శాతం పిఎల్ఎఫ్‌ను సాధించింది. అంతేగాకుండా తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు అనంతరం రాష్ట్రంలో సోలార్ ప్లాంట్ల ఏర్పాటులో ముందడుగు వేసిన తొలి ప్రభుత్వ సంస్థ సింగరేణి. ఇప్పటికే 219 మెగావాట్ల ప్లాంట్లను విజయవంతంగా నెలకొల్పింది. మూడో విడత 81మెగావాట్ల ప్లాంట్ల ఏర్పాటులో భాగంగా త్వరలోనే సింగరేణి థర్మల్ ప్లాంట్ ఆవరణలోని నీటి రిజర్వాయర్‌లో 15 మెగావాట్ల ఏర్పాటుతో రాష్ట్ర విద్యుత్ అవసరాలు తీర్చడంతోపాటు సింగరేణి సంస్థకు లాభాలను చేకూర్చుతుంది. సింగరేణి థర్మల్ విద్యుత్ కేంద్రం జాతీయ స్థాయిలో మొదటి స్థానంలో నిలవడం పట్ల తన హర్షం ప్రకటిస్తూ ఇదే పని తీరుతో ముందుకు సాగాలని అధికారులకు, ఉద్యోగులకు పిలుపునిచ్చారు.

## ఓటరు జాబితా రూకల్పనలో రాజకీయ పార్టీలు సహకరించాలి

మొదటి పేజీ తరువాయి...

గురువారం సమీకృత కలెక్టరేట్‌లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్‌లో జిల్లా ఎలక్ట్రోల్ రోల్ అబ్జర్వర్ ఏ.వాణి ప్రసాద్, జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్.సంగీత సత్యనారాయణ, అదనపు కలెక్టర్ లక్ష్మీనారాయణతో కలిసి ఓటరు జాబితా రూపకల్పనపై వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమీక్షించారు. రానున్న సంవత్సరంలో సార్వత్రిక ఎన్నికలు ఉన నేపథ్యంలో ప్రస్తుత ఓటరు జాబితాను అధిక ప్రాధాన్యం ఉందని, 18 సంవత్సరాలు నిండిన ప్రతీ ఒక్కరికి తప్పనిసరిగా ఓటు హక్కు కల్పించాలని ఆమె అన్నారు. జిలా ్ల కలెక్టర్ డాక్టర్ ఎస్.సంగీత సత్యనారాయణ మాట్లాడుతూ రాజకీయ పార్టీలు సూచనలు పరిగణలోకి తీసుకుంటామని, క్షేత్ర స్థాయిలో జరిగే ఓటరు నమోదు ప్రక్రియకు తమ సహకారం అందించాలని కోరారు. ఎన్నికల డిప్యూటీ తహశీల్దార్ ప్రవీణ్, టిఆర్ఎస్ నాయకులు ప్రవీణ్, టిడిపి ఏడుకొండలు, అక్కపాక తిరుపతి, బిఎస్‌పి శంకర్, సిపిఎం అశోక్, సిపిఐ సదానందం తదితరులున్నారు.



# కార్యవర్గాన్ని అభినందించిన ఎమ్మెల్యే

**- అందరికీ అందుబాటులో ఉంటా కోరుకంటి చందర్**
**- గౌరవ అధ్యక్షులు పాతపల్లి ఎల్లయ్య యాదవ్**

*గోదావరిఖని, ప్రభాతవార్త.*



గోదావరిఖని పట్టణంలోని కల్యాణ్‌నగర్ ఏరియాలో గొర్రెలు, మేకల వ్యాపారం చేసే రాజన్నల కులస్తుల నూతన కార్యవర్గాన్ని రామగుండం ఎమ్మెల్యే కోరుకంటి చందర్, టిఆర్ఎస్ సీనియర్ నాయకులు పాతపల్లి ఎల్లయ్య యాదవ్ అభినందించారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమానికి స్థానిక ఎమ్మెల్యే కోరుకంటి చందర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తాను రాజన్నల కులస్తులందరికీ అందుబాటులో ఉండి అన్ని రకాల సహాయ, సహకారాలు అందజేస్తున్నానని అన్నారు. పాతపల్లి ఎల్లయ్య యాదవ్ మాట్లాడుతూ రాజన్నల కులస్థులతో తనకు మూడు దశాబ్దాల అనుసంధానం కలిగి ఉన్నానని తెలిపారు. ఈ ముప్పై సంవత్సరాల కాలంలో ఎవరికీ ఏ ఆపదలు వచ్చినప్పుడు భవిష్యత్‌లో కూడా ఎవరికీ ఏ ఆపద వచ్చిన తాను అన్ని రకాల సహకారం చేస్తానని తెలిపారు. అధ్యక్షుడు మేరుగు గట్టయ్య, ఉపాధ్యక్షుడిగా మొగిలి, మెండే మల్లేష్, ప్రధాన కార్యదర్శిగా మేరుగు రాజమల్లు, కోశాధికారిగా జక్కుల తిరుపతి, కార్యవర్గ సభ్యులుగా మేరుగు రాజమల్లు, మల్లేశం, జక్కుల చిన్న తిరుపతి, డైరెక్టర్లుగా మేరుగు శ్రీనివాస్, అమ్మ రాజు, కడియాల సంపత్, అంజయ్య, వెంకటేష్, మల్లేష్, కయ్యాల రాజమల్లు పాల్గొని ప్రమాణ స్వీకారం చేశారు. ఈ కార్యక్రమానికి అధిక సంఖ్యలో

## మృతిదేహంకు నివాళులర్పించిన అధికారులు

*రామగిరి, డిసెంబర్01, ప్రభాతవార్త*



మండలంలోని సింగరేణి సంస్థ ఆర్జీ3 ఏరియాలోని ఓసిపి2లో డిప్యూటీ మేనేజర్‌గా పని చేస్తున్న కోల శ్రీనివాస్‌గౌడ్ తల్లి గురువారం ఉదయం మరణించారు. కాగా వారి మృతిదేహంకు ఆర్జీ3 ఏరియా అధికారుల సంఘం అధ్యక్షులు మచ్చ్యగిరి నరేందర్‌తో పాటు పలువురు అధికారులు, ఏరియా టీబీజీకేఎస్ ఉపాధ్యక్షులు గౌతం శంకరయ్యలు నివాళులర్పించారు. వివరాల్లోకి వేళ్ళితే సింగరేణి సంస్థ ఆర్జీ3 ఏరియాలోని ఓసిపి2లో డిప్యూటీ మేనేజర్‌గా పని చేస్తున్న కోల శ్రీనివాస్‌గౌడ్ సొంతగ్రామం రొంపికుంటా కాగా ఆయన స్వగ్రామంలో తల్లి మరణించారు. కాగా వారి ఇంటికి వేళ్ళిన ఆర్జీ3 ఏరియా అధికారుల సంఘం అధ్యక్షులు మచ్చ్యగిరి నరేందర్, శ్రీనివాస్ గౌడ్‌ను పరామర్శించి సానుభూతి వ్యక్తం చేశారు. అనంతరం వారి తల్లి మృతిదేహంకు పూల మాల వేసి నివాళుర్పించారు. ఆయనతో అధికారులు ఏరియా సేఫ్టీ అధికారి సిహెచ్.వెంకటరమణ, సేఫ్టీ అధికారి నాగేశ్వర్‌రావు, ఏఎల్‌పి ఎస్ఓటూ జీయం దేబులాల్ భైద్య, ఎస్ఎస్ఓ ఇనుగాల లక్ష్మినారాయణ, బివి. సత్యనారాయణ, భరత్ రెడ్డి, గ్రంధి శ్రీనివాస్, జివిఎల్ రాజు, మల్లికార్జున్, మిశ్రా, దూప్‌సింగ్, శ్రీనివాస్, కిషన్ గౌడ్, శంకర్, నారాయణ, ఆర్జీ3 ఓసిపి2 ఐఎన్‌టీయూసీ ఫిట్ సెక్రటరీ ఊయ్యాల కుమార్‌స్వామి గౌడ్, మద్దీ రాజ్‌కుమార్, మఠ్రి ఓదేలు, ఏరియా టీబీజీకేఎస్ నాయకులు బత్తుల రమేష్, రవి శంకర్ తదితరులున్నారు.

## శ్రీఅయ్యప్ప ఆలయంలో కనుల పండువగా పడిపూజ మహోత్సవం

*కోరుట్ల టౌన్, ప్రభాతవార్త*



పట్టణంలోని శ్రీఅయ్యప్పస్వామి, జ్ఞాన సరస్వతీ మాతాలయంలో కాసు క్రాంతి గురుస్వామి 18వ దీక్షను పురస్కరించుకొని ఆలయంలో ఆలయ ప్రధానార్చకులు పాలెపు రాముశర్మ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అయ్యప్ప ఉత్సవమూర్తుకి పంచామృతాభిషేకాలు నిర్వహించి, 18మెట్లకు మెట్ల పూజ చేశారు. అనంతరం గురుస్వాములు క్రాంతి స్వామికి ధర్మదండాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ గౌరవాధ్యక్షులు చిదురాల నారాయణ, అధ్యక్షులు అంబటి శ్రీనివాస్, స్వాములు గాజెంగి లక్ష్మీపతి, తోట రాజు, జుంబర్తి రమేష్, శ్రీరాముల శ్రీనివాస్, ఎక్కల్‌దేవి దామోదర్, గట్ల ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.

## సిఐటియు జిల్లా 3వ మహాసభలను విజయవంతం చేయండి

*మంథని రూరల్ - ప్రభాతవార్త*



సిఐటియు పెద్దపల్లి జిల్లా 3వ మహాసభలను అందరు విజయవంతం చేయాలని సిఐటియు జిల్లా కలమిటీ సభ్యుడు బూడిద గణేష్ కోరారు. గురువారం మంథని అంబేడ్కర్ చౌరస్తాలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన మహాసభల పోస్టర్‌ను అవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్రప్రభుత్వం తీసుకవచ్చిన నాలుగు లేబర్‌కోర్టులను వెంటనే రద్దు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. కార్మికుల హక్కులను కాలరాసేవిధంగా కేంద్ర ప్రభుత్వం వ్యవహరిస్తుందన్నారు. జిల్లా ఉద్యమానికి 3వ మహాసభలు వేదికగా నిలుస్తాయన్నారు. ఈ సభలకు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంల రాజయ్య, చందు, మల్లేశ్,, శ్రావణ్ తదితరులు ఉన్నారు.

## మాజీ ఎంపీటీసీ సర్వయ్య మృతి

*కథలాపూర్, ప్రభాతవార్త*



మండలంలోని బొమ్మెన, దూలూర్ గ్రామాల మాజీ ఎంపీటీసీ సభ్యులు చెక్కపల్లి సర్వయ్య గుండెపోటు రావడంతో మృతి చెందారు. కాగా ఆయన పార్ధివ దేహానికి రాష్ట్ర మార్క్‌ఫెడ్ మాజీ చైర్మెన్ లోక బాపురెడ్డి నివాళ్లు అర్పించి, వారి కుటుంబ సభ్యులను పరామరి ్శంచి, ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఆయన వెంట జడ్పీటీసీ నాగం భూమయ్య, డైరెక్టర్లు గుండారపు గంగాధర్, రాజరెడ్డి, శంకర్, కిషన్, గంగాధర్, అరుణ్, గంగాధర్, గంగరాజం తదితరులున్నారు.

## న్యాయ విజ్ఞాన సదస్సు

*మల్లాపూర్, ప్రభాతవార్త*



మండలంలోని సిర్‌పూర్ గ్రామంలో న్యాయ విజ్ఞాన సదస్సు గురువారం సాయంత్రం నిర్వహించారు. ఈ సందర్భంగా మేజిస్ట్రేట్ వినీల్‌కుమార్ మాట్లాడుతూ వరకట్నం గృహహింస, భూముల గురించి తల్లిదండ్రులకు, కొడుకులకు గానూ బిడ్డలు గానీ భోజనం పెట్టకపోతే కోర్టుకు వస్తే సత్వర న్యాయం చేస్తామన్నారు. అనంతరం పలు చట్టాలపై అవగాహన కల్పించి, గ్రామస్థుల సమస్యలకు పరిష్కారం తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ గోవిందనాయక్, మెట్‌పల్లి న్యాయవాదుల సంఘం అధ్యక్షులు పుప్పాల లింబాద్రి, ఆనంద్, రాంబాబు, శ్రీనివాస్, వెంకట నర్సయ్య, వెంకటస్వామి, సుమలత, స్రవంతి, స్వప్న తదితరులు పాల్గొన్నారు.

# నేరాలు-దారుణాలు



## కొత్త ఓటర్ల నమోదు ప్రక్రియను వేగవంతం చేయాలి

**- తాహాసీల్దార్ బండి ప్రకాశ్**

*మంథని - ప్రభాతవార్త*



ఎలక్షన్ కమీషన్ ఆదేశాల మేరకు 18సంవత్సరాలు నిండిన యువతీ, యువకుల ఓటును నమోదు చేసేవిధంగా బిఎల్‌వోలు కృషిచేయాలని మంథని తాహసీల్దార్ బండి ప్రకాశ్ అన్నారు. గురువారం మండల పరిషత్ కార్యాలయంలో స్పెషల్ సమ్మరి రివిజన్‌లో బాగంగా బిఎల్‌వోలతో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. కొత్త ఓటరును తప్పని సరిగా వారి పేరును నమోదుచేసేవిధంగా చూడాలన్నారు. గ్రామాల్లో ఇంటిఇంటికి వెళ్లి కొత్త ఓటరు వివరాలు సేకరించి వారిపేరును నమాదు చేసుకోవాలన్నారు. కొత్త ఓటరు నమోదు కార్యక్రమంలో బిఎల్‌వోలు చురుగ్గా పనిచేయాలని బిఎల్‌వోల పరిధిలో ఉన్న ప్రతి ఒక్క కొత్త ఓటరు పేరు నమోదు చేసుకునేవిధంగా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమీషనర్ శారదతో పాటు పలువురు పాల్గొన్నారు.

## ప్రతిఒక్కరికి ఎయిడ్స్‌పై అవగాహన ఉండాలి

*మంథని రూరల్ - ప్రభాతవార్త*

సమాజంలో ప్రతిఒక్కరికి ఎయిడ్స్‌పైన అవగాహన ఉండాలని ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్స్‌పాల్ ఎండి తాహెర్ హుస్సేన్ అన్నారు. గురువారం ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో ఎయిడ్స్ నివారణ సదస్సును కళాశాలలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎయిడ్స్ వ్యాధిపైన అవగాహన కల్గి ఉండి సమాజంలో అందరికి అవగాహక కల్పించాలన్నారు. ఎయిడ్స్ వ్యాధికి మందులు లేవని దానికి నివారణ ఒక్కటే మార్గమని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి లక్ష్మినారాయణ, అకాడమిక్ కోఆర్డినేటర్ కె.కృష్ణ, అధ్యాపకులు అమర్నాత్, సతీష్,, ముకుందం, సుదర్శన్, రజిత, మానసతో పాటు బోదనేతర సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఉద్యోగికి పదవీ విరమణ తప్పనిసరి-బీఎంఎస్ ఉపాధ్యక్షులు ఆరుకాల

*రామగిరి, డిసెంబర్01, ప్రభాతవార్త*



ప్రతి ఉద్యోగి పదవీవిరమణ తప్పనిసరని, మిగిలిన శేష జీవితం సఖసంతోషాలతో కుటుంబంతో ఉండాలని బీఎంఎస్ ఆర్జీ3 ఉపాధ్యక్షులు ఆరుకాల ప్రసాద్ గురువారం అన్నారు. వివరాల్లోకి వేళ్ళితే రామగిరి మండలంలోని సింగరేణి సంస్థ ఆర్జీ3 ఏరియాలోని డిస్పెన్సరీలోని ఇంచార్జీ మ్యాట్రిన్ డి.సుశీల పదవీవిరమణ పురస్కరించుకొని అమెను ఏరియా బీఎంఎస్ ఆర్జీ3 ఉపాధ్యక్షులు ఆరుకాల ప్రసాద్, ఏబీఎంఎస్ మహిళ ప్రతినిధి ఎర్రవేల్లి రాణిల ఆధ్వర్యంలో శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆర్జీ3 ఏరియాలోని డిస్పెన్సరీలోని ఇంచార్జీ మ్యాట్రిన్ డి.సుశీల అనేక సేవలను అంకితభావంతో అందించారని అన్నారు. ప్రసుత్తం ఆమె ఉద్యోగికి పదవీ విరమణ చేయడం బాధాకరంగా ఉన్నప్పటికీ ప్రతి ఉద్యోగి పదవీ విరమణ తప్పనిసరి చేయాల్సిందేనని అన్నారు. మిగిలిన శేష జీవితం సుఖసంతోషాలతో కుటుంబంతో ఉండాలని వారు ఆంకాక్షించారు. ఈ కార్యక్రమంలో ఆర్జీ3 ఏరియాలోని డిస్పెన్సరీ వైద్యాధికారులు కళ్యాణి చక్రవర్తి, ఐశ్వర్య, సాఫ్ట్ నర్సు సంగీత, జ్యోతిరెడ్డి, రాజ్‌కుమారి, అనుష, శ్వేత, పారమెడికల్ సిబ్బంది దేవేందర్, అనిల్, నాగరాజు, భాస్కర్, తిరుపతి, రాజిరెడ్డి, సాయి, తదితరులున్నారు.

# డబుల్ బెడ్‌రూంల లబ్ధిదారులను పారదర్శకంగా ఎంపిక చేయయాలి

**- మంథని ఎమ్మెల్యే శ్రీధర్‌బాబు**

మంథని - ప్రభాతవార్త



మంథని మున్సిపల్ పరిధిలో ప్రభుత్వం పేదల కోసం నిర్మించిన డబుల్‌బెడ్‌రూం ఇండ్ల లబ్ధిదారుల ఎంపిక పారదర్శకంగా ఉండేవిధంగా చూడాలని మంథని ఎమ్మెల్యే శ్రీధర్‌బాబు కోరారు. బుధవారం రాత్రి ఆర్డీవో వీరబ్రహ్మంతో ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నిర్వహించిన సమీక్ష సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ సందర్బంగా నూతనంగా ఆర్డీవోగా భాద్యతలు స్వీకరించిన వీరబ్రహ్మం ఎమ్మెల్యే శ్రీధర్‌బాబును మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందించారు. ఈ సందర్బంగా ఆర్డీవోతో ఎమ్మెల్యే పలు అంశాలపైన సమీక్షించారు. ఈ సందర్బంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ డబుల్‌బెడ్ రూం లబ్ధిదారుల ఎంపిక పారదర్శకంగా జరుగలేదని పలుసార్లు కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లటం జరిగిందన్నారు. పాతజాబితాలోని అనర్హులను గుర్తించి వారిని తొలగించి కచ్చితమైన అర్హులైన నిరుపేదలను గుర్తించి లబ్ధిదారుల జాబితాలో చేర్చాలని ఆయన సూచించారు. అదేవిధంగా డివిజన్‌లోని డబుల్‌బెడ్‌రూం లకోసం భూమి సేకరణ చేయాల్సిన వాటిని వెంటనే చేపట్టాలన్నారు. అదేవిధంగా మంథని డివిజన్‌లోని అనేక గ్రామాల్లో చాలా మంది ప్రజలు భూసమస్యలతో ఇబ్బందులు పడుతున్నారని ఇంకా ధరణి పోర్టల్‌లో నమోదు కాని వారికి అవకాశాలు ఇవ్వాలన్నారు. మంథని మున్సిపల్‌లో బిసి కమ్యూనిటీ హాల్ నిర్మాణం కోసం భూమి ఇవ్వాలని చాలాసార్లు కోరామని బిసి కమ్యూనిటీ హాల్ కోసం ఎమ్మెల్యే నియోజకవర్గం అభివృద్ధి నిధులనుండి నిధులు ఇవ్వటం జరిగిందన్నారు. వెంటనే స్థలం కేటాయించే విధంగా చూడాలన్నారు. మంథని డివిజన్ పరిధిలోని సింగరేణి భూనిర్వాసితుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని అర్హులైన వారందరికి ఆర్‌అండ్‌ఆర్ ప్యాకేజీ వర్తించే విధంగా చూడాలన్నారు. అదేవిధంగా రచ్చపల్లి, అక్కెపల్లి, లద్నాపూర్, రాజాపూర్, పెద్దంపేట, సింగిరెడ్డిపల్లి గ్రామాల ఆర్‌అండ్‌ఆర్ సమస్యలను వెంటనే పరిష్కరించే విధంగా చూడాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో డిఏవో రవిందర్ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీఅయ్యప్ప ఆలయంలో నిత్యాన్నదానం ప్రారంభం

కోరుట్ల, ప్రభాతవార్త



పట్టణంలోని శ్రీఅయ్యప్పస్వామి ఆలయంలో గురువారం నిత్యాన్నదాన కార్యక్రమం ప్రారంభించారు. దీక్ష తీసుకున్న స్వాములకు ప్రతి సంవత్సరం డిసెంబర్ 1నుండి జనవరి 6వ తేది వరకు ఆలయంలో అన్నదానం నిర్వహిస్తున్నమని స్వాములకు (భీక్ష) అన్నప్రసాదం ఇంటి వద్ద నిర్వహించడం వీలు కానీ భక్తులు స్వాములు ఆలయంలో రూ. 3వేల 516చెల్లించినచో దీక్ష తీసుకున్న స్వాములకు అన్న ప్రదానం ఏర్పాటు చేయనున్నట్లు ఆలయ అధ్యక్షుడు అంబటి శ్రీనివాస్ తెలిపారు. ఇందులో భాగంగా నేడు అయ్యప్ప స్వాములకు నిత్య అన్నదాన కార్యక్రమాన్ని ఆలయ గౌరవాధ్యక్షుడు చిదురాల నారాయణ, అధ్యక్షుడు అంబటి శ్రీనివాస్, కార్యదర్శి తోట రాజులు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో నిర్వాహకులు జుంబర్తి రమేష్, మరిపెల్లి రవిగౌడ్, సాయిరాం, గోపాల్, శ్రీనివాస్, వినోద్‌కుమార్, క్రాంతి, జితేందర్, లక్ష్మీపతి, మధు, భూమారెడ్డి, సత్యపాల్, శ్రీనివాస్‌రావు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## చిగురుమామిడిలో తాళం వేసి ఉన్న ఇంట్లో దొంగతనం

చిగురుమామిడి, ప్రభాతవార్త



చిగురుమామిడి మండల కేంద్రానికి చెందిన మడమడకల మాధవరెడ్డి అనే వ్యక్తి ఇంట్లో గురువారం రోజున జరిగిన దొంగతనంలో రెండు తులాల విలువగల నల్లపూసల బంగారు గొలుసు చోరీకి గురైనట్లు బాధితుడు ఇచ్చిన ఫిర్యాధులో పేర్కొన్నట్లు ఎస్సై దాస సుధాకర్ తెలిపారు. వ్యవసాయ పనుల నిమిత్తం తాను తన భార్య ఇరువురు కలిసి ఉదయమే ఇంటికి తాళం వేసి వెళ్ళి వ్యవసాయ పనులు ముగించుకొని తిరిగి వచ్చి చూసే సరికి ఇంటి తాళం పగులగొట్టి ఉండడంతో ఇంటి వెనుక వైపు నుంచి వెళ్ళి చూడగా ఒక గుర్తు తెలియని యువకుడు గోడ దూకి పారిపోవడాన్ని గమనించి, వెనుక నుండి ఇంట్లోకి వెళ్ళి చూడగా ఇంట్లోని బీరువా, బట్టలు, షెల్పులు వస్తువులు చిందర వందరగా ఉండటం చూసి ఇంట్లోకి వెళ్ళి బంగారు వస్తువులు, డబ్బులు యధావిధిగా ఉన్నప్పటికి ఒక్క నల్లపూసల బంగారు గొలుసు మాత్రం చోరికి గురైనట్లు మాధవరెడ్డి ఇచ్చిన ఫిర్యాదు ఆధారంగా కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించి, దర్యాప్తులో భాగంగా సీఐ శశిధర్‌రెడ్డి, ఎస్సై సుధాకర్‌లు క్లూస్‌టీంని పిలిపించి అనుమానితుడు అయిన నేరస్తుని ఫింగర్ ప్రింట్స్ తీసుకొని, వాటి ఆధారంగా నేరస్తున్ని త్వరలోనే పట్టుకుంటామని ఎస్సై దాస సుధాకర్ తెలిపారు.

## బీసీలకు క్షమాపణ చెప్పాలి

కోరుట్ల టౌన్, ప్రభాతవార్త



పెద్దపల్లి జిల్లా బీసీ సంక్షేమ శాఖాధికారి జాలి రంగారెడ్డి స్థానిక స్టడీ సెంటర్‌ను సందర్శించి అక్కడ చదువుకుంటున్న విద్యార్థులను అనుచిత వ్యాఖ్యలు చేయడం సరైన పద్దతి కాదని, తక్షణమే బీసీలకు క్షమాపణ చెప్పాలని బీసీ యువజన సంఘం రాష్ట్ర కార్యదర్శి శికారి గోపికృష్ణ డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జిల్లా బీసీ అధికారి హోదాలో ఉండి విద్యార్థు పట్ల అనుచిత వ్యాఖ్యలువరి మాటాల్లో దొంగలు అనడం, మీరు రాబోయే రోజుల్లో ఉద్యోగాలు రావని ఎక్కడ వస్తాయని చిన్న చూపు అధికారిని జిల్లా కలెక్టర్ సస్పెండ్ చేయాలన్నారు. ఈ సమావేశంలో బీసీ సంక్షేమ సంఘ రాష్ట్ర కార్యదర్శి కేసిపెద్ది శ్రీధర్‌రాజు,యువజన సంఘ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి రాజేంద్రప్రసాద్, నాయకులు శ్రీధర్‌రావు, రమేష్, ప్రవీణ్, శ్రీనివాస్, అనీల్ తదితరులు పాల్గొన్నారు.

## తేనెటీగల పెంపకం క్షేత్ర ప్రదర్శన

పెద్దపల్లి జిల్లాబ్యూరో, ప్రభాతవార్త.




పెద్దపల్లి జిల్లాలోని ముత్తారం గ్రామంలో గల అమృత్ హానీ తేనెటీగల పెంపకం క్షేత్రాన్ని గాయత్రి డిగ్రీ, పిజి కళాశాలలోని లైఫ్ సైన్స్ విభాగానికి చెందిన విద్యార్థులు సందర్శించారు. ఈ సందర్భంలో క్షేత్ర యాజమానులు తిరుపతి రెడ్డి, దేవసాని మారుతి విద్యార్థులకు ఎపిస్ మ ఎలిఫెరా జాతికి చెందిన తేనెటీగల పెంపకం, వ్యవసాయ రంగంలో తేనెటీగల ప్రాముఖ్యతను శాస్త్రీయ పద్ధతిలో తేనె తీసే విధానం గురించి వివరించారు. కార్యక్రమంలో అధ్యాపక బృందం టి.రాజు, ఎం.సదానందం, ఎం.నర్సింగ రావు, ఈ.రజిత, విద్యార్థులున్నారు.

## కార్పొరేట్‌కు ధీటుగా ప్రభుత్వ పాఠశాలల్లో ఉన్నత విద్య

పెద్దపల్లి జిల్లాబ్యూరో, ప్రభాతవార్త.



కార్పొరేట్ విద్యకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలల్లో తెలంగాణ ప్రభుత్వం నాణ్యమైన విద్యను అందిస్తుందని పెద్దపల్లి ఎంపిపి బండారి స్రవంతి శ్రీనివాస్ గౌడ్, జడ్పిటిసి బండారి రాంమ్మూర్తి అన్నారు. గురువారం మండలంలోని కొత్తపల్లి గ్రామంలో మన ఊరు మన బడి కార్యక్రమంలో చేపడుతున్న పనులను పరిశీలించారు. వారి వెంట సర్పంచ్ శీలారపు సత్యం, ఎస్ఎంసి చైర్మన్ సమ్మయ్య, సతీష్, కుమార్ తదితరులున్నారు.

## కోరుట్ల వార్త

## ఎయిడ్స్ నియంత్రణకు ప్రతి ఒక్కరు భాద్యత వహించాలి

**- సివిల్ జడ్జి అర్జున్**

పెద్దపల్లి - ప్రభాతవార్త



ఎయిడ్స్ నియంత్రణకు సమాజంలోని ప్రతి ఒక్కరు భాద్యత వహించాలని పెద్దపల్లి సివిల్ జడ్జి అర్జున్ అన్నారు. ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవాన్ని పురస్కరించుకుని గురువారం మండల లీగల్ సర్వీసెస్ అథారిటి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రతివ్యక్తికి ఎయిడ్స్‌పైన అవగాహన ఉంటేనే సరైన రక్షణ చర్యలు ఉంటాయన్నారు.ఎయిడ్స్ అంటువ్యాధి కాదని ఈ వ్యాధి సోకిన వారిపట్ల వివక్షత చూపకూడదన్నారు. ఎయిడ్స్ వ్యాధి సోకినవారికి ఆరోగ్యం రక్షణపై తగిన సూచనలు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో జూనియర్ సివిల్ జడ్జి రాణి, సివిల్ ఆసుపత్రి సూపరింటెంట్ డాక్టర్ సౌరయ్య, మెడికల్ ఆఫీసర్ మహేందర్‌తో పాటు న్యాయవాదులు పాల్గొన్నారు.

## అపర్ణ ఫౌండేషన్ సేవలు అభినందనియం

**అపర్ణ ఫౌండేషన్ సేవలు అభినందనియం**

చొప్పదండి ప్రభాతవార్త:



అపర్ణ ఫౌండేషన్ అందిస్తున్న సేవలు అభినందనియమని చొప్పదండి మున్సిపల్ శాంతికుమార్ అన్నారు. ఈ మేరకు అపర్ణ ఫౌండేషన్ అద్యక్షులు ఎడపల్లి హరిష్ ఆయనను మార్యదపూర్వకంగా కలిసి జ్ఞాపికను అందజేయగా వారు మాట్లాడారు. సామాజిక సేవలో అపర్ణ ఫౌండేషన్ అందిస్తున్న సేవలు మరువలేనివని అన్నారు.విద్యారంగంలో నిరుపేదలకు అందిస్తున్న సేవలు ఆయన కొనియాడారు. వారి సేవలను మరింతవిస్తృత పరచాలని కోరారు. ఈ కార్యక్రమంలో చొప్పదండి నియోజక వర్గం అపర్ణ ఫౌండేషన్ సభ్యులు గసికంటి సోనియా గసికంటి కుమార్ జిట్టపల్లి అనిల్ తదితరులు పాల్గోన్నారు.

## పాత నేరస్తులకు కౌన్సెలింగ్

కమాన్‌పూర్, ప్రభాతవార్త.



కమాన్‌ఫూర్ పోలీస్ స్టేషన్ ఆవరణలో గురువారం పాత నేరస్తులకు కౌన్సెలింగ్ ఇచ్చారు. పాత నేరస్తుల కదకలిపై పూర్తి నిఘా ఉంటుందని హెచ్చరించారు. గతంలో మాదిరిగా ఎవరైనా దొంగనానికి గానీ, ఇతర నేరాలకు పాల్పడినట్లయితే చట్టరిత్యా కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు. ఇప్పటికైనా తమ ప్రవర్తన విధానాన్ని మార్చుకొని సత్రవర్తనతో మెదలాలని సూచించారు.

జగిత్యాల వార్త

# ఛలో ఢిల్లీని విజయవంతం చేయండి

## ఛలో ఢిల్లీ కరపత్రాలను ఆవిష్కరించిన ఎమ్మెల్యేలు

జగిత్యాల టౌన్,ప్రభాతవార్త :



కొత్త పార్లమెంట్ భవనానికి అంబేద్కర్ పేరు పెట్టాలనే డిమాండ్‌తో ఎస్సీ కార్పొరేషన్ ఛైర్మన్,మాదిగ జేఏసి ఛైర్మన్ డా.పిడమర్తి రవి సారథ్యంలో ఈ నెల 12,13 తేదిలలో ఢిల్లీలో చేపట్టే కార్యక్రమాల కరపత్రాలను ఎమ్మెల్యేలు డా.సంజయ్ కుమార్,సుంకె రవిశంకర్‌లు ఆవిష్కరించారు.గురువారం జగిత్యాల ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మాదిగ జేఏసి జిల్లా అధ్యక్షులు మెడపట్ల దుబ్బయ్య ఆధ్వర్యంలో రూపొందించిన ఛలో ఢిల్లీ కరపత్రాలను ఎమ్మెల్యేలు ఆవిష్కరించారు.అనంతరం జిల్లా అధ్యక్షులు మెడపట్ల దుబ్బయ్య మాట్లాడుతూ నూతన పార్లమెంట్ భవనానికి అంబేద్కర్ పేరు పెట్టాలనే డిమాండ్ తో పాటు ఎస్సీ రిజర్వేషన్లు 20 శాతానికి పెంచాలని,ఎస్సీ వర్గీకరణ చేపట్టాలని,దామాషా ప్రాతిపదికన తెలంగాణలో మాదిగలకు 12 శాతం రిజర్వేషన్లు పెంచాలనే డిమాండ్లతో ఢిల్లీ సభ ఉంటుందన్నారు.ఈనెల 12న జంతర్ మంతర్ వద్ద నిరసన దీక్ష,13న మహాధర్నా ఉంటుందని దుబ్బయ్య తెలిపారు.ఈ ఢిల్లీ కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు జిల్లా నలుమూలల నుంచి మాదిగలు అధిక సంఖ్యలో తరలిరావాలని కోరారు.ఈ కార్యక్రమంలో మాదిగ జేఏసి నాయకులు కలమడుగు శేఖర్,పూదూరి సుధాకర్,గొల్లపల్లి అభి,మోతె రాకేష్,బోనగిరి నారాయణ,పసుల మహేష్,వెంకటేష్,సాజన్‌తో పాటు పలువురు ఉన్నారు.

## జ్ఞాన సరస్వతి ఆలయ ప్రతిష్ట ఆహ్వాన కరపత్రిక ఆవిష్కరణ

వెల్గటూర్,ప్రభాతవార్త :



చొప్పదండిలో నిర్మించిన జ్ఞాన సరస్వతి ఆలయ విగ్రహ ప్రతిష్ట కార్యక్రమం ఆహ్వాన పత్రికలను గురువారం వెల్గటూర్ ఉన్నత పాఠశాలలో ఆవిష్కరించారు.ఈ నెల 7 నుంచి 9 వరకు జరిగే విగ్రహ ప్రతిష్ట కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొనాలని నిర్వాహకులు కోరారు.చదువుల తల్లి సరస్వతి దేవి అనుగ్రహం కోసం విద్యార్థులు హాజరయ్యేలా వారికి ఆహ్వాన పత్రికలు పంపిణీ చేశారు.మండలంలోని అన్ని పాఠశాలలకు ఆహ్వాన పత్రికలు పంపిణీ చేస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు.ఈ కార్యక్రమంలో జ్ఞాన సరస్వతి ఆలయ నిర్మాణ కమిటీ సభ్యులు సింహాచలం జగన్మోహన్ స్వామి,గుర్రం ఆనందరెడ్డి,పుల్యాల లక్ష్మారెడ్డి,సంబోధి శేఖర్,ఇంచార్జి ప్రధానోపాధ్యాయులు కొండల్‌రెడ్డి,సిఆర్‌పి వైద్య వెంకటేష్,ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ఎయిడ్స్ వ్యాధి అవగాహన ర్యాలీ

కొడిమ్యాల ప్రభాత వార్త:



కొడిమ్యాల మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలకు చెందిన జతీయ సేవా పథకం ఆధ్వర్యంలో ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవం పురస్కరించుకొని గురువారం రోజున జూనియర్ కళాశాల ఆవరణం నుండి అంగడి బజారులోని మహాత్మాగాంధీజీ విగ్రహం వరకు ఎయిడ్స్ వ్యాధి పై అవగాహన ర్యాలీ తీసి మానవహారం నిర్వహించినారు. తదుపరి కళాశాలలో జరిగిన ఎయిడ్స్ వ్యాధి అవగాహన సమావేశంలో విద్యార్థులను ఉద్దేశించి ప్రిన్సిపాల్ ఎం. సంజీవ్ మాట్లాడుతూ ఎయిడ్స్ వ్యాధి పట్ల ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలని, ఎయిడ్స్ వ్యాధికి ఎలాంటి మందు లేదని, నివారణ ఒకటే మార్గం అని సూచించారు. అలాగే ప్రజలకు ఎయిడ్స్ వ్యాధి గురించి అవగాహన కల్పించడంలో విద్యార్థులు, ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు ముందుండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ డా. పోతరవేణి తిరుపతి, అధ్యాపకులు ఇందుర, నర్సయ్య, బాలకృష్ణరెడ్డి, ప్రభాకర్,జయపాల్‌రెడ్డి, భాస్కర్, సుమన్, జయశీల, అనిల్‌కుమార్, బాలాజీ సింగ్, ప్రవీణ్‌కుమార్, ఆఫీస్ సిబ్బంది,ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## హనుమాన్ ఆలయంలో ప్రత్యేక పూజలు

పెగడపల్లి - ప్రభాతవార్త :



మండలంలోని కీచు లాటపల్లి గ్రామం హనుమాన్ ఆలయంలో జగిత్యాల డిసీసీ అధ్యక్షులు అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ప్రత్యేక పూజలలో పాల్గొన్నారు. దేవల యం తృతీయ వార్షికోత్స వంలో పాల్గొని ప్రత్యేక పూజలలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు బుర్ర రాములుగౌడ్, ఆలయకమిటి చైర్మన్ తీపిరెడ్డి వెంకటరమణ, వైస్ చైర్మన్ ఇటిక్యాల మోహన్, సభ్యులు నమిలికొండ విరేశం, నర్సింహచారి, నాయకులు లింగంపెల్లి మహేష్, నరేంధర్, రాచకొండ రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## వివాహ వేడుకకు హాజరైన మంత్రి కొప్పుల ఈశ్వర్

వెల్గటూర్,ప్రభాతవార్త :



జగిత్యాల జిల్లా వెల్గటూర్ మండలం కిషన్‌రావుపేట గ్రామ వాస్తవ్యులు,తెరాస పార్టీ సీనియర్ నాయకులు పులి రాయనర్సు కూతురు వాణి వివాహ మహోత్సవానికి రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్ గురువారం హాజరయ్యారు.ఈ సందర్భంగా నూతన వధూవరులను ఆశీర్వదించి,శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎంపిపి కునమల్ల లక్ష్మి,మార్కెట్ కమిటీ చైర్మన్ పత్తిపాక వెంకటేష్,మండల పార్టీ అధ్యక్షులు చల్లూరి రామచంద్రంగౌడ్,సింహాచలం జగన్,బి.రామస్వామి,కొప్పుల సాగర్,కుమ్మరి వెంకటేష్,పడిదాం వెంకటేష్,బొగే రాజయ్య,అలుగునూరి సత్యం,తాళ్లపల్లి సత్యనారాయణ,పులి ఎల్లయ్య,ఎట్టం నర్సయ్య,తదితరులు పాల్గొన్నారు.

## ఏఐసిసి అధ్యక్షుడు ఖర్గేకు ఘనస్వాగతం పలకాలి

**- ఎఐసిసి కార్యదర్శి శ్రీధర్‌బాబు**

మంథని - ప్రభాతవార్త



అఖిల బారత కాంగ్రెస్ పార్టీ జాతీయ అద్యక్షుడు మల్లికార్జున ఖర్గే ఎన్నికైన తరువాత తొలిసారిగా కర్నాకటలోని గుల్బర్గాకు వస్తున్న సందర్బంగా ఆయన కు కాంగ్రెస్ శ్రేణులు ఘనస్వాగతం పలికేవిధంగా తగు ఏర్పాట్లు చేయాలని ఏఐసిసి కార్యదర్శి కర్నాటక రాష్ట్ర ఇంఛార్జీ దుద్దిళ్ల శ్రీధర్‌బాబు అన్నారు. గురువారం కర్నాటకలోని గుల్బర్గాలో కాంగ్రెస్ నాయకులతో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు.తొలిసారిగా కర్నాటకకు జాతీయ అధ్యక్షునిగా హోదాలో డిసెంబర్ 10న వస్తున్న ఖర్గేకు అపూర్వ స్వాగతం పలికేవిధంగా ఏర్పాట్లు చేయాలన్నారు. దీనికోసం ఈరోజునుండే తగిన విధంగా కసరత్తు చేయాలన్నారు. ఈ సమావేశంలో కర్నాటక పిసిసి అద్యక్షుడు డికే శివకుమార్, ఏఐసిసి కార్యదర్శి సుజిత్‌వాలా, కర్నాటక ప్రధానకార్యదర్శి ఈశ్వర్‌కండ్రేతో పాటు పలువురు ముఖ్యనాయకులు పాల్గొన్నారు.

## గ్రేడ్-2 సూపర్వైజర్ పోస్ట్‌లను సాధించిన సరస్వతి,సంతోషి

గొల్లపల్లి,ప్రభాతవార్త :



జగిత్యాల జిల్లా గొల్లపల్లి మండల కేంద్రలోని ఇటీవల మహిళ శిశు సంక్షేమ శాఖలో గ్రేడ్-2 సూపర్వైజర్ పోస్ట్ సాధించిన గొల్లపల్లి మండలంలోని అబ్బాపూర్ గ్రామానికి చెందిన సరస్వతి,ఇబ్రహీంనగర్ గ్రామానికి చెందిన సంతోషిలను గొల్లపల్లి మండల సూపర్వైజర్ మమత,అంగన్వాడీ టీచర్‌లు ఘనంగా సన్మానించి,వారిని అభినందించారు.ఈ కార్యక్రమంలో పోషణ అభియాన్ కో ఆర్డినేటర్ లక్ష్మణ్,అంగన్వాడీ టీచర్స్ పాల్గొన్నారు.

## మహిళా చైతన్య సదస్సు మాసోత్సవాలను విజయవంతం చేయండి

**-డిసెంబర్ 3నుండి జనవరి 3వరకు గ్రామాల్లో సదస్సులు**

**- జడ్పీ చైర్మన్ పుట్ట మధు**

మంథని - ప్రభాతవార్త



మహిళలకు విద్యతో పాటు చైతన్యం తీసుకరావాలనే గొప్ప ఆలోచనతో మహిళలకు విద్య అందించిన సావిత్రిబాయి పూలే స్ఫూర్తితో డిసెంబర్ 3నుండి జనవరి 3వరకు నెలరోజుల పాటు నియోజకవర్గంలో మహిళా చైతన్య సదస్సులను నిర్వహించే విధంగా చూస్తూ వాటిని విజయవంతం చేయాలని జడ్పీచైర్మన్ పుట్ట మదు అన్నారు. గురువారం పట్టణంలోని రాజగృహాలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. డిసెంబర్ 3 నుండి జనవరి 3వరకు నియోజకవర్గంలోని ప్రతి గ్రామంలో మహిళా చైతన్య సదస్సులు నిర్వహించటం జరుగుతుందన్నారు. జనాబాలో సగం సామాజిక భాద్యతలో సగం ఉన్న మహిళలు అన్ని రంగాల్లో ముందుండాలనే సంకల్పంతో ఆనాడే సావిత్రిబాయి పూలే ఆలోచనలు చేసిందన్నారు. అలాంటి మహానీయురాలి చరిత్రను ప్రతి ఒక్క మహిళకు తెలియపరుస్తు మహిళా చైతన్య సదస్సులను నిర్వహించటం జరుగుతుందన్నారు. నెల రోజుల పాటు నిర్వహించే ఈ మాసోత్సవాల్లో ప్రతి ఒక్క మహిళ పాల్గొని విజయవంతం చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో భూపాలపల్లి జడ్పీ చైర్మన్ జక్కు శ్రీహర్షిణి, మున్సిపల్ చైర్‌పర్సన్ పుట్ట శైలజ, మంథని జడ్పీటీసీ తగరం సుమలత శంకర్‌లాల్ తదితరులు పాల్గొన్నారు.



మెటుపల్లి వార్త

# విద్యార్థులు మంచి ఫలితాలు సాధించాలి

**- ఎమ్మెల్యే సుంకె రవిశంకర్**

రామడుగు ప్రభాతవార్త:

విద్యార్థులు పదవ తరగతి పరీక్షల్లో మంచి ఫలితాలను సాధించి పాఠశాలకు తల్లిదండ్రులకు గొప్ప పేరు తీసుకురావాలని చొప్పదండి ఎమ్మెల్యే సుంకె రవిశంకర్ కోరారు. గురువారం మండలంలోని గోపాల్‌రావుపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఆకస్మిక తనిఖీ చేసి స్కూల్లో బయోమెట్రిక్ త్వరగా ఏర్పాటు చేయాలని ఉపాధ్యాయులకు సూచించారు. ఈ సందర్భంగా విద్యార్థులతోకలిసి అసెంబ్లీలో పాల్గొని వారికి సలహాలు సూచనలు చేశారు. అనంతరం పదవ తరగతి విద్యార్థులకు క్లాస్‌రూమ్‌లో పాఠాలు బోధించి విద్యార్థులకు పలు ప్రశ్నలు వేసి వాటికి



సమాధానాలు రాబట్టారు. పదవ తరగతి విద్యార్థులు పరీక్షల సమయం దగ్గర పడుతుందని సమయం వృదా చేయకుండా ప్రత్యేకంగా నైట్‌క్లాస్‌లు ఏర్పాటు చేయాలని ఉపాధ్యాయులకు సూచనలు చేశారు. మర్రిగడ్డ గ్రామానికి చెందిన అన్వేష్ అనే విద్యార్థి పాఠశాలకు లెట్‌రావడంతో విద్యార్థిని లేట్‌గా ఎందుకువచ్చావని ప్రశ్నించి, ఇక నుండి సమయానికి రావాలని సూచించారు. పాఠశాలకు అబ్సెంట్ ఉన్న విద్యార్థుల లిస్టు తెప్పించుకుని వారి తల్లిదండ్రులకు ఫోన్ చేసి పిల్లల్ని తప్ప కుండా పాఠశాలకు పంపాలని పరీక్షల్లో పిల్లలు ఇష్టపడి చదివితే మంచి ఫలితాలు సాధించి ఉన్నత స్థాయికి ఎదుగు తారని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిటిసి ఎడవెల్లి నరేందర్ రెడ్డి, మాజీ ఎంపిపి మార్కొండ కిష్టారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణలో బిజెపి గెలుపే లక్ష్యంగా కార్యకర్తలు కృషి చేయాలి

**-బిజెపి మండలాధ్యక్షుడు రాజ్‌పాల్‌రెడ్డి**

మెట్‌పల్లి రూరల్ - ప్రభాతవార్త :




తెలంగాణ రాష్ట్రంలో 2023లో జరిగే ఎన్నికల్లో బిజెపి గెలుపే లక్ష్యంగా బిజెపి కార్యకర్తలు కృషి చేయాలని బిజెపి మండలాధ్యక్షుడు కొమ్ముల రాజ్‌పాల్‌రెడ్డి తెలిపారు. గురువారం భారతీయ జనతా పార్టీ మెట్‌పల్లి మండల కార్యవర్గ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా బిజెపి మండలాధ్యక్షుడు రాజ్‌పాల్‌రెడ్డి మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలపై ప్రజలకు పూర్తి స్థాయిలో అవగాహన కల్పించి రాబోయే ఎన్నికల్లో కోరుట్ల నియోజకవర్గంలో బిజెపి ఎమ్మెల్యే గెలుపే లక్ష్యంగా ప్రతి కార్యకర్త పని చేయడానికి సిద్ధంగా ఉండాలన్నారు. అలాగే బూత్ కమిటీల ఏర్పాటు పూర్తి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మెట్‌పల్లి మండల ఇంచార్జి సురభి నవీన్‌కుమార్, మండల ప్రధానకార్యదర్శి మంచాల శివకుమార్, కోరుట్ల నియోజకవర్గ కన్వీనర్ సుఖేంధర్, డా.జెఎన్.వెంకట్, గంగాధర్, పూదరి అరుణ, ఇల్లెందుల శ్రీనివాస్, మారంపల్లి శ్రీనివాస్, శంకర్‌గౌడ్, జనార్ధన్, గంగాధర్, అవినాష్, రాజేంధర్‌రెడ్డి, విజయలక్ష్మి, శక్తి కేంద్ర ఇంచార్జులు, బూత్ అధ్యక్షులు, తదితరులు పాల్గొన్నారు.

## హెచ్ఐవి ఎయిడ్స్‌పై అవగాహనతో ప్రజలలో చైతన్యం కలిగించాలి

**- ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి**

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త.




హెచ్ఐవి ఎయిడ్స్‌పై అవగాహనతో ప్రజలలో చైతన్యం కలిగించాలని ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి తెలిపారు. గురువారం ప్రపంచ ఎయిడ్స్ దినం సందర్భంగా జిల్లా వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో పెద్దపల్లి జిల్లా ఆసుపత్రిలో స్థానిక ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి జెండా ఊపి ర్యాలీని ప్రారంభించారు. ఈ ర్యాలీ జిల్లా ఆసుపత్రి నుంచి ప్రధాన కూడలి గుండా ట్రినిటి డిగ్రీ కళాశాల వరకు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ జాతీయ సగటు కంటే తెలంగాణలో హెచ్ఐవి కేసులు నమోదు ఎక్కువగా ఉన్నాయని, అందుకు ఈ వ్యాధిపై అవగాహన పెంచుకోవాలని, ప్రజల్లో చైతన్యం కలగాలని ఈ ర్యాలీ, ఇతర కార్యక్రమాల ద్వారా అవగాహన కల్పిస్తున్నామని అన్నారు. తదనంతరం కళాశాల సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ కె.ప్రమోద్ కుమార్ మాట్లాడారు. కార్యక్రమంలో జిల్లా టివివిపి ఆసుపత్రి సమన్వయ కర్త డాక్టర్ శ్రీధర్, జిల్లా ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ సౌరయ్య, ప్రోగ్రాం అధికారి డాక్టర్ కెవి.సుధాకర్ రెడ్డి, డాక్టర్లు ఎం.సంపత్, డాక్టర్ మహ ఏందర్, డాక్టర్ టి.కీర్తన, ఐసిటిసి సూపర్ వైజర్ శ్రీనివాస్, కౌన్సెలర్ శంకర్, డిప్యూటీ డెమో ఎస్.వెంకటేశ్వర్లు, ఎంపిహెచ్ఓలు టి.రాజేశం, సాంబయ్య, పిహెచ్ఎన్ డి.జ్యోతి, ఆరోగ్య బోధకులు ఎ.రాజేశ్వరీ తదితరులున్నారు.

## అర్హత ఉన్న వారికే ఆశా కార్యకర్త ఉద్యోగం ఇవ్వాలి

ప్రభాతవార్త, ఇల్లందకుంట :



ఇల్లందకుంట మండలంలోని సిరిసేడు గ్రామంలో ఖాళీగా ఉన్న ఆశా కార్యకర్త ఉద్యోగాన్ని అర్హత ఉన్న వారికే ఇవ్వాలని గ్రామ కార్యదర్శి అంకూస్‌ను గ్రామస్తులు కోరుతున్నారు. గ్రామంలో అర్హత ఉన్న చాలా మంది నిరుద్యోగులు ఈ ఉద్యోగానికి దరఖాస్తు చేసుకున్న నేపథ్యంలో ఎలాంటి అక్రమ పోకడలకు పోకుండా గ్రామసభ పెట్టి గ్రామ ప్రజల మధ్యలో తీర్మాణం చేసి నిజమైన అర్హులను గుర్తించి వారికి ఇవ్వాల్సిందిగా గ్రామస్తులు కోరుచున్నారు.

## రైతు సంక్షేమమే తెలంగాణా ప్రభుత్వ ధ్యేయం

**మరణించిన రైతుకుటుంబాలకు ఆర్థికా భరోసా**

**చొప్పదండి శాసనసభ్యులు సుంకె రవిశంకర్**

ప్రభాతవార్త,గంగాధర.



తెలంగాణరాష్ట్రంలో రైతు సంక్షేమమే ధ్యేయంగా ముఖ్యమంత్రి చంద్రశేఖర్‌రావు పని చేస్తున్నారని,మరణించిన రైతు కుటుంబాలను ఆదుకుంటూ రైతబీమ ప్రవేశపెట్టి దేశంలోనే ఏకైక ముఖ్యమంత్రిగా నిలిచారని అని చొప్పదండి శాససభ్యులు సుంకె రవిశంకర్ అన్నారు. గంగాధర మండలం ఇస్లాంపూర్ వడ్లూరి వెంకటమ్మ రైతు కుటుంబానికి ఇంటికి వెళ్లి 5లక్షల బీమా ప్రొసిడింగ్ అందించారు. ఈసందర్భంగా మాట్లాడుతూ భూమి ఉన్న రైతు ఏకారణం చేతనైనా చనిపోతే వెంటనే రైబీమా అందిస్తున్న ఘనత తెలంగాణారాష్ట్ర ప్రభుత్వనిదే అన్నారు. ఈకార్యక్రమంలో కొండగట్టు దేవాలయం కమిటి డైరెక్టర్ పుల్కం నర్సయ్య,ఆత్మ చైర్మన్ తూం మల్లారెడ్డి, టిఆర్ఎస్ నాయకులు వేముల అంజీ,గ్రామాల ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## తెరాసా మండల కార్మిక విభాగం అధ్యక్షుని నియామకం

పాలకుర్తి, ప్రభాతవార్త.

రామగుండం ఎమ్మెల్యే కోరుకంటి చందర్ బసంతనగర్‌కు చెందిన మడిపల్లి రాజమౌళిని తెరాసా మండల కార్మిక శాఖ విభాగం అధ్యక్షునిగా నియమించారు. ప్రస్తుతం రాజమౌళి కేశోరాం గుర్తింపు కార్మిక సంఘం ప్రధాన కార్యదర్శిగా వ్యవహరిస్తున్నారు. ఇటీవలనే రాజమౌళి తెరాసా తీర్థం పుచ్చుకున్నారు. ఈ నేపథ్యంలోనే కార్మిక రంగంలో ఉన్న రాజమౌళిని ఎమ్మెల్యే కోరుకంటి చందర్, తెరాసా మండల అధ్యక్షుడు ఇంజపురి నవీన్ నియమించారు.

## గ్రామ పంచాయితీ నిధుల దుర్వినియోగంపై సర్పంచ్ రఫీఖాన్‌పై ఆరోపణలు

ప్రభాతవార్త, ఇల్లందకుంట :



ఇల్లందకుంట మండలంలోని సిరిసేడు గ్రామ సర్పంచ్ రఫీఖాన్ గ్రామ పంచాయితీ నిధులను దుర్వినియోగం చేస్తున్నట్లు గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. వివరాల్లోకి వెళ్తే రఫీఖాన్ తన భార్య భోగం తిరుమల పేరు మీద ఉన్న దళితబంధు (అశోక్‌లేలాండ్ బడాదోస్త్) వాహనాన్ని గ్రామ పంచాయితీ చెత్త సేకరణకు ఉపయోగిస్తూ బిల్లుల పేరున నెలకు సుమారు రూ.25000 వేల వరకు తీసుకుంటున్నట్లు గ్రామస్తులు పలు ఆరోపనలు చేస్తున్నారు. ఇదే విషయమై గ్రామస్తులు కార్యదర్శి అంకుస్‌ను వివరణ కోరినా కూడా దాట వేసే ధోరణిని ప్రదర్శిస్తున్నాడని, తడిపొడి చెత్తను తీసుకు పోవడానికి ప్రభుత్వం గ్రామ పంచాయితీకి కేటాయించిన ట్రాక్టర్ ఉన్నప్పటికి దానిని వినియోగించకుండా, నిబంధనలకు విరుద్ధంగా తన సొంత వాహనాన్ని వాడటం ఏంటని గ్రామస్తులు ప్రశ్నిస్తున్నారు? ఎన్నిసార్లు చెప్పినా కార్యదర్శి అంకుస్ స్పందించక పోవడంతో గ్రామంలోని యువకులు దుర్వినియోగమైన నిధులను గ్రామ పంచాయితీకి జమచేసేలా చేసి గ్రామ పంచాయితీ నిధులపై పూర్తి స్థాయిలో విచారణ చేపట్ట వలసిందిగా మండల ఎంపిడీవో టి.జయశ్రీ కి గురువారం వినతి పత్రాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో వంగ రామకృష్ణ, గొట్టి శివప్రసాద్, భోగం చిరంజీవి, భోగం సాయిరాం, గొట్టి రాజశేఖర్, భోగం కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## మందే లేని మహమ్మారి ఎయిడ్స్

ముత్తారం, ప్రభాతవార్త.




మందే లేని మహమ్మారి ఎయిడ్స్, ఎయిడ్స్ వ్యాధి పట్ల జాగ్రత్తగా ఉండాలని ముత్తారం మండల వైద్యాధికారి డాక్టర్ షణ్ముఖ రెడ్డి అన్నారు. ప్రపంచ ఎయిడ్స్ నివారణ దినోత్సవాన్ని పురస్కరించుకొని ముత్తారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నుంచి అడవీ శ్రీరాంపూర్ చౌరస్తా వరకు అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఎయిడ్స్ బాధితులను ఎవ్వరూ దూరం పెట్టవద్దని, అది అంటువ్యాధి కాదని అన్నారు. ఎయిడ్స్ పట్ల పూర్తి అవగాహన కలిగి ఉండాలని సూచించారు. కార్యక్రమంలో పబ్లిక్ హెల్త్ నర్స్ లలిత, సూపర్ వైజర్ లక్ష్మి, వీరేశం, హెల్త్ అసిస్టెంట్ పసుల శ్రీనివాస్, మిట్టపల్లి శ్రీనివాస్, ఎఎన్ఎంలు రమాదేవి, స్రవంతి, సునీత, స్టాఫ్ నర్స్ కల్పన, సాయి కిరణ్, సునీత, ఫార్మాసిస్ట్ జయప్రద, ల్యాబ్ టెక్నిషియన్ అనిల్, ఆశావర్కర్లు, కస్తూరి బా విద్యార్థులు ఉన్నారు.

# రైతులకూ తప్పని దొంగల బెడద

### -వారం రోజుల్లో కొన్ని క్వింటాళ్ళ ధాన్యం దొంగలపాలు



**ముస్తాబాద్, ప్రభాతవార్త :**
మండలంలోని కొండాపూర్ గ్రామంలో అన్నదాతకు విచిత్రమైన పరిస్థితి ఏర్పడింది. ఆరుగాలం శ్రమించి పంట పండించిన రైతన్నకు ఇప్పటికే ఉన్న తిప్పలు తప్పవన్నట్టుగా వడ్లు ఆరబోసుకోవడానికి కల్లాలు లేక వడ్ల కుప్పలను రైతులు రోడ్లపైన వేసుకొని కుప్పలు చేస్తూ కొనుగోలు కేంద్రాల్లో తమ టోకెన్ నెంబరు వచ్చే వరకు వేచి చూస్తున్న సమయంలో రాత్రి వేళలో దొంగలు ధాన్యాన్ని దొంగిలించడం గ్రామంలోని రైతులను కలవరానికి గురిచేస్తోంది. గత మూడు రోజుల క్రితం సంద్ర సతీష్‌కు చెందిన పదహారు సంచుల ధాన్యం, రెండు రోజుల క్రితం కుంటిపోషుల దేవానందం పదిహేను సంచుల ధాన్యం దొంగలు ఎత్తుకెళ్ళగా తాజాగా లక్కిరెడ్డి మాధవరెడ్డికి చెందిన ధాన్యం సొసైటీవారు ఖాంటా పెట్టాక ధాన్యాన్ని తరలించే క్రమంలో కొన్ని బస్తాలు మిగిలిపోగా ఆ బస్తాల్లో నుండి ఇరవై అయిదు ధాన్యం బస్తాలను దొంగలు ఎత్తుకెళ్ళడంతో ఆ రైతు తీవ్ర ఆందోళనకు గురయ్యాడు. నా ధాన్యం ఖాంటా అయిపోయి సొసైటీకి అమ్మేశక వారు ధాన్యం మొత్తాన్ని అక్కడి నుండి తరలించక పోవడంతో దొంగలు ధాన్యం బస్తాలను ఎత్తు కెళ్లారని ఇప్పుడు ఆ ధాన్యం నష్టం రైతుగా నేనే భరించాలని సొసైటీ వారు అంటు న్నారని ఎన్నో వ్యయ ప్రయాసాల కోర్చి వరి పండిస్తే ఇప్పుడు కొత్తగా ఈ ధాన్యం దొంగల కష్టాలు ఎంటో అర్థం కావడం లేదని ధాన్యం దొంగల పాలు కాకుండా తగు చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేస్తూ చేయాలని అధికారులను ప్రజాప్రతినిధులను కోరుతున్నామని నష్టపోయిన రైతులు వేడుకుంటున్నారు.

## కౌన్సిల్ ఫోరం చైర్మెన్ తండ్రిని పరామర్శించిన మున్సిపల్ చైర్‌పర్సన్

**చొప్పదండి ప్రభాతవార్త:**



జిల్లామున్సిపల్ కౌన్సిల్ ఫోరం చైర్మెన్ ఆరవ వార్డు కౌన్సిలర్ వడ్లూరి గంగరాజు తండ్రి మల్లయ్య ను తీవ్ర ఆనారోగ్యంతో కరీంనగర్‌లోని సురభి మల్టిస్పెషలిటి ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడని సమాచారం తెలియగానే మున్సిపల్ చైర్‌పర్సన్ గుర్రం నీరజ భూంరెడ్డి ఆసుపత్రికి వెళ్లివారిని పరమార్శించారు. వారి ఆరోగ్య పరిస్థితి గురించి వైద్యులను అడిగి తెల్సుకుని మెరుగైన వైద్యం అందించాలని వైద్యులకు సూచించారు. వారి వెంట మాజీ మండల కో ఆప్షన్ మెంబర్, చొప్పదండి ముస్లిం సంఘం మండల అద్యక్షులు మహమ్మద్ జహీరోద్దిన్ తదితరులు పాల్గోన్నారు.

## ఎంపిపి పావని కుటుంబాన్ని పరామర్శించిన వినోద్‌కుమార్

**ప్రభాతవార్త, ఇల్లందకుంట :**



రాష్ట్ర ప్రణాళికా సంఘం వైస్ చైర్మన్ బోయినపల్లి వినోద్‌కుమార్ గురువారం ఇల్లందకుంట మండల ఎంపిపి పావని కుటుంబ సభ్యులను వారి స్వగ్రామం బూజునూరులో పరామర్శించారు. ఇటీవల మృతి చెందిన ఎంపిపి మామ నారాయణ చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులు అర్పించి, వారి కుటుంబ సభ్యులను ఓదార్చి, తన ప్రగాఢ సానుభూతిని సంతాపాన్ని తెలిపారు. ఈ కార్యక్రమంలో కరీంనగర్ జిల్లా జెడ్‌పి చైర్‌పర్సన్ కనుమల్ల విజయ, జమ్మికుంట మున్సిపల్ చైర్మన్ తక్కళ్ళపల్లి రాజేశ్వరరావు, జెడ్‌పిటీసి శ్రీరాంశ్యాం, ఇతర నాయకులు పాల్గొన్నారు.

## అంగన్వాడీ సూపర్‌వైజర్‌కు సన్మానం

**చందుర్తి, ప్రభాతవార్త :**
చందుర్తి మండలం మర్రిగడ్డ గ్రామంలో రెండవ అంగన్వాడీ ఉపాధ్యాయురాలు మమత ఇటీవల సూపర్‌వైజర్‌గా ఎంపిక కాగా చందుర్తి మండల కేంద్రంలో అంగన్వాడీ ఉపాధ్యాయులు గురువారం సన్మానం చేశారు. మర్రిగడ్డలో అంగన్వాడీ టీచర్‌గా పనిచేస్తూ రుద్రంగి సూపర్‌వైజర్‌గా నియామకం కాగా సన్మాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో చందుర్తి అంగన్వాడీ సూపర్‌వైజర్ నిర్మలాదేవి, అంగన్వాడీ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## శ్రీకృష్ణవేణి టాలెంట్ విద్యార్థులు స్టేట్ లెవల్ అథ్లెటిక్ ఛాంపియన్ ఎంపిక

**సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త :**



తెలంగాణ స్టేట్ లెవల్ అథ్లెటిక్ ఛాంపియన్ షిప్‌కు సిరిసిల్ల విద్యార్థలు ఎంపికయ్యారని శ్రీకృష్ణవేణి టాలెంట్ పాఠశాలల ప్రిన్సిపల్ రాజిరెడ్డి గురువారం తెలిపారు. ఈ సందర్భంగా ప్రిన్సపల్ రాజిరెడ్డి మాట్లాడుతూ స్టేట్ లెవల్ అండర్ 10విభాగంలో రనింగ్‌కు ఎండి సరాక్‌అనస్, అండర్ 12 విభాగంలో సాయి, సుమిత, వెధ విద్యార్థులు డిసెంబర్ 4న 5న హైదరాబాద్‌లో జరిగే చాంపియన్ షిప్‌లో పాల్గొంటున్నారని తెలిపారు. రాష్ట్ర స్థాయిలో ఉత్తమ ప్రతిభ కనబరిచి జిల్లాకు, స్కూల్‌కు తల్లిదండ్రులు పేరు తీసుకరావలని అన్నారు.

## ఘనంగా అశోక్ వర్ధంతి వేడుకలు

**చొప్పదండి ప్రభాతవార్త:**
మండల పరిధిలోని దేశాయిపేట గ్రామంలో అమరవీరుడు గుంట అశోక్ 11వ వర్ధంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. రాష్ట్రంకోసం ఆయన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో మండల తహసీల్దార్ అంబటి రజిత, ఎంపిడిఓ స్వరూప, సర్పంచ్ గుంట రవి, ఉపసర్పంచ్ వెంకటరమణారెడ్డి, కార్యదర్శి కిషోర్, నాయకులు సుద్దాల శ్రీనివాస్, మహిపాల్, తిరుపతి, హనుమన్లు, గ్రామ ప్రజలు పాల్గోన్నారు. ఈ సందర్భంగా ఆయన జ్ఞాపకర్థం మండల తహసీల్దార్ కార్యాలయం ఎంపిడిఓ కార్యాలయంలో సిమెంటు కుర్చీలను అందజేశారు.

## సిఎంఆర్‌ఎఫ్ చెక్కుల అందజేత

**కమాన్‌పూర్, ప్రభాతవార్త.**



కమాన్‌పూర్ మండలం గుండారం గ్రామానికి చెందిన బోయిని శ్రావ్య, కుంభం సమ్మక్క అనారోగ్యంతో బాధ పడుతూ ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స చేయించుకొని పెద్దపల్లి జడ్పి చైర్మన్ పుట్ట మధూకర్ ద్వారా సిఎంఆర్‌ఎఫ్‌కు దరఖాస్తు చేసుకున్నారు. కాగా బోయిని శ్రావ్యకు 24వేల, కుంభం సమ్మక్కకు రూ.13వేల రూపాయల చెక్కులు మంజూరు కాగా ఎంపిపి రాచకొండ లక్ష్మి, తెరాసా మండల అధ్యక్షులు పిన్‌రెడ్డి కిషన్ రెడ్డిలు గురువారం అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల యూత్ అధ్యక్షుడు బొమ్మగాని అనిల్ గౌడ్, గుండారం గ్రామ శాఖ అధ్యక్షుడు దండె కిషన్, నాయకులు మచ్చ గట్టయ్య, బోయిని బాలక్రిష్ణ, పిడుగు అంజి, బొల్లపల్లి శంకర్ గౌడ్, గాదె ప్రశాంత్, గొడిశెల స్వామి, ఆవునూరి మొండయ్య, రాజయ్య, ఫజిల్ తదితరులున్నారు.




## బిసి విద్యార్థి సంఘం మహిళ కమిటి నియమకం

**సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త :**



బిసి విద్యార్థి సంఘం పట్టణ మహిళ కమిటిని బిసి రాష్ట్ర కోఆర్డినేటర్ రవి గౌడ్ గురువారం నియమించారు. పట్టణ అధనయక్షురాలు బుస్సపురం అనూజ, ఉపాధ్యక్షురాలు మోతే రమ్య, దందుగు తేజ, ప్రధాన కార్యదర్శులు కొలపురి అవనిక, పంగ అక్షిత, అధికార ప్రతినిధి పొతూరి అంకిత, గౌరి, దీక్ష, కార్యదర్శులు కమట సౌమ్య, బత్తుల అక్షర, దండుగ అంజలి, బంటు వర్ష, నిమమించినట్టు రవి తెలిపారు. ఈ సందర్భంగా రవి మాట్లాడుతూ విద్యార్థుల సమస్యల పరిష్కరానికి కృషి చేయాలని అన్నారు. ప్రభుత్వ విద్య వ్యతిరేక విధానలపై పోరాటం చేయలని సూచించారు. ఈ కార్యక్రమంలో బిసి విద్యార్థి సంఘం సిరిసిల్ల డివిజన్ ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా అకాడమిక్ టాస్క్ పోర్స్ రద్దు చేయాలి

**సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త :**
జిల్లా అకాడమిక్ టాస్క్ పోర్స్ రద్దు చేయాలని డిటిఎఫ్ అధ్యక్షుడు శ్రీకాంత్ డిమాండ్ చేశారు. గురువారం నిర్వహించిన సమావేశంలో శ్రీకాంత్ మాట్లాడుతూ వారాంతపు, నెలవారి రిపోర్టులు సమీక్షలతో దైనందిన కార్యక్రమాలతో ఉక్కిరిబిక్కిరి అవుతున్న ఎఫ్ఎల్ఎన్ కార్యక్రమాన్ని ముందుకు తీసుకుపోవడానికి ఉపాధ్యాయిలు తమ శక్తి మేరకు కష్టపడుతున్నారని అన్నారు. మండల నోడల్ ఆపీసర్, క్లస్టర్ ఆపిసర్, డిఈఓ, కలెక్టర్ పర్యవేక్షిస్తున్నారని అన్నారు. జిలాలన అకాడమిక్ టాస్క్ పోర్స్ డిఏటటిఎఫ్, పేరిట మరొక పర్యవెక్షణా వ్యవస్థ ఏర్పాటుకు నిర్ణయించడం జరిగిందన్నారు. జిల్లా టాస్క్ పోర్స్ కమిటిలను రద్దు చేసి ఖాళి పోస్టులను భర్తి చేయాలని డిమాండ్ చేశారు. డిటిఎఫ్ ఇచ్చిన పిలుపు మేరకు డిసెంబర్ 2 సాయంత్రం 4గంటల డిఈవో కార్యలయం ముందు నిరసన కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపు నిచ్చారు.

## రోడ్డు ప్రమాదంలో మృతిచెందిన కుటుంబాలకు ఎమ్మెల్యే రసమయి భరోసా

**మానకొండూర్, ప్రభాతవార్త :**



మానకొండూర్ మండల కేంద్రంలో బుధవారం తె ల్ల వా ర ం జా వు న కరీంనగర్ వరంగల్ ప్రధాన రహాదారిపై నడుచుకుంటూ వెళ్తున్న రాజీవ్‌నగర్ కాలనీకి చెందిన రాజవ్వ, లచ్చవ్వ ఇద్దరు మహిళలపై ఆర్టీసీ బస్సు దూసుకెళ్లిన సంఘటనలో మృతిచెందిన విషయం తెలిసిందే. గురు వారం మానకొండూర్ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ మృతిచెందిన ఇద్దరు బాధిత కుటుంబాలను పరామర్శించి ఆర్థికంగా అన్ని విధాలుగా ఆదుకుంటాన్నాని భరోసా కల్పించారు. లచ్చువ్వ మృతితో అర్చన, చందు ఇద్దరు పిల్లలు అనాథలు కాగా, పిల్లలకు నేనున్నానంటూ ఎమ్మెల్యే భరోసా కల్పిస్తూ వారిని చదువులు చదివిస్తూ అన్నివిధాల అండగా ఉంటానని హామీ ఇచ్చారు. లచ్చువ్వ, రాజవ్వ మృతుల కుటుంబాలకు డబుల్ బెడ్ రూమ్ మంజూరుకు కృషి చేస్తాన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ శేఖర్‌గౌడ్, టీఆర్ఎస్ నాయకులు ఉన్నారు.

# ఘనంగా శ్రీదత్తాత్రేయ పారాయణ మహోత్సవం

**కోరుట్ల, ప్రభాతవార్త :** పట్టణంలోని శ్రీసాయిబాబా ఆలయంలో ఘనంగా శ్రీదత్తాత్రేయ పారాయణ మహోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయంలో పారాయణం మొదటిరోజు ఆలయంలో గణపతిపూజ, పుణ్యాహవచనం, రక్షాబంధనం, అష్టోత్తర శతకలశ స్థాపన, నవగ్రహ వాసు క్షేత్రపాలక బ్రహ్మ కలశస్థాపన దత్తహోమం నిర్వహించారు. ఈ దత్తాత్రేయ పారాయణంలో సుమారు 150మంది భక్తులు పాల్గొని పారాయణం చేయగా, పారాయణ భక్తులకు అన్నదానం ఏర్పాటు చేశారు. ఈ వేడుకలో మహా సహస్ర అవదాని గరికపాటి నర్సింహారావు కుమారుడు డాక్టర్ గరికపాటి గురజాడ భక్తులనుద్దేశించి ప్రసంగించాడు. దత్తాత్రేయ స్వామి అందరికీ ఆది గురవని, ఈ పారాయణం చేయడంతో జీవతాలు వెలుగులు నింపు తాయన్నారు. శ్రద్ధగా వారం రోజుల పాటూ పారాయణం చేస్తూ నిత్యజీవితంలో కూడా ఆచరించాలని సూచించారు. ఈ కార్య క్రమంలో ఆలయ అధ్యక్షుడు చిదురాల భూమయ్య, నిర్వాహకులు విద్యాసాగర్, పురుషోత్తమరావు, కోటగిరి నాగభూషణం, పోతని ప్రవీణ్, లక్ష్మయ్య, అర్చకులు రమేష్ శర్మ, వినయ్‌శర్మ తదితరులు పాల్గొన్నారు.







# ప్రజల కోసమే ప్రజాగోస : బీజేపీ భరోసా యాత్ర

- రాణి రుద్రమ - వాహనానికి ఎదురుగా వచ్చి దండం పెడుతూ స్వాగతం పలికిన ప్రజలు

**ముస్తాబాద్, ప్రభాతవార్త :** తెలంగాణా రాష్ట్రంలో ప్రజలు పడుతున్న కష్టాలను తెలుసుకుంటూ ప్రజా సమస్యలను ప్రభుత్వానికి ప్రజాక్షేత్రంలోనే ఎత్తి చూపుతూ ప్రజలకు మేమున్నామని భరోసా కల్పించడానికి రూపొందించిన కార్యక్రమమే ఈ ప్రజాగోస– బీజేపీ భరోసా యాత్ర అని ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన బీజేపీ పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి రాణి రుద్రమ అన్నారు. ఈ యాత్ర సందర్భంగా ముస్తాబాద్ మండలంలోని తుర్కపల్లె గ్రామంలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి బైక్ ర్యాలీని ప్రారంభించి వివిధ గ్రామాలలో బీజేపీ పార్టీ జెండాను ఆవిష్కరించి పట్టణ కేంద్రానికి చేరుకోగా ఓ అభిమాని తను ప్రయాణిస్తున్న వాహనానికి ఎదురుగా వచ్చి రెండు చేతులు జోడించి నమస్కరిస్తూ స్వాగతం పలికారు. వివేకానంద విగ్రహం వద్ద పార్టీ జెండా ఆవిష్కరించిన అనంతరం రాణి రుద్రమ ప్రజలు పడుతున్న గోసపై స్పందించి మాట్లాడుతూ ప్రభుత్వానికి పలు ప్రశ్నలు సంధించారు. ప్రజాగోసా బిజెపి భరోసా యాత్రలో భాగంగా నాయకులు రాష్ట్రంలోని అన్ని జిల్లాల్లో పర్యటిస్తుంటే అక్కడి ప్రజలు సిరిసిల్ల గజ్వేల్ సిద్దిపేట మాత్రమే అభివృద్ధి చెందాయని మా వద్ద అభివృద్ధి కుంటుపడిందని ప్రజలు అంటున్నారని రాష్ట్రం మొత్తంలో పరిస్థితులు వేరేలా ఉంటే సిరిసిల్లలో విచిత్ర పరిస్థితులు ఉన్నాయని అన్నారు. వందల కోట్ల రూపాయల నిధులను తెలంగాణ రాష్ట్రంలో సిరిసిల్ల గజ్వేల్ సిద్దిపేట నియోజకవర్గాలకే కేటాయిస్తున్నారని లెక్కల్లో కనపడతా ఉంటే, సిరిసిల్లలో అభివృద్ధి ఎందుకు జరగట్లేదని వందల కోట్ల రూపాయలు ప్రజాధనం ఏమైందని ప్రశ్నించారు. మండలానికి ఒక డిగ్రీ కళాశాల ఇవ్వలేని పరిస్థితిలో ముఖ్యమంత్రి తర్వాత ముఖ్యమంత్రి అని చెప్పుకునే ముఖ్యమంత్రి తనయుడు కేటిఆర్ ఉన్నారని అన్నారు. మే డే రోజే టెక్స్‌టైల్ పార్కు మూతపడే పరిస్థితి ఎందుకు వచ్చిందని అడిగారు. సిరిసిల్ల నియోజకవర్గంలో డబుల్ బెడ్‌రూంలు పేద ప్రజలకు అర్హులైన వారికి అవసరం ఉన్నన్ని ఎందుకు నిర్మించలేకపోయారని, రైతు రుణమాఫీ ఎందుకు అమలు కాలేదని, దళితులకు దళితబంధు పూర్తి స్థాయిలో ఎందుకు అమలు కాలేదని, గిరిజనులకు గిరిజన బంధు ఎందుకు ఇవ్వలేదని, దళితులకు ఇస్తా అన్న మూడు ఎకరాల భూమి ఎందుకు ఇవ్వలేదని, కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ఫసల్ భీమాను ఎందుకు అమలు చేయడం లేదని ప్రశ్నించారు. కేటిఆర్ బంధువులు అనుచరులు పంచభూతాలను సైతం వదలకుండా ఈ ప్రాంతంలో దందాలు సాగిస్తున్నారని ఆరోపించారు. గత ప్రభుత్వాల్లో పేద ప్రజలకు కేటాయించిన భూములను ఈ ప్రభుత్వం ఎందుకు స్వాధీనం చేసుకుంటుందో సమాధానం చెప్పాలన్నారు. స్వరాష్ట్రంలో వలసలు ఎందుకు ఆగడం లేదని వారికోసం ప్రత్యేకంగా ఏం చర్యలు తీసుకున్నారని ప్రశ్నించారు. అక్రమ ఇసుక రవాణాను ఎందుకు నిలువరించలేకపోతున్నారని మండిపడ్డారు. కేటిఆర్ ప్రాతినిధ్యం వహిస్తున్న సిరిసిల్ల పట్టణ కేంద్రంలో చిన్నపాటి వర్షానికే ఇళ్ళు, దుకాణాలు మునిగిపోయే పరిస్థితులు ఎందుకు ఏర్పడ్డాయి అన్నారు. చెరువులను, కుంటలను కబ్జా చేసి అక్రమ కట్టడాలను ప్రోత్సహించడం వల్లే సిరిసిల్లలో నిర్మించిన కలెక్టరేట్‌లో నుండి గతంలో కలెక్టర్‌ను జేసిబి, ట్రాక్టర సహాయంతో బయటకు తీసుకువచ్చిన పరిస్థితులను చూసామని అన్నారు. 2018 లో ప్రజలకు కేటిఆర్ పర్సనల్ మేనిఫెస్టో ప్రకటించి అమలు చేస్తానని ఇచ్చిన మాట ప్రకారం నియోజకవర్గంలో ఎలాంటి హామీలు నెరవేర్చలేదని ఆ పర్సనల్ మేనిఫెస్టోలో ఏవి అమలు చేయనందున కేటిఆర్ ఎమ్మెల్యేగా ఉండడానికి అనర్హులు కావున తక్షణమే రాజీనామా చేయాలని రాణిరుద్రమ డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి పార్టీ జిల్లా అధ్యక్షులు ప్రతాప రామకృష్ణ, జిల్లా ఇంచార్జి గంగాడి మోహన్‌రెడ్డి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఆవునూరి రమాకాంత్‌రావు, సీనియర్ నాయకులు హన్మంతుగౌడ్, మట్ట వెంకటేశ్వరర్‌రెడ్డి, రెడ్డబోయిన గోపి, బర్కం లక్ష్మి, ఎంపిటిసి సొల్ల లలిత, మహేష్, కస్తూరి కార్తీక్‌రెడ్డి, సొల్ల క్రాంతి, కోల కృష్ణ, మెంగని మహేందర్, మల్లారపు సంతోష్, ఏళ్ళ గిరి, చిన్ని అంజిరెడ్డి, వరి వెంకటేశ్, గంగాడి యాదిరెడ్డి, చర్లపల్లి సుధాకర్‌రెడ్డి, బాద నరేష్, గుండవేణి తిరుపతి, ఎదునూరి గోపి తదితరులు పాల్గొన్నారు.



# ఏఎస్సై మోహన్‌రెడ్డి సర్వీస్ నుండి తొలగింపు

- కరీంనగర్ పోలీస్ కమిషనర్ సత్యనారాయణ

**కరీంనగర్ క్రైం, ప్రభాతవార్త :** మాజీ ఏఎస్సై మోహన్‌రెడ్డిపై పోలీస్ ఉన్నతాధికారులు ఎట్టకేలకు వేటు వేశారు. అక్రమ ఫైనాన్స్ దందా నిర్వహించిన మోహన్‌రెడ్డిని పోలీస్ శాఖ విధుల నుండి శాశ్వతంగా తొలగిస్తూ కరీంనగర్ పోలీస్ కమిషనర్ సత్యనారాయణ గురువారం రోజున ఉత్తర్వులు జారీ చేశారు. ప్రభుత్వ ఉద్యోగం చేస్తూ నిబంధనలకు విరుద్ధంగా వడ్డీ వ్యాపారం నిర్వహించి పెద్ద మొత్తంలో అధిక వడ్డీకి రుణాలు ఇచ్చి వారి ఆస్థులను తనఖా పెట్టి వ్యాపారం నిర్వహించేవారు. ఈ క్రమంలో క్రైన్ క్రిస్ట్ ప్రసాద్‌రావ్ ఆత్మహత్యతో ఈ అక్రమ దందా వెలుగులోకి వచ్చింది. అప్పు తీసుకున్న వారి నుండి ఖాళీ చెక్కులు, ప్రామిసరి నోట్లు తీసుకొని బలవంతంగా అస్థులు ఆక్రమించడం, డబ్బులు చెల్లించిన ఆస్థులు తిరిగి రిజిస్ట్రేషన్ చేయకపోవడం అడిగితే బెదిరింపులకు పాల్పడ్డ ఘటనలు రాష్ట్ర వ్యాప్తంగా సంచలనం సృష్టించాయి. మోహన్‌రెడ్డిపై గతంలో కరీంనగర్ ఏసీబీ, సీఐడీ పలు కేసులు నమోదు అయ్యాయి. కరీంనగర్‌లోని వివిధ పోలీస్ స్టేషన్‌లో కూడా మనీ లాండరింగ్ కేసులు, చీటింగ్ కేసులు నమోదు అయ్యాయి. దాదాపు రెండు సంవత్సరాలు జైల్‌కు వెళ్ళిన మోహన్‌రెడ్డి బెయిల్‌పై వచ్చాడు. ప్రసాద్‌రావ్ ఆత్మహత్య కేసుతో మోహన్‌రెడ్డి వద్ద వడ్డీకి తీసుకున్న డబ్బులు చెల్లించే విషయంలో బెదిరింపులకు పాల్పడటంతో రామవరపు ప్రసాద్‌రావ్ ఆత్మహత్యకు పాల్పడ్డాడు. ఈ కేసులో అరెస్టు అయిన మోహన్‌రెడ్డి పోలీస్ శాఖలో విధులు నిర్వహిస్తూ అక్రమ కార్యకలాపాలకు పాల్పడ్డట్లు ప్రాథమిక విచారణలో తేలడంతో ఏపీసీఎస్ యొక్క నియమాలు 3, 8(బి), 9,10 ద్వారా జగిత్యాల జిల్లా ఎస్పీ సింధుశర్మ కేసులో భాధితులను, సాక్షులను విచారించిన నివేధిక ఆధారంగా కరీంనగర్ పోలీస్ కమీషనర్ గురువారం ఉత్తర్వులు జారీ చేశారు.

# సంక్షేమ వసతి గృహాన్ని తనిఖీ చేసిన అధికారి



**రుద్రంగి, ప్రభాతవార్త :** రుద్రంగి మండల కేంద్రంలోని ఎస్సీ సాంఘీక సంక్షేమ వసతి గృహాన్ని గురువారం జిల్లా షెడ్యూల్ కులాల సంక్షేమ సహాయ అధికారి రామచంద్రారెడ్డి ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా హాస్టల్లో విద్యార్థులకు అందిస్తున్న భోజనం, విద్యార్థుల హాజరు తదితర వాటిని పరిశీలించారు. అలాగే హాస్టల్లో రికార్డులను కూడా పరిశీలించారు. హాస్టల్లో వసతులు సక్రమంగా ఉండడంతో సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సంక్షేమ వసతి గృహాధికారి రవీంద్రస్వామి ఉన్నారు.

# మత్స్యకారుల సంక్షేమం కోసం కృషిచేస్తాం

- రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్



**ధర్మపురి, ప్రభాతవార్త :** తెలంగాణ ప్రభుత్వం అన్ని వర్గాల సంక్షేమం కోసం కృషిచేస్తుందని అందులో భాగంగా మత్స్యకారుల సంక్షేమం కోసం కృషిచేస్తామని రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్ అన్నారు. ధర్మపురి మండల కేంద్రంలో గోదావరి నదిలో రెండు లక్షల చేప పిల్లలను గురువారం మంత్రి టిఆర్ఎస్ నాయకులతో కలిసి వదిలిపెట్టారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ముఖ్యమంత్రి కేసీఆర్ కుల వృత్తుల ద్వారా అభివృద్ధి చెందాలని అన్ని రంగాల్లో సబ్సీడీపై పలు పథకాలను అమలు చేస్తున్నారని వాటిని లబ్ధిదారులు సద్వినియోగించుకొని అభివృద్ధి చెందాలని పేర్కొన్నారు. మత్స్యకారులకు రాయితీపై వలలు, వాహనాలు, తెప్పలు తదితర సామాగ్రిని అందిస్తున్నారని పేర్కొన్నారు. అలాగే అన్ని గ్రామాలలో ఆయా కుల సంఘాలకు సంబంధించిన భవనాలను సైతం నిర్మించడం జరుగుతుందని ప్రతీ గ్రామం అభివృద్ధి కోసం ప్రభుత్వం నిరంతరం కృషిచేస్తుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డిసిఎంఎస్ చైర్మన్ ఎల్లాల శ్రీకాంత్‌రెడ్డి, మున్సిపల్ చైర్‌పర్సన్ సంగి సత్తెమ్మ, ఏఎంసి చైర్మన్ అయ్యోరి రాజేష్, వైస్ చైర్మన్ అక్కనపల్లి సునీల్, మున్సిపల్ కౌన్సిలర్లు, టిఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

### వార్త కథనానికి స్పందన

## అపరిశుభ్ర వాతావరణంలో కుసుమ రాజయ్య ప్రభుత్వ పాఠశాల కథనానికి స్పందించిన అధికారులు

**సిరిసిల్ల, ప్రభాతవార్త :** సిరిసిల్ల పట్టణంలో ప్రభుత్వ పాఠశాల అయిన కుసుమ రామయ్య జిల్లా పరిషత్ పాఠశాలలో విద్యార్థులు అపరిశుభ్ర వాతావరణంలోనే విద్యను అభ్యసిస్తున్నారు అని వార్త 29-11-2022 రోజున దినపత్రికలో వార్త ప్రచురణ అయింది. గురువారం రోజు సిరిసిల్ల మున్సిపల్ కమిషనర్ సమ్మయ్య, వార్డు కౌన్సిలర్ గెంట్యాల శ్రీనివాస్, టౌన్ ప్లానింగ్ అన్సారీ అధికారులు పాఠశాలను సందర్శించారు. బడిలో ఉన్న విద్యార్థుల సమస్యలు పరిష్కరించే దిశగా టాయిలెట్ల మరమ్మతు పనులు ప్రారంభించారు. చాలా రోజుల నుంచి దుర్గంధంలోనే విద్యను అభ్యసిస్తున్న విద్యార్థులకు ఇకనుండి తాత్కాలిక మరమ్మతులతో ఉపశమనం లభించింది. వాటర్ ట్యాంకు టాయిలెట్ల నుండి మురుగు నీరు వెళ్లడానికి తాత్కాలికంగా పివిసి పైప్‌ను మోరులోకి కలుపుతున్నారు. శాశ్వత పరిష్కారం పనులు చేయాలని విద్యార్థుల తల్లిదండ్రులు అంటున్నారు.



# బొగ్గు ఉత్పత్తికి కలిసికట్టుగా కృషి చేయాలి : జీయంలు టీవిరావు,ఎన్‌వికె

**రామగిరి, డిసెంబర్01, ప్రభాతవార్త:** సింగరేణి సంస్థ ఆర్జీ3,ఏపిఎ ఏరియాలకు నిర్ధేశించిన బొగ్గు ఉత్పత్తి లక్ష్యా సాధనలో నిరంతరంగా రక్షణ సూత్రాలను పాటిస్తూ కలిసి కట్టుగా కృషి చేయాలని ఆర్జీ3,ఏఎల్‌పిల జీయంలు తన్నీరు వెంకటేశ్వర రావు, ఎన్‌వికె శ్రీనివాస్‌లు గురువారం అన్నారు. వివరాల్లోకి వేళ్ళితే రామగిరి మండలంలోని సింగరేణి సంస్థ ఆర్జీ3 ఏరియాలో నిర్వహించిన నెల వారి బొగ్గు ఉత్పత్తి లక్ష్యా సాధనలను వెల్లడించారు. సంస్థ నవంబర్ నెలలో నిర్ధేశించిన లక్ష్యం ఓసిపి1 గనికి 3.2లక్షల టన్నుల బొగ్గును ఉత్పత్తికి గాను 3.21లక్షల టన్నుల ఉత్పత్తి సాధించి 100శాతం నమోదైనదని, ఓసిపి2 గనికి 2.80లక్షల టన్నుల బొగ్గును ఉత్పత్తికి గాను 1.13 లక్షల టన్నుల ఉత్పత్తి సాధించి 40శాతం నమోదయిందన్నారు. ఏరియా మొత్తంకి ఇచ్చిన 6లక్షల టన్నుల ఉత్పత్తికి మొత్తం 4.34టన్నుల ఉత్పత్తి సాధించి 72శాతం నమోదైనదన్నారు. అదే విధంగా ఓబి వెలికితీతలో ఆర్జీ3లో మొత్తం 58లక్షల క్యూబిక్ మీటర్లకు గాను 50లక్షల క్యూబిక్ మీటర్లు ఓబి వెలికితీసి 88శాతం నమోదైదన్నారు. అలాగే ఏరియాలోని ఓసిపి1 సిహెచ్‌పి నుంచి 6.07లక్షల టన్నులు బొగ్గు రవాణా జరిగిందన్నారు. అదే విధంగా అడ్రియాల లాంగ్ వాల్ ప్రాజేక్టులో 1.77లక్షల టన్నులకు గాను 1.24లక్షల టన్నుల బొగ్గును సాధించి 70శాతం నమోదైందన్నారు. ఈసందర్భంగా ఆర్జీ3, ఏఎల్‌పిల జీయంలు మాట్లాడుతూ ఓసిపి1 ఉత్పత్తిలో మెరుగై లక్ష్యం వైపు వెల్లడం జరుగుతుందన్నారు. అయితే ఓసిపి2లోని ఓబి కంపెనీ ఓబి వెలికితీతలో నిర్ధేశించి లక్ష్యం సాధించలేకపోవడంతో పాటు ఓసిపి2లో గత వర్షకాలంలో భారీ స్థాయిలో కురిసిన వర్షంతో వచ్చిన నీరు తోడటంలో కలుగుతున్న వివిధ




అంతరాయలను అధిగమించడంలో కొన్ని సమస్యలతో ఓసిపి2లో అనుకున్న బొగ్గు ఉత్పత్తిలో కొంత లక్ష్యం చేరుకొలేకపోవడం బాధాకరమని అన్నారు. అయితే ప్రసుత్తం ఓసిపి2లో ఓబి వెలికితీతను వేగవంతం చేసి మిగిలి ఉన్న బొగ్గు ఉత్పత్తి లక్ష్యాలను చేరుకొవడంకు పూర్తి స్థాయిలో ప్రణలికలతో కలిసి కట్టుగా ముందుకెళ్లాడం జరుగుతుందన్నారు. అదే విధంగా ఇపిఆర్ సవరణలు వేగంగా చేపట్టడం జరుగుతుందన్నారు. వచ్చే రెండు సంవత్సారాల్లో రిటైర్డ్ అయ్యే ఉద్యోగుల వివరాలలను పూర్తి స్థాయిలో సవరించడంకు ప్రత్యేక చర్యలు తీసుకోవడం జరుగుతుందని జీయంలు పేర్కోన్నారు. ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో ఎస్‌ఓటూ జీయం గుంజపడిగే రఘుపతి, ఐఈడి డిజియం కె. చంద్రశేఖర్, పర్సనల్ డిజియం విలాస్ పొద్దారు, సివిల్ ఎస్ఈ పద్మరాజు, ఫైనాన్స్ ఏజీయం శ్రీనివాసులు డివైపిఎంలు కావురి మారుతి, జీయం కోఆర్డినేటర్ లక్ష్మణ్ తదితరులున్నారు.

# ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించిన నాణ్యత ప్రమాణాల బృందం



**కమాన్‌పూర్, ప్రభాతవార్త:** కమాన్‌పూర్ మండల కేంద్రంలోని ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని గురువారం నాణ్యత ప్రమాణాల బృందం రాష్ట్ర సభ్యురాలు ప్రణీత సందర్శించారు. నాణ్యత ప్రమాణాల కార్యక్రమంలో భాగంగా ఆరోగ్య కేంద్రంలోని ఓపి, ల్యాబ్, మెడిసిన్ స్టాక్ రిజిస్టర్లను, ఆసుపత్రిలో నోటీసు బోర్డుల ఏర్పాటు, అవగాహన బోర్డులు, రోగుల వార్డులు, ప్రసవాల గదితోపాటు ఆసుపత్రి లోపల, బయట పరిశుభ్రత నిర్వహణ తీరు పరిశీలించడంతోపాటు ప్రసవాల నిర్వహణ, గర్భిణీలకు అందిస్తున్న వైద్య సేవలు, జాతీయ కార్యక్రమాలు అమలు తీరు గురించి వైద్యాధికారి అశోక్ కుమార్‌ను అడిగి తెలుసుకున్నారు. ఈ రాష్ట్ర కమిటీ పరిశీలన నివేదిక అనంతరం ఢిల్లీ బృందం పర్యవేక్షణ నిర్వహించనుంది. ఆ తదుపరి పిహెచ్‌సి సేవల నిర్వహణ తీరుపై నివేదిక సమర్పించాక ఎంపిక ప్రక్రియలో అవకాశం దక్కుతుందో లేదో తెలుస్తుంది.

# దేశ అభివృద్ధిలో యువత ముందుండాలి

**- నిజాం విముక్త పోరాట స్ఫూర్తితో ముందుకు సాగాలి**

**- సామాజిక సమరసత వేదిక రాష్ట్ర కన్వీనర్ అప్పల ప్రసాద్**



**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :** దేశాభివృద్ధిలో యువత ముందుండాలని దేశాన్ని అన్ని రంగాల్లో అగ్రగామిగా నిలిపేందుకు యువత సరైన దృక్పథంతో ముందుకు సాగాలని సామాజిక సమరసత వేదిక రాష్ట్ర కన్వీనర్ అప్పాల ప్రసాద్ అన్నారు.నిజాం విముక్త స్వాతంత్ర్య అమృత్యోత్సవాలను పురస్కరించుకొని జిల్లా ఉత్సవ సమితి ఆధ్వర్యంలో బుధవారం జిల్లా కేంద్రంలోని బిఎల్ ఎన్ గార్డెన్‌లో యువ సమ్మేళనాన్ని నిర్వహించారు.జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి సుమారు 3000 మంది యవతీ,యువకులు ఈ సమ్మేళనంలో పాల్గొనగా ఆర్ఎస్ఎస్ ప్రాంత సేవా ప్రముఖ్ వాసుజీ,సామాజిక సమరసత వేదిక రాష్ట్ర కన్వీనర్ అప్పాల ప్రసాద్‌లు భారత స్వాతంత్ర్య ఉద్యమ చరిత్ర,నిజాం విముక్త పోరాట స్ఫూర్తి గాథలను వివరించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశ స్వాతంత్ర్యం కోసం ఎందరో యువకులు ప్రాణత్యాగం చేశారని,అలాంటి అమరవీరుల చరిత్ర నేటి యువత తెలుసుకోవాలన్నారు.విద్యతో పాటు దేశభక్తి,సామాజిక స్పృహా కలిగి ఉన్నప్పుడే ఈ దేశం అభివృద్ధి పథంలో



సాగుతుందన్నారు.1947 ఆగస్టు 15న దేశమంతా స్వాతంత్ర్య సంబరాల్లో మునిగి ఉండగా నిజాం పాలనలోని తెలంగాణ ప్రాంతం రజాకర్ల ఆకృత్యాలకు బలి అయిందన్నారు.అత్యంత దూరంగా మహిళలను మానభంగం చేయడమే కాకుండా నిజాంకు వ్యతిరేకంగా పోరాటం చేసిన యువకులను అత్యంత పాశవీకంగా చంపారని తెలిపారు.నిజాంకు వ్యతిరేకంగా నా కవులు కళాకారులను సైతం రజాకర్ మూకలు విడిచిపెట్టలేదని తెలిపారు. సుధాకర్లకు వ్యతిరేకంగా కథనాలు రాసిన పత్రిక సంపాదకుడు సోయపుల్లకాన్ను చేతులు నరికి హత్య చేశారన్నారు.దొడ్డి కొమురయ్య చాకలి ఐలయ్య,కొమురం భీం నారాయణరావు,పవర్ లాంటి ఎందరు పోరాట యోధులు నిజాంలు బాలల నుండి హైదరాబాద్ రాష్ట్రాన్ని విముక్తం చేయడం కోసం పోరాటి ప్రాణాలర్పించారన్నారు.అలాంటి వీరుల చారిత్రక గాధలను నేటి యువత తెలుసుకోవాలన్నారు.నైజాం పాలన అంతమైనప్పటికి నేటికి కూడా నిజాం వారసుల రూపంలో తెలంగాణకు మళ్లీ నిజాం పాలన తెచ్చేందుకు ప్రయత్నిస్తున్నారని అలాంటి వ్యక్తులు శక్తుల పట్ల యువత అప్రమత్తంగా ఉండాలని పిలుపునిచ్చారు.

# సింగరేణి ఆర్జీ 2లో 106శాతం బొగ్గు ఉత్పత్తి

**- వివరాలను వెల్లడించి జిఎం ఎ.మనోహర్**



**యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త:** నవంబర్ నెలలో సింగరేణి ఆర్జీ 2కు నిర్దేశించిన 7,49,000 టన్నులకు గాను 7,91,729 టన్నులతో 106శాతం బొగ్గు ఉత్పత్తి సాధించినట్లు జిఎం ఎ.మనోహర్ వెల్లడించారు. గురువారం జిఎం కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో నవంబర్ మాసపు బొగ్గు ఉత్పత్తి వివరాలను ఆయన తెలియజేశారు. నవంబర్ నెలలో 8,77,326 టన్నుల బొగ్గును రవాణా చేయడం జరిగిందని తెలిపారు. కంటిన్యూస్ మైనర్ ద్వారా 113శాతం వకీలుపల్లి గని నుంచి బొగ్గు ఉత్పత్తి సాధించినట్లు తెలిపారు. నిర్దేశిత లక్ష్యాన్ని అధిగమించి బొగ్గు ఉత్పత్తి తీసిన కార్మికులకు, అధికారులకు ఈ సందర్భంగా జిఎం అభినందనలు తెలిపారు. ఇదే స్ఫూర్తితో కొనసాగాలని సూచించారు. కార్యక్రమంలో వికెపి ప్రాజెక్ట్ అధికారి శ్రీనివాస్ రెడ్డి, డిజిఎం పర్సనల్, అధికార ప్రతినిధి జి.రాజేంద్ర ప్రసాద్, డిజిఎం సివిల్ ధనుంజయ, డిజిఎం వర్క్‌షాప్ ఎర్రన్న, డిజిఎం ఐఇ మురళీక్రిష్ణ, ఫైనాన్స్ మెనేజర్ ధనలక్ష్మి భాయి, మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ మహిపాల్, సీనియర్ పర్సనల్ అధికారి మండల శ్రీనివాస్ తదితరులున్నారు.

# దేశంలో ఎక్కడ లేని సంక్షేమ పథకాలు తెలంగాణలో అమలు





**- ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ - శంకరపట్నం మండలంలో ఆత్మీయ సమ్మేళనం**

**శంకరపట్నం, ప్రభాత వార్త:** దేశంలో ఎక్కడ లేని సంక్షేమ పథకాలను తెలంగాణలో టిఆర్ఎస్ ప్రభుత్వం సిఎం కేసీఆర్ ప్రవేశపెట్టి నిధులు విడుదల చేస్తున్నట్లు మానకొండూరు ఎమ్మెల్యే తెలంగాణ రాష్ట్ర సాంస్కృతిక రథసారధి చైర్మన్ రసమయి బాలకిషన్ అన్నారు. గురువారం శంకరపట్నం మండల టిఆర్ఎస్ పార్టీ కుటుంబ సభ్యుల ఆత్మీయ సమ్మేళనాన్ని ఆ పార్టీ మండల శాఖ అధ్యక్షులు గంట మహిపాల్, జడ్‌పిటిసి లింగంపల్లి శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో గొల్లపల్లి శివారులో మొలంగూర్ క్రాస్ రోడ్డు వద్ద ఉన్న విఎస్ఆర్ గార్డెన్‌లో నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రసమయి మాట్లాడుతూ.... అన్ని వర్గాల అభివృద్ధి లక్ష్యంగా అభివృద్ధి చెందాలని ఆకాంక్షతోనే అహర్నిశలు సేవ చేసే భాగ్యాన్ని సిఎం కేసీఆర్, మానకొండూరు నియోజకవర్గం ప్రజల ఆశీస్సులతో నాకు అందజేశారని, తెలంగాణ రాష్ట్రంలో సిఎం కేసీఆర్ అన్ని వర్గాలను ఆర్థిక ఎదుగుదల కోసం సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి అందిస్తున్నట్లు చెప్పారు. దళిత కుటుంబాల అభివృద్ధి కోసం దళిత బంధు, యాదవ కులస్థులకు గొర్ల పంపిణీ, మత్స్య కార్మికులకు చేపలను, వాహనాలను, షాదీ ముబారక్, కళ్యాణ లక్ష్మి, రజక కులస్థులకు కరెంటును అందించడమే కాకుండా అన్ని వర్గాల అభివృద్ధి లక్ష్యంగా పథకాలను ప్రవేశపెట్టారని వెల్లడించారు. ఈ సమావేశంలో ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు వినోద్ కుమార్, జిల్లా పరిషత్ చైర్మన్ విజయ, టిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు జీవి రామకృష్ణ రావు, రాజన్న సిరిసిల్ల జిల్లా పరిషత్ చైర్మన్ సిద్ధం వేణు, జడ్‌పిటిసిలు శ్రీనివాస రెడ్డి, శేఖర్ గౌడ్, రవి, ఎంపిపి సరోజన, వైస్ ఎంపిపి రమేష్, సర్పంచుల ఫోరం మండల అధ్యక్షులు సంజీవ రెడ్డి, ఎంపిటిసిల ఫోరం మండల అధ్యక్షులు శ్రీనివాస రెడ్డి, మండలంలోని అన్ని గ్రామాల గ్రామ శాఖ అధ్యక్షులు అనుబంధ సంఘాల నాయకులు, పార్టీ శ్రేణులు, మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# గులాబీ జెండా ద్వారానే అభివృద్ధి సాధ్యం

**- ఎమ్మెల్యే కోరుకంటి చందర్**



**పాలకుర్తి, ప్రభాతవార్త:** గులాబీ జెండా ద్వారానే రాష్ట్రం పరుగులు పెడుతుందని, తెరాసా ప్రభుత్వం ఏర్పడిన 8 సంవత్సరాల నుంచి తెలంగాణ అన్ని రంగాల్లో ముందు వరుసలో దూసుకుపోతుందని రామగుండం ఎమ్మెల్యే కోరుకంటి చందర్ అన్నారు. బుధవారం రాత్రి మండలంలోని కొత్తపల్లె, గుడిపల్లి, జయ్యారం గ్రామాల నుంచి పలువురు వివిధ పార్టీలకు చెందిన నాయకులు, కార్యకర్తలు ఎమ్మెల్యే కోరుకంటి చందర్ సమక్షంలో తెరాసా తీర్థం పుచ్చుకున్నారు. కొత్తపల్లిలో సర్పంచ్ మల్లెత్తుల శ్రీనివాస్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో గ్రామానికి చెందిన వంద మంది యువకులు తెరాసా తీర్థం పుచ్చుకున్నారు. అలాగే గుడిపల్లి, జయ్యారం గ్రామాల్లో ఎంపిటిసి గంగాధర రమేష్ గౌడ్ ఆధ్వర్యంలో 500 మంది తెరాసా కండువాలు కప్పుకున్నారు. కార్యక్రమాన్ని ఉద్దేశించి ఎమ్మెల్యే చందర్ మాట్లాడుతూ సమైక్య రాష్ట్రంలో చూడని అభివృద్ధి కెసిఆర్ నాయకత్వంలో 8 ఏళ్లల్లో సాధ్యం అయ్యిందని అన్నారు. బిజెపి, కాంగ్రెస్ పార్టీలకు రోజు రోజుకు ప్రజల్లో ఆదరణ తగ్గుతుండటంతో తప్పుడు ఆరోపణలు చేస్తున్నారని ఆయన ఆరోపించారు. వచ్చే సాధారణ ఎన్నికల్లో కూడా కెసిఆర్ నాయకత్వంలో రాష్ట్రంలో హ్యాట్రిక్ సాధిస్తామని ఎమ్మెల్యే అన్నారు. బిజెపి, కాంగ్రెస్ పార్టీల్లో తగిన గుర్తింపు, ప్రోత్సాహం లేకపోవడంతో తెరాసా వైపు చూస్తున్నారని, కార్యకర్తలకు, నాయకులకు, గుర్తింపు గౌరవం ఇచ్చేది తెరాసా పార్టీయేనని కోరుకంటి చందర్ అన్నారు. కార్యక్రమంలో గ్రామానికి చెందిన నాయకులు అల్లం రాజయ్య, మదన్ మోహన్ రావు, ఉప సర్పంచ్ బొల్లెపల్లి విష్ణు గౌడ్, గాజుల ప్రసాద్, మల్లేశం, కొప్పు రాజేశం, తంగెడ అనిల్ రావు, పొన్నం సత్తయ్య, బొంకూరి శంకరయ్య, చింతకింది సత్యనారాయణ, ముల్కాల కొంరయ్య, కాసర్ల కిరణ్ తదితరులున్నారు.

# కాంగ్రెస్ పార్టీని వీడే ప్రసక్తే లేదు.

## - సోషల్ మీడియాలో తప్పుడు వార్తను ప్రజలు నమ్మవద్దు

## - కాంగ్రెస్ మండల అధ్యక్షుడు జలగం ప్రవీణ్

తంగళపల్లి, ప్రభాతవార్త :

తాను కాంగ్రెస్ పార్టీని వీడే ప్రసక్తే లేదని కాంగ్రెస్ మండల అధ్యక్షుడు జలగం ప్రవీణ్ స్పష్టం చేశారు. తంగళపల్లి మండల కేంద్రంలోని ప్రెస్ క్లబ్ కార్యాలయంలో గురువారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ గత మూడు నాలుగు రోజుల నుండి తనపై సోషల్ మీడియా వేదికగా పార్టీ మారుతున్నట్లు వస్తున్న ఆరోపణలను తీవ్రంగా ఖండించారు. తాను ఈ నెలలో జరగబోయే సెస్ ఎన్నికల్లో మండల డైరెక్టర్‌గా పోటీచేస్తానని, ఆ పోటీని అడ్డుకునేందుకు కొంతమంది కోవర్టులు పనిగట్టుకొని నాపై తప్పుడు ప్రచారం చేసి నా పరువుకు, రాజకీయ భవిష్యత్తుకు నష్టం చేయాలని కుట్ర చేస్తున్నారని ఆరోపించారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు తప్పుడు వార్తలను నమ్మవద్దని తెలిపారు. తెలంగాణ రాష్ట్రం ఇచ్చిన కాంగ్రెస్ పార్టీలో ఉన్నందుకు ఒక కార్యకర్తగా గర్వపడుతున్నానని స్పష్టం చేశారు. పార్టీ మారే అవసరం లేదని తెలిపారు. ప్రజా సమస్యలపై, ప్రజల సంక్షేమం కోసం మన ప్రాంత అభివృద్ధి కోసం పోరాటం కొనసాగిస్తానని పేర్కొన్నారు. మండల కేంద్రంలోని స్థానిక ఫ్రెండ్స్ క్లబ్ వద్ద ఏర్పాటు చేసిన ఓపెన్ జిమ్ ప్రారంభోత్సవం సందర్భంగా ఒక క్లబ్ సభ్యుడిగా, జిల్లా యువజన సంఘాల అధ్యక్షుడిగా హాజరైన సందర్భంలో తెలంగాణ ఉద్యమ సహచరుడితో మర్యాదపూర్వకంగా మాట్లాడితే ఆ సమయంలో కొంతమంది ఫోటోలు తీసి నా రాజకీయ భవిష్యత్తుతో ఆటలు ఆడుతున్నారని మండిపడ్డారు. సోషల్ మీడియా వేదికగా తప్పుడు వార్తలు రాసిన వారిపై చట్టపరమైన చర్యలకు న్యాయస్థానంకు వెళ్తానని, భవిష్యత్తులో ఇలాంటి తప్పుడు వార్తలు, కథనాలు రాస్తే చూస్తూ ఊరుకోమని హెచ్చరించారు. ఈ సమావేశంలో జిల్లా ప్రధాన కార్యదర్శి లింగాల భూపతి, పట్టణ అధ్యక్షులు నేరెల్ల నరసింగంగౌడ్, మండల కిసాన్ సెల్ అధ్యక్షులు పొన్నాల పర్శరాం, మండల ఉపాధ్యక్షులు శ్రీకాంత్‌గౌడ్, నాయకులు ముక్క శ్రీనివాస్, ఎండీ మోసిన్, వేల్పుల సాయి ప్రసాద్, ఆరెపల్లి బాలు తదితరులు పాల్గొన్నారు.



# అసంపూర్తి పనులను వెంటనే పూర్తి చేయాలి

## - కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి ఆది

చందుర్తి, ప్రభాతవార్త :

చందుర్తి మండలంలో అసంపూర్తి పనులను వెంటనే పూర్తి చ ఏయాలని వేములవాడ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి ఆది శ్రీనివాస్ అన్నారు. కాంగ్రెస్ పార్టీ నేతృత్వంలో మండల కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి గురువారం తహసీల్దార్ మజీద్‌కు వినతిపత్రాన్ని సమర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలోని అసంపూర్తిగా ఉన్న పలు అభివృద్ధి పనులను పూర్తి చేయాలని డిమాండ్ చేశారు. గత పదిసంవత్సరాల క్రితం ప్రారంభమైన పనులు నేటికి పనులు పూర్తికాకుండా అసంపూర్తిగా ఉన్నటువంటి మహిళా స్త్రీ శక్తి భవనాన్ని సందర్శించారు. భవనం పనులు పూర్తి చేయకుండా కిటికీలు బిగించకుండా వరండాలోని ఇప్పటికే ఫ్లోరింగ్ పూర్తిగా హెచ్చులు ఊడిపోవడం గమనిస్తే ఈ పాలకులకు పనులపై ఎంత అవగాహన ఉందో అర్థమవుతుందన్నారు. మండలంలోని వివిధ గ్రామాల అనుసంధాన రోడ్లకు సంబంధించిన కల్వర్టులు లెవెల్ ఉన్నటువంటి బ్రిడ్జిలను హై లెవెల్ బ్రిడ్జిలుగా మార్చాలని కోరుతూ గత రెండు సంవత్సరాలుగా అతిగా కురుస్తున్న వర్షాల కారణంగా తెగిపోయిన కల్వర్టులను పునర్నిర్మాణం చేయాలనికోరారు. ఒక ఊరికి ఒక ఊరికి వెళ్లడానికి ఇబ్బందిగా ఉన్న నేపథ్యంలో స్కూల్‌కి వెళ్లే పిల్లలు, హాస్పిటల్‌కు వెళ్లే ప్రజలకు చాలా ఇబ ్బందిగా ఉందని, వెంటనే లోలెవెల్‌లో ఉన్న బ్రిడ్జిలను హై లెవెల్ బ్రిడ్జిలుగా నిర్మించాలని కోరారు. అలాగే చందుర్తి నుండి మోత్కురావుపేట వరకు అటవీ ప్రాంతంలోని రోడ్డును పూర్తి చేయాలని డిమాండ్ చేస్తూ వినతిపత్రాన్ని అందజేశారు. ఆనాడు మహిళా తల్లుల పరిస్థితులను గమనించిన కాంగ్రెస్ ప్రభుత్వం మహిళలకు వడ్డీలేని రుణాలు ఇచ్చి మహిళలను మహిళా సంఘాలను బలోపేతం చేసిన సందర్భం ఉండేదని, ఆడపిల్ల పుట్టగానే ఆమెకు తక్షణం 3 వేల రూపాయలు జమ చేసేది ఆ తర్వాత పెళ్లి చేసే వయసు వరకి రెండు లక్షల రూపాయలు ఇచ్చే కార్యక్రమం ఉండేదని, ఇప్పుడు మూడు స్కీములు కూడా అమలు చేయకుండా తెలంగాణ ప్రభుత్వ మొండి వైఖరికి అవలంభిస్తుందన్నారు. ఎక్కడ సమస్య ఉన్న కాంగ్రెస్ పార్టీ ప్రజల పక్షాన నిలబడి ప్రశ్నించడానికి ప్రభుత్వం దృష్టికి తీసుకుపోవడానికి ముందుంటుందన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసి నాగం కుమార్, మండల అధ్యక్షులు చింతపంటి రామస్వామి, ఎంపిటిసిలు మ్యాకల గణేష , పులి రేణుక సత్యం, వేల్పుల వనజ దేవస్వామి, సర్పంచ్ నేతికుంట జలపతి, నాయకులు గొట్టె ప్రభాకర్, బొజ్జ మల్లేశం, బానాల రవీందర్‌రెడ్డి, ధర్మపురి శ్రీనివాస్, రామచంద్రారెడ్డి, నాగం శ్రీనివాస్, చిలుక భూమేష్, పోతరాజు రవి, దారం చంద్రం, హన్మంతరెడ్డి, దొంగరి భూమయ్య, రాజయ్య, చంటి ప్రసాద్, చంటి ఏసుదాసు, ప్రసాద్, పెంట శ్రీకాంత్, గుంటుక అనిల్, చిరం నరేష్ తదితరులు పాల్గొన్నారు.



# విద్య, వైద్యం ఉచితంగా పేదలకు అందినప్పుడే అభివృద్ధి

## - ఎమ్మెల్యే చెన్నమనేని

చందుర్తి, ప్రభాతవార్త :

విద్య, వైద్యం ఉచితంగా పేదలకు అందినప్పుడే నిజమైన అభివృద్ధి సాధించినట్లవుతుందని వేములవాడ ఎమ్మెల్యే చెన్నమనేని రమేష్‌బాబు అన్నారు. చందుర్తి మండలం లింగంపేట గ్రామంలో రంగినేని ట్రస్టు, చార్వా క ట్రస్టు ఆధ్వర్యంలో ఎల్వి ప్రసాద్ కంటి ఆసుపత్రి ఆధ్వర్యంలో నిర్వహి ంచిన ఉచిత వైద్య శిబిరాన్ని గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే చెన్నమనేని రమేష్‌బాబు మాట్లాడుతూ ఉచిత వైద్యం అనేది తెలంగాణ రాష్ట్రంలో ప్రతిఒక్కరికి అందేందుకు ముఖ్యమంత్రి కేసీఆర్ పెద్ద ఎత్తున నిధులు వైద్యానికి కేటాయిస్తున్నారన్నారు. అలాగే విద్యకు అధిక ప్రాధాన్యత ఇస్తున్నారన్నారు. వేములవాడ నియోజకవర్గంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, పల్లె దవాఖానాలు అందుబాటులోకి రాబోతున్నాయని తెలిపారు. వేములవాడ పట్టణంలో 100 పడకల ఆసుపత్రి చాలా అద్భుతంగా పనిచేస్తోందని సిరిసిల్ల, కరీంనగర్‌తో పాటు ఇతర ప్రాంతాల నుండి కూడా వచ్చి వైద్యం చేయించుకుంటున్నారని తెలిపారు. చందుర్తిలో 30 పడకల ఆసుపత్రి కొరకు నిధులు మంజూరు అయ్యాయని త్వరలో వైద్య సేవలు అందుబాటులోకి రానున్నాయని తెలిపారు. ఉచిత కంటి వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేసిన రంగినేని ట్రస్టు, చార్వాక ట్రస్టు, ఎల్వి ప్రసాద్ ఆసు పత్రికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో చందుర్తి ఎంపిపి బైరగోని లావణ్య, మార్కెట్ కమిటీ చైర్మన్ ఏనుగుల శ్రీనివాస్, సింగిల్విండో చైర్మన్ తిప్పని శ్రీనివాస్, కెడిసిసి చైర్మన్ జలగం కిషన్‌రావు, లింగంపేట సర్పంచ్ దప్పుల లక్ష్మి, చార్వాక ఫౌండేషన్ చైర్మన్ దప్పుల అశోక్, ఎల్వి ప్రసాద్, వైద్య సిబ్బంది అన్వేష్, రంగినేని ట్రస్టు ప్రతినిధి మోహన్‌రావు, వివిధ గ్రామాల సర్పంచులు, ఎంపిటిసిలు, చార్వాక వృద్దుల సంఘం సభ్యులు పాల్గొన్నారు.



# గోశాలకు కోడెల అప్పగింత

వేములవాడ, ప్రభాతవార్త :

వేములవాడ శ్రీరాజరాజేశ్వరస్వామివారి దేవస్థానం తిప్పాపూర్ గోశాల నుండి వరంగల్ జిల్లా వర్దన్నపేట మండల కేంద్రానికి చెందిన భారత్ గోశాల వెల్ఫేర్ సొసైటీకి 40 కోడెలను గురువారం అప్పగించారు. ఈ కార్యక్రమంలో ఏఈవో బ్రహ్మన్నగారి శ్రీనివాస్, సూపరిండెంట్ గుండి నరసింహమూర్తి, సీనియర్ అసిస్టెంట్ వి. శ్యామ్, రికార్డు అసిస్టెంట్ జి. శంకర్ పాల్గొన్నారు.



# వృద్ధులకు అండగా టిఆర్ఎస్‌వి రాష్ట్ర నాయకులు జక్కుల నాగరాజు

## - సీనియర్ సిటిజన్స్‌కి స్వెట్టర్ల పంపిణీ

తంగళపల్లి, ప్రభాతవార్త :

తంగళపల్లి మండలంలోని చీర్లవంచ గ్రామానికి చెందిన సీనియర్ సిటిజన్స్‌కి టిఆర్ఎస్‌వి రాష్ట్ర నాయకులు జక్కుల నాగరాజు అండగా



నిలుస్తున్నారు. ఈ మేరకు గ్రామానికి చెందిన సుమారు 110 మంది వృద్ధులకు గురువారం స్వెట్టర్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా టిఆర్ఎస్‌వి రాష్ట్ర నాయకులు జక్కుల నాగరాజు యాదవ్ మాట్లాడుతూ సంవత్సరం క్రితం సీనియర్ సిటిజన్ వృద్దుల ఫోరాన్ని గ్రామంలో ఏర్పాటు చేయడం జరిగిందని పేర్కొన్నారు. అప్పటి నుండి వృద్దుల కోసం అనేక సేవా కార్యక్రమాలు చేపట్టడం జరిగిందని తెలిపారు. వర్షాకాలం సందర్భంగా ప్రతిఒక్క సభ్యుడికి గొడుగును పంపిణీ చేయడం జరిగిందని, సీనియర్ సిటిజన్స్ కోసం హెల్త్ క్యాంపులు, వీల్ చైర్స్, దుస్తులు, గొడుగులు గతంలో అందజేశామన్నారు. వృద్దులకు సేవ చేయడం అదృష్టంగా భావిస్తున్నానని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ జక్కుల రవీందర్, టిఆర్ఎస్‌వి రాష్ట్ర నాయకులు జక్కుల నాగరాజు, ఉపసర్పంచ్ కోగిలంచ బ్రహ్మం, వార్డు సభ్యులు నాయిని కమలాకర్‌రావు, అంజయ్య, గంగు బాలకృష్ణ, రాజిరెడ్డి, బాబు, నాయకులు మొగిలి లోకేష్, మధు, బాబు, లక్ష్మయ్య, రాములు, రమేష్, సీనియర్ సిటిజన్ మహిళా అధ్యక్షురాలు సరస్వతి, సీనియర్ సిటిజన్ అధ్యక్షుడు ఏనుగుల వెంకటి, ఉన్నారు.

# తీసుకున్న రుణాలను సకాలంలో చెల్లించాలి

ధర్మపురి, ప్రభాతవార్త :

రైతులు సహకార సంఘం ద్వారా తక్కువ వడ్డీతో తీసుకున్న రుణాలను సకాలంలో చెల్లించాలని డిసిఎంఎస్ చైర్మన్ ఎల్లాల శ్రీకాంత్‌రెడ్డి అన్నారు.



ధర్మపురి ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో రైతులకు పైప్‌లైన్, బావితవ్వకం, ఇతర అవసరాల కోసం రూ.5 లక్షల 60 వేల రుణాలకు సంబంధించి చెక్కులను గురువారం ఆయన పంపిణీ చేశారు. అలాగే వేసవికాలం పంటకోసం విత్తనపు వడ్లను సైతం రైతులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా శ్రీకాంత్‌రెడ్డి మాట్లాడుతూ రైతులు తక్కువ వడ్డీకి వచ్చిన రుణాలను సద్వినియోగించుకోవాలని, సహకార సంఘంలో విత్తనపు వడ్లు అందుబాటులో ఉన్నాయని, సబ్సిడీపై 25 కిలోల బస్తాకు రూ.883 చెల్లించి వాటిని తీసుకోవాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సహకార సంఘం ఉపాధ్యక్షుడు షేర్ల రాజేశం, డైరెక్టర్ ఎల్లాగౌడ్, సహకార సంఘం సీఈవో అయ్యోరి రాజేష్, తదితరులు పాల్గొన్నారు.

# బాధిత కుటుంబానికి చేయూత

ఎల్లారెడ్డిపేట, ప్రభాతవార్త :

ఎల్లారెడ్డిపేట మండలం దూమాల గ్రామానికి చెందిన సల్వాల రజిత గత కొన్ని సంవత్సరాలుగా క్యాన్సర్ వ్యాధితో బాధపడుతూ వారం రోజుల క్రితం మరణించింది. వారి కుటుంబానికి తెలంగాణ రజక సంఘాల కన్వీనర్ లోకుర్తి బాలమల్లయ్య, తమవంతు సాయంగా 5 వేల రూపాయలు అందించారు. ప్రభుత్వం తరపున వారి కుటుంబాన్ని ఆదుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో దూమాల గ్రామ సర్పంచ్ భర్త శ్రీనివాస్, ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు కానాపురం లక్ష్మణ్, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్సీ పదవి నుండి కవితను భర్తరఫ్ చేయాలి

### -- టిఆర్ఎస్ దిష్టిబొమ్మను దహనం చేసిన బిజెపి కార్యకర్తలు

**తిమ్మాపూర్, ప్రభాత వార్త:**

ఢిల్లీ లిక్కర్ స్కాం ఈడీ రిపోర్ట్‌లో ఎమ్మెల్సీ కవిత పేరు వెల్లడి కావడంపై ఆమెను ఎమ్మెల్సీ పదవి నుండి భర్తరఫ్ చేయాలని కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండల బిజెపి అధ్యక్షులు సుగుర్తి జగదీశ్వరాచారి డిమాండ్ చేశారు. లిక్కర్ స్కాంలో ఎమ్మెల్సీ కవిత పేరు రావడంతో మండల బిజెవైఎం ఆధ్వర్యంలో గురువారం తిమ్మాపూర్ మండల కేంద్రం రాజీవ్ రహదారిపై టిఆర్ఎస్ దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిధిగా పాల్గొన్న అధ్యక్షులు మాట్లాడుతూ... అవినీతి, అక్రమాలకు పాల్పడితే తన కుటుంబ సభ్యులైన జైలుపాలు కావాల్సిందేనని నిండు అసెంబ్లీలో మాట్లాడిన సిఎం కేసీఆర్ కవితపై ఏం చర్యలు తీసుకుంటారో చెప్పాలని డిమాండ్ చేశారు. టిఆర్ఎస్ ప్రభుత్వంలోని మంత్రులంతా ప్రభుత్వం సొమ్మును దోచుకుతింటున్నారని ఆరోపించారు. మంత్రులు గంగుల కమలాకర్, మల్లారెడ్డి ఇండ్లలో ఈడి సోదాలు నిర్వహిస్తున్న విషయంపై కేసీఆర్ ఎందుకు స్పందించడం లేదని ప్రశ్నించారు. కల్వకుంట్ల కుటుంబం కు చిత్తశుద్ధి ఉంటే కవితను వెంటనే ఎమ్మెల్సీ పదవి ఉండి తొలగించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి కిన్నెర అనిల్, కిసాన్ మోర్చా జిల్లా కార్యదర్శి బోనాల మోహన్, అధికార ప్రతినిధి వేల్పుల రవీందర్ యాదవ్, మండల ఉపాధ్యక్షులు పబ్బ తిరుపతి, బిజెవైఎం అధ్యక్షులు గడ్డం అరుణ్, జిల్లా ఈసీ మెంబర్ బండి సాగర్, ప్రధాన కార్యదర్శులు బొడ్డు అశోక్, రేగుల శ్రీనివాస్, ఓబిసిమోర్చా అధ్యక్షులు దుర్సెట్టి రమేష్, అన్నాడి రమణరెడ్డి, ఉపాధ్యక్షులు గంకిడి కార్తీక్ రెడ్డి, బొడ్డు శ్రీనివాస్, సుద్దాల అశోక్, దుర్సెట్టి అజయ్, కూన సంపత్, కూన రాకేష్, బోళ్ళ శంకర్, గంగు రాజమల్లు తదితరులు పాల్గొన్నారు.



# జమ్మికుంటలో ఘనంగా పోలీస్ కిష్టయ్య 13వ వర్ధంతి వేడుకలు

### -- అమరవీరుల ప్రాణ త్యాగాల ఫలితమే తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం

### -- మున్సిపల్ చైర్మన్ తక్కళ్ళపల్లి రాజేశ్వర్ రావు

**జమ్మికుంట, ప్రభాత వార్త:**

ప్రత్యేక రాష్ట్ర ఏర్పాటు కోసం అనేక మంది అమరవీరుల ప్రాణ త్యాగమే ప్రత్యేక రాష్ట్ర ఏర్పాటుకు పునాదులకు నాంది పలికిందని మున్సిపల్ చైర్మన్ తక్కళ్ళపల్లి రాజేశ్వర్ రావు అన్నారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు కోసం కరీంనగర్‌లో కేసీఆర్ అమరణనిరహార దీక్షకు బయలుదేరగా కేసీఆర్‌ని నిరాహార దీక్షకు వెళ్లకుండా పోలీసులు అరెస్టు చేయగా పోలీస్ విధులు నిర్వహిస్తున్న కానిస్టేబుల్ కిష్టయ్య టవర్ పైకి ఎక్కి తన సర్వీస్ రివాల్వర్‌తో కాల్చుకుని తెలంగాణ కోసం అమరుడైన కిష్టయ్య 13వ వర్ధంతి వేడుకలను మున్సిపల్ చైర్మన్ తక్కళ్ళపల్లి రాజేశ్వర్ రావు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. అమరవీరుల స్థూపం వద్ద కిష్టయ్య చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ తక్కళ్ళపల్లి రాజేశ్వర్ రావు మాట్లాడుతూ... నాడు అమరవీరుల త్యాగం నేటి తెలంగాణ అని అమరుల త్యాగం చిరస్మరణీయమని కొనియాడారు. ఈ కార్యక్రమంలో కేడిసిసి వైస్ చైర్మన్ పింగళి రమేష్, వైస్ చైర్మన్ దేశిని స్వప్న కోటి, స్థానిక కౌన్సిలర్ కుతాడి రాజయ్య, కౌన్సిలర్లు ముదిరాజ్ సంఘం అధ్యక్షులు బోళ్ళ సుధాకర్, కౌన్సిలర్లు ముదిరాజ్ సంఘం అధ్యక్షులు బోళ్ళ సుధాకర్, ఉమ్మడి జమ్మికుంట మండల ముదిరాజ్ సర్పంచులు, ఎంపిటిసిలు, ముదిరాజ్ సంఘం నాయకులు, యువకులు తదితరులు పాల్గొన్నారు.



# దాతలను సన్మానించి అభినందించిన మున్సిపల్ చైర్మన్

**జమ్మికుంట రూరల్, ప్రభాత వార్త:**

స్వచ్ఛ్ సర్వేక్షన్‌లో భాగంగా జమ్మికుంట మున్సిపల్ పరిధిలో పేద ప్రజలు బస్టాండ్ రైల్వేస్టేషన్ పరిసరాల్లో అడుక్కునే నిరుపేదలకు భోజనం, దుప్పట్లు పంపిణీ చేసిన దాతలను మున్సిపల్ చైర్మన్ తక్కళ్ళపల్లి రాజేశ్వర్ రావు శాలువాలతో సన్మానించి అభినందించారు. పారిశుద్ధ్య కార్మికులకు దుప్పట్లు పంపిణీ చేసి నేటి సమాజంలో తమ స్వార్థం కోసం కాకుండా పేదల ఆకలి తెలుసుకుని వారికి సమాయానికి అన్నం పెట్టినటువంటి దాతలను గురువారం మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ చైర్మన్ తక్కళ్ళపల్లి రాజేశ్వర్ రావు ఆధ్వర్యంలో దాతలు రాసమల్ల శేఖర్, డాక్టర్ సత్యం సావిత్రి దంపతులు, చంద విశ్వనాథం పారిజాతం దంపతులు, పురం వైకుంఠం, మురికి కొండయ్యలను సన్మానించారు. ఈ కార్యక్రమంలో కమీషనర్ సమ్మయ్య, కౌన్సిలర్లు, మేనేజర్ భూపాల్ రెడ్డి, డిఈ ప్రభాకర్, శానిటేషన్ ఇన్స్పెక్టర్ బోళ్ళ సదానందం, ఇన్విరాన్మెంటల్ ఇంజనీర్ శ్రీకాంత్, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# ఎయిడ్స్ పై అవగాహన ర్యాలీ

**జమ్మికుంట రూరల్, ప్రభాత వార్త:**

ప్రపంచ ఎయిడ్స్ వ్యాధీ దినోత్సవాన్ని పురస్కరించుకుని ప్రభుత్వ డిగ్రీ కళాశాల జమ్మికుంట ఎన్ఎస్ఎస్, ఎన్‌సిసి విద్యార్థుల ఆధ్వర్యంలో ఎయిడ్స్ వ్యాధీపై అవగాహన ర్యాలీని నిర్వహించారు. ఎయిడ్స్ వ్యాధీకి మందు లేదని, నివారణ ఒక్కటే మార్గమని, ఎయిడ్స్ వ్యాధీ వద్దు... ప్రాణమే ముద్దు అని విద్యార్థులు ప్లకార్డ్స్ ప్రదర్శిస్తూ జమ్మికుంట పట్టణ ప్రాంతాల్లో అవగాహన ర్యాలీ నిర్వహించారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఆర్. నాగేందర్ రెడ్డి మాట్లాడుతూ... ప్రపంచ వ్యాప్తగా ఎయిడ్స్ వ్యాధీ కొంత తగ్గినప్పటికి ఇంకా అక్కడక్కడా కేసులు నమోదు అవుతున్నాయని, శాస్త్రవేత్తలు అనేక పరిశోధనలు చేస్తున్నప్పటికి ఇప్పటికి సరైన మందు కనిపెట్టలేకపోయారని, అందువలన ప్రజలు ఈ వ్యాధీ పట్ల అవగాహన పెంచుకుని అప్రమత్తంగా ఉండాలని అన్నారు. ఎన్ఎస్ఎస్ కో ఆర్డినేటర్ డాక్టర్ బి. సువర్ణ మాట్లాడుతూ... ఇది అంటువ్యాధీ కాదని అంటించుకునే వ్యాధని, ఎయిడ్స్ వ్యాధీపై అపోహాలు తొలగించుకుని అవగాహన పెంచుకోవాలని అన్నారు. డాక్టర్ టి. శ్రీలత మాట్లాడుతూ... ఈ వ్యాధీ పట్ల విద్యార్థులు చదువురాని వారికి గ్రామాల్లో అవగాహన కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ డి. రాజశేఖర్, ఎన్‌సిసి కేర్ టేకర్ ఆర్. ఈశ్వరయ్య, స్టాఫ్ సెక్రటరీ ఎం. రామ్‌మోహన్ రావు, అధ్యాపకులు బి. మహేందర్ రావు, డాక్టర్ ఎంబడి రవి, సుష్మ, సాయి, టిఎస్ కేసి మెంబర్స్ ఆర్. శ్రీకాంత్, ఎన్ఎస్ఎస్, ఎన్‌సిసి వాలంటీర్స్, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.




# పురుగుల మందు తాగి వ్యక్తి మృతి

**వీణవంక, ప్రభాత వార్త:**

వీణవంక మండలం బొంతుపల్లి గ్రామానికి చెందిన నల్లగోని శ్రావణ్ కుమార్ (32) అనే వ్యక్తి భార్య, తన కుటుంబ సభ్యులు మనోవేదనకు గురై పురుగుల మందు తాగి చనిపోయాడు అని ఎస్ఐ శేఖర్ రెడ్డి తెలిపారు. వివరాల ప్రకారం.... గత నెల 25న రాత్రి 10 గంటలకు తన ఇంట్లో ఉన్న గడ్డి మందు తాగగా వెంటనే జమ్మికుంట ఆసుపత్రికి తరలించగా, చికిత్స పొందుతూ బుధవారం రాత్రి మరణించాడని, తన కొడుకు చావుకు కారణమైన వ్యక్తులపై చర్య తీసుకోవాలని మృతుడి తండ్రి నల్లగొండ అయోధ్య దరఖాస్తు ఇవ్వగా కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

# నేడు జమ్మికుంటలో పురుషుల కుటుంబ నియంత్రణ చికిత్స శిబిరాన్ని విజయవంతం చేయాలి

**జమ్మికుంట, ప్రభాత వార్త:**

తెలంగాణ ప్రభుత్వం వైద్య, ఆరోగ్యశాఖ తలపెట్టిన కుటుంబ నియంత్రణ శస్త్ర చికిత్సల పక్షత్సవాలలో భాగంగా జమ్మికుంట ప్రాంతీయ ఆసుపత్రి నందు శుక్రవారం (నేడు) తలపెట్టిన పురుషుల కుటుంబ నియంత్రణ శస్త్ర చికిత్సలను విజయవంతం చేయాలని డిప్యూటి డిఎంహెచ్ఓ డాక్టర్ చందు, జిల్లా హెల్త్ ఎడ్యుకేటర్ పంజాల ప్రతాప్ ఒక ప్రకటనలో తెలిపారు. డిఎంహెచ్ఓ డాక్టర్ జువేరియా ఆదేశాల మేరకు డిప్యూటి డిఎంహెచ్ఓ హుజురాబాద్ ఆధ్వర్యంలో శుక్రవారం ఉదయం 9 గంటల నుండి జమ్మికుంట ప్రాంతీయ ఆసుపత్రి నందు పురుషుల కొరకు కుటుంబ నియంత్రణ శస్త్ర చికిత్సలు (ఎన్ఎస్‌వి) శిబిరాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. ఈ శిబిరానికి వైద్య ఆరోగ్యశాఖ సిబ్బంది అర్హులైన పురుషులను తరలించి శిబిరాన్ని విజయవంతం చేయాలని డిప్యూటి డిఎంహెచ్ఓ డాక్టర్ చందు, డిస్ట్రిక్ట్ హెల్త్ ఎడిటర్ పంజాల ప్రతాప్ కోరారు.

# నిలకడగా కొనసాగుతున్న పత్తి ధరలు

### -- గరిష్ట పత్తి ధర రూ. 8700

**జమ్మికుంట, ప్రభాత వార్త:**

ఈ సీజన్ ప్రారంభం నుండి పత్తి ధరలు ఆశాజనకంగా ఉండి రైతులకు



ఆనందం కలిగించాయి. పత్తి ధరలు ఇంకా పెరుగుతాయని రైతులు ఆశించగా కొద్దిపాటి తేడాతో పత్తి ధరలు నిలకడగానే కొనసాగుతున్నాయి. గురువారం జమ్మికుంట మార్కెట్‌లో పత్తి గరిష్ట ధర రూ. 8700 పలికింది. గురువారం మార్కెట్ యార్డుకు 89 వాహనాల్లో రైతులు 816 క్వింటాళ్ళ విడి పత్తిని, 23 మంది రైతులు 39 క్వింటాళ్ళ గోన సంచుల్లో పత్తిని విక్రయానికి తీసుకువచ్చారు. పత్తి వ్యాపారులు బహిరంగ వేలం ద్వారా గరిష్ట ధర 8700, కనిష్ట ధర రూ. 6500 చెల్లించి పత్తిని కొనుగోలు చేశారు. రైతులు నాణ్యమైన పత్తిని మార్కెట్‌కు తీసుకువచ్చే అధిక ధరలు పొందాలని మార్కెట్ కార్యదర్శి రెడ్డి నాయక్ సూచించారు.

# ఘనంగా పోలీస్ కృష్ణయ్య వర్ధంతి వేడుకలు

**శంకరపట్నం, ప్రభాత వార్త:**

శంకరపట్నం మండల కేంద్రంలో అంబేద్కర్ చౌరస్తా వద్ద పోలీస్ కృష్ణయ్య ముదిరాజ్ 13వ వర్ధంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా మానకొండూరు శాసనసభ్యులు తెలంగాణ రాష్ట్ర సాంస్కృతిక రథసారధి డాక్టర్ రసమయి బాలకిషన్, సుడా చైర్మన్ టిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు జీవి రామకృష్ణ రావు, మండల ముదిరాజ్ మహాసభ అధ్యక్షులు కీసర సంపత్, జిల్లా మహిళా కార్యదర్శి పల్లె స్వరూప, యువత అధ్యక్షులు గుల్ల రాజు, జిల్లా ప్రధాన కార్యదర్శి భూమా సంపత్, యువత పిఆర్ఓ రెడ్డి సురేష్, గౌరవ అధ్యక్షులు పోలవేణి బిక్షపతి, మండల పరిధిలోని అన్ని గ్రామాల ముదిరాజ్ మిత్రులు, అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ఈ సందర్భంగా పలువురు వక్తలు మాట్లాడుతూ... నాడు అమరవీరుల త్యాగం నేటి తెలంగాణ అని అమరుల త్యాగం చిరస్మరణీయమని అమరవీరులను కొనియాడారు.



## ప్రభుత్వ పథకాలు సద్వినియోగం చేసుకోవాలి

**- ఎమ్మెల్యే జోగురామన్న**

ఆదిలాబాద్, ప్రభాతవార్త:



వాతావరణ మార్పుల నేపథ్యంలో రైతులు పండించిన పంటలను నష్టపోకుండా మార్కెట్ స్టోరేజ్ గిడ్డంగులలో నిల్వ ఉంచుకొని మంచి ధరలను పొందవచ్చని మార్కెట్ యార్డులో రైతులకు చెదోడు వదుగా ఉండే రైతు బంధు పథకాన్ని ప్రతి ఒక్కరూ వినియోగించుకోవాలని ఎమ్మెల్యే జోగురామన్న కోరారు. ఆదిలాబాద్ మార్కెట్ యార్డులో ఏర్పాటు చేసిన రైతుబంధు చెక్కుల కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని ఆరుగురు అర్హతగల రైతులకు 8లక్షల 25వేల761 రూపాయల విలువగల చెక్కులను రైతులకు అందజేశారు. అనంతరం ఎమ్మెల్యే జోగురామన్న మాట్లాడుతూ ప్రభుత్వ పథకాలపై ప్రతి ఒక్కరూ అవగాహన పెంచుకుంటూ సత్ఫలితాలను పొందాలన్నారు. ఈకార్యక్రమంలో ఎంపీపీ మార్శెట్టి గోవర్ధన్, రైతు సంఘం నాయకులు గోవర్ధన్ యాదవ్, బండి దత్తాత్రి, అధికారులు ఏఎండీ శ్రీనివాస్, సెక్రటరీ వెంకన్న, కె. రాజేశ్వర్, శ్రీకాంత్‌రెడ్డి, దేవన్న పాల్గొన్నారు.

## అయ్యప్ప స్వామిని దర్శించుకన్న మాజీ ఎంపీ నగేష్

ఆదిలాబాద్, ప్రభాతవార్త:



తలమడుగు మండలంలోని సుంకిడి గ్రామంలో అయ్యప్ప స్వామి ఆలయంలో అరట్టు పూజ కార్యక్రమంలో మాజీ ఎంపీ నగేష్ పాల్గొని అయ్యప్పస్వామిని గురువారం దర్శించుకున్నారు. అనంతరం అతిథులను ఆలయ కమిటీ శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఆధ్యాత్మిక మార్గంలో ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ గెల్ల మహేందర్, చంద్రకాంత్, మాజీ జడ్పీటీసీ జె. ప్రభాకర్, బొండ్ల వెంకటస్వామి, ఆలయ కమిటీ అధ్యక్షులు తిరుపతి, వెంకట్‌రెడ్డి ఉన్నారు.

## క్షేత్రస్థాయిలో జిల్లాలో అక్రమ లే అవుట్లను గుర్తించి చర్యలు తీసుకోవాలి

**- జిల్లా పాలనాధికారి ముషారఫ్ ఫారూకీ**

నిర్మల్ జిల్లా ప్రతినిధి, ప్రభాతవార్త :



క్షేత్రస్థాయిలో జిల్లాలో అక్రమ లే అవుట్లను గుర్తించి తగు చర్యలు చేపట్టాలని జిల్లా పాలనాధికారి ముషారఫ్ ఫారూఖీ తహసిల్దార్‌లను ఆదేశించారు. గురువారం జిల్లా పాలనాధికారఇ సమావేశ మందిరంలో ఆర్డీవోలు, తహసిల్దార్‌లు, మున్సిపల్ కమీషనర్‌లతో ఏర్పాటుచేసిన సమీక్షా సమావేశంలో జిల్లా పాలనాధికారి మాట్లాడుతూ ప్రభుత్వ భూములలో లే అవుట్‌లను తక్షణమే తొలగించి బోర్డులు ఏర్పాటు చేయాలని ఇలాంటివి జిల్లాలో, మండలాల్లో ఎన్ని ఉన్నాయో గుర్తించాలని, నామ్స్ ప్రకారంగా ఉన్నాయా లేవా పరిశీలించి త్వరితగతిన నివేదిక సమర్పించాలని గత సమావేశంలో అధికారులను ఆదేశించడం జరిగిందని, ఇప్పటి వరకు ఎన్ని గుర్తించారని తహసిల్దార్‌లను అడిగి తెలుసుకున్నారు. అధికారులు నిర్లక్ష్యం వహిస్తే తగు చర్యలు తీసుకోవడం జరుగుతుందని పేర్కొన్నారు.

## బోథ్ ఎమ్మెల్యేకు వినతి పత్రం అందజేత

నేరడిగొండ, ప్రభాతవార్త:



లబానా (క్రైతి లంబాడ)లను ఎస్టీ జాబితాలో కలపాలని బోథ్ ఎమ్మెల్యే రాథోడ్ బాపురావును క్యాంపు కార్యాలయంలో ఆ సమాజ్ నాయకులు కలిసి వినతి పత్రం అందజేశారు. ఈసందర్భంగా లబానా (క్రైతి లంబాడ) రాష్ట్ర అధ్యక్షుడు తాన్‌సింగ్ మాట్లాడుతూ గత అసెంబ్లీలో చేసిన తీర్మానం ప్రకారం వచ్చే అసెంబ్లీ సమావేశాల్లో తమను ఎస్టీ జాబితాలో కలిపే విధంగా చర్యలు తీసుకోవాలని, లేనిపక్షంలో పెద్ద ఎత్తున ఉద్యమాలు చేస్తామన్నారు. ఈకార్యక్రమంలో లబానా సమాజ ఆదిలాబాద్ జిల్లా అధ్యక్షుడు కైలాస్‌సింగ్, సమాజ నాయకులు నారాయణసింగ్, అడ్వకేట్ మోహన్‌సింగ్, అమర్‌సింగ్, సూరజ్‌సింగ్, బద్దుసింగ్, సర్పంచ్ శ్రీనివాస్, నవీన్‌కుమార్, కేవల్‌సింగ్, జగన్‌సింగ్, సంతోష్‌సింగ్ పాల్గొన్నారు.

## ప్రజా సంగ్రామ యాత్రలో పాయల శంకర్

ఆదిలాబాద్, ప్రభాతవార్త:



బీజేపీ రాష్ట్ర రథసారథి బండి సంజయ్ 5వ విడత ప్రజా సంగ్రామ యాత్ర గురువారం నిర్మల్ జిల్లాలో కొనసాగింది. ఈ యాత్రలో ఆదిలాబాద్ జిల్లా అధ్యక్షులు పాయల శంకర్ పాల్గొన్నారు. లింబా, కుంటాల, సేవాలాల్‌తండా, అమ్బకంటి గ్రామాల మీదుగా 11కిలో మీటర్లు కొనసాగింది. ఈ యాత్రలో ఆదిలాబాద్ జిల్లాకు చెందిన నాయకులు ఆధినాత్, మయూర్ చంద్ర, రత్నాకర్‌రెడ్డి, ముకుంద్‌రావు, అజయ్, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## కూరగాయల సాగుపై రైతులకు అవగాహన

ముథోల్, ప్రభాతవార్త :



సమగ్ర సస్య రక్షణ చర్యలలో భాగంగా రైతులకు గురువారం వ్యవసాయ విస్తరణ అధికారి పవన్ రిలయన్స్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో తానూర్ మండలంలోని ఖర్బాలా గ్రామంలో పంటలను ఆశించే వైరస్‌లు, కీటకాలు పచ్చ దోమ, పెనుబంగా, దీపపు పురుగులను చేనులో వాటి ఉధృతిని తెలుసుకోవడానికి పచ్చ జిగురు అట్టల ఉపయోగాలను వివరించారు. రైతులు కూరగాయలు సాగు చేస్తున్నప్పుడు వీటిని ఉపయోగించడం వల్ల మిత్ర పురుగులు హాని కల్గికుండా పంటలో తక్కువ ఖర్చుతో సస్య రక్షణ చేయవచ్చని అన్నారు. ఈ కార్యక్రమంలో రిలయన్స్ ఫౌండేషన్ సభ్యులు గాయక్వాడ్ సాయినాథ్, సర్పంచన సాయినాథ్ పటేల్, రైతులు పాల్గొన్నారు.

## నేడు ముథోల్‌కు ఎమ్మెల్యే రాక

ముథోల్, ప్రభాతవార్త :

ముథోల్ నియోజకవర్గ కేంద్రానికి శుక్రవారం ఎమ్మెల్యే విఠల్‌రెడ్డి రానున్నట్లు తెరాస ముథోల్ మండల అధ్యక్షుడు అఫ్రోజ్ ఖాన్ గురువారం తెలిపారు. మండల కేంద్రంలోని పశుపతి నాథ్ ఆలయ ప్రాంగ ణంలో రూ.20 లక్షలతో నిర్మించనున్న నూతన ధాన్య మందిరం నిర్మాణానికి ఉదయం 11 గంటలకు భూమిపూజ చేయనున్నట్లు తెలిపారు. ప్రజా ప్రతినిధులు, నాయకులు, గ్రామస్థులు, కార్యకర్తలు పాల్గొనాలని కోరారు.

# ఆదిలాబాద్ వార్త

## ఈనెల9 నుంచి 41వ జాతీయ స్థాయి షూటింగ్ బాల్ పోటీలు

ఆదిలాబాద్, ప్రభాతవార్త:



41వ జాతీయ స్థాయి షూటింగ్ బాల్ పోటీలను ఈనెల 9 నుంచి 11వ తేదీ వరకు ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలో నిర్వహించనున్నట్లు ఎమ్మెల్యే జోగురామన్న తెలిపారు. ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో గురువారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో షూటింగ్ బాల్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు సాయిని రవికుమార్, డీఎస్పీ ఉమేందర్, కోశాధికారి హరిచరణ్ తదితరులతో కలిసి ఆయన పాల్గొన్నారు. పట్టణంలోని ఇందిరా ప్రియదర్శిని మైదానంలో షూటింగ్ బాల్ జాతీయ స్థాయి పోటీలు జరగనున్నాయని ఈ సందర్భంగా ఎమ్మెల్యే జోగురామన్న తెలిపారు. జిల్లాలో తొలిసారి జాతీయ స్థాయి పోటీలను నిర్వహించనున్నారని, ఇరువై రాష్ట్రాల నుంచి ఆరు వందల మంది క్రీడాకారులు, వంద మంది అధికారులు పోటీలకు హాజరు కానున్నారని తెలిపారు. షూటింగ్ బాల్ అసోసియేషన్ చైర్మన్‌గా తాను కన్వీనర్‌గా డీఎస్పీ ఉమేందర్, అధ్యక్షులుగా సాయిని రవికుమార్, జనరల్ సెక్రటరీగా సోమశేఖర్, కోశాధికారి హరిచరణ్‌లు వ్యవహరిస్తున్నారని వివరించారు. క్రీడాభిమానులు, యువజన సంఘాల సభ్యులు, ప్రజలు పోటీలకు సహకరించాలని కోరారు.

## అంగన్‌వాడీ టీచర్ల సమస్యలు వెంటనే పరిష్కరించాలి

ఆదిలాబాద్, ప్రభాతవార్త:



తెలంగాణ అంగన్‌వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ టీఆర్ఎస్‌కేవీ ఆధ్వర్యంలో గురువారం బోథ్ ఎమ్మెల్యే రాథోడ్ బాపురావు, ఆదిలాబాద్ ఎమ్మెల్యే జోగురామన్నలకు అంగన్‌వాడీ టీచర్స్, హెల్పర్స్‌లక రిటర్మెంట్ బెనిఫిట్స్ పెన్షన్ కల్పించాలని టీఆర్ఎస్‌వీ నాయకులు లింగాల చిన్నన్న ఎమ్మెల్యేలకు వినతి పత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రాజెక్టు అధ్యక్షురాలు పి. లక్ష్మి, మండల అధ్యక్షురాలు యు గంగమ్మ పాల్గొన్నారు.

## జిల్లా బీసీ అభివృద్ధి సహాయ అధికారికి సత్కారం

నిర్మల్ రూరల్, ప్రభాతవార్త :



నిర్మల్ జిల్లా బీసీ అభివృద్ధి సహాయ అధికారిగా ఇటీవల బదిలీపై వచ్చిన గంగాధర్‌ను జిల్లా బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో గురువారం ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా శాలువతో సన్మానించి మహాత్మా జ్యోతిబాపూలే చిత్రపటం అందించి సత్కరించారు. నిర్మల్ జిల్లాలోని బీసీ వసతి గృహాల్లో ఉన్న విద్యార్థుల అభివృద్ధి కోసం కృషి చేయాలని జిల్లా అధ్యక్షులు ఎంబడి చంద్రశేఖర్ అన్నారు. ఇందులో జిల్లా కో కన్వీనర్‌లు సిరికొండ రమేష్, కత్రోజ్ అశోక్‌చారి, కొట్టూరి కిషన్, కార్యనిర్వాహక అధ్యక్షులు మర్కంటి జీవన్, తదితరులు పాల్గొన్నారు.

# అమరవీరుల ఆశయాలకు తిలోదకాలిస్తున్న రాష్ట్ర సర్కార్

**- ప్రజా ఆగ్రహానికి గురికాక తప్పదని హెచ్చరిక**
**- పోలీసు కిష్టయ్యకు నివాళులర్పించిన మాజీ మంత్రి ఈటెల**



*నిర్మల్ జిల్లా ప్రతినిధి, ప్రభాతవార్త :*
తెలంగాణ రాష్ట్ర సాధన కోసం వందలాది మంది బలిదానాలు చేసుకుని తీసుకువచ్చిన తెలంగాణ రాష్ట్రాన్ని అమరవీరుల ఆశయాలకు విరుద్ధంగా కొనసాగిస్తూ అమరుల బలిదానాలకు వారి ఆత్మత్యాగాలకు విలువ లేకుండా చేస్తున్న సర్కారు తీరుపై మాజీ మంత్రి హుజురాబాద్ ఎమ్మెల్యే ఈటెల రాజేందర్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. తెలంగాణ ఉద్యమ మలిదశ పోరులో తెలంగాణ రాష్ట్ర సాధన కోసం యువకులు బలికావద్దని తన ఆత్మహత్యతోనైనా తెలంగాణ రాష్ట్రం సిద్ధించాలని తపనతో సెల్ టవర్ ఎక్కి తన సర్వీస్ రివాల్వర్‌తో కాల్చుకుని బలిదానం చేసిన పుట్టకొక్కుల కిష్టయ్య ముదిరాజ్ 13వ వర్ధంతి సభను పురస్కరించుకుని తెలంగాణ ముదిరాజ్ మహాసభ రాష్ట్ర కమిటి ఆధ్వర్యంలో స్థానిక గన్‌పార్కులోని అమరవీరుల స్థూపం వద్ద ఏర్పాటుచేసిన సంస్మరణ సభలో ఈటెల పోలీసు కిష్టయ్య చిత్రపటానికఇ పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఈటెల రాజేంధర్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం కోసం ఎందరో మంది యువతీ, యువకులు ఆత్మార్పణం చేసుకుంటే ప్రస్తుత ప్రభుత్వం వారి ఆశయాలకనుగుణంగా వ్యవహరించడం లేదని ఆరోపించారు. నీళ్లు, నిధులు నియామకాల కోసం ఏర్పడిన తెలంగాణ రాష్ట్రంలో ముఖ్యమంత్రి కేసీఆర్ అనుసరిస్తున్న విధానాల వల్ల కొందరు మాత్రమే బాగుడపతున్నారని, మిగతా వారు ఎలాంటి ఉపాధి అవకాశాలు లేక ఇబ్బందులకు గురవుతున్నారని,యువకులను పూర్తిగా మోసం చేస్తున్నారని దుయ్యబట్టారు. ఎన్నికల ప్రణాళికలో పొందుపర్చిన ఏ ఒక్క హామీ కూడా నెరవేర్చలేని అన్నారు. తెలంగాణ ప్రభుత్వం ఏర్పడితే నిరుద్యోగ భృతి 3016 చెల్లిస్తామని చెప్పి ఇంతవరకు కల్పించకపోవడం నిరుద్యోగ యువకులను మోసం చేయడమేనని ఆరోపించారు. కేసీఆర్ పాలనకు చరమగీతం పాడకుంటే తెలంగాణ ప్రజలు మరింత వెనక్కి వెళ్లాల్సి వస్తుందని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. కేసీఆర్ సర్కారును సాగనంపేందుకు తెలంగాణ ప్రజలు సిద్ధంగా ఉన్నారని అన్నారు. అనంతరం తెలంగాణ ముదిరాజ్ మహాసభ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చొప్పరి శంకర్ ముదిరాజ్, ముదిరాజ్ సంక్షేమ పరిషత్ అధ్యక్షులు అల్లదుర్గం సురేష్ ముదిరాజ్ తదితరులు మాట్లాడుతూ ముది రాజులు ఎదుర్కొంటున్న దీర్ఘకాలిక సమస్యలను పరిష్కరించడంలో తెలంగాణ ప్రభుత్వం ఆసక్తి చూపడం లేదని ఆరోపించారు. గత మూడు నాలుగు దశాబ్దాలుగా బీసీ డి నుంచి బీసీ ఏలోకి మార్చాలని ఉద్యమాలు చేపడితవ అప్పటి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్‌రెడ్డి జీవోనెంబర్ 15 ద్వారా 2009లో ముదిరాజులను బీసీ ఏలోకి మార్చగాదానిని కొందరు హైకోర్టుకు వెళ్లి కొట్టివేయించారన్నారు. దీనిపై సుప్రీంకోర్టును ఆశ్రయించినట్లు వారు వివరించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ముదిరాజ్ మహాసభ రాష్ట్ర ఉపాధ్యక్షులు దేవ్ సాంబయ్య, వికె మహేష్ ముదిరాజ్, రాష్ట్ర వహిళా విభాగం మాజీ కన్వీనర్ కోలా వనిత ముదిరాజ్, ఆదిలాబాద్ జిల్లా అధ్యక్షులు సలెంధర్ శివయ్య ముదిరాజ్, ఓయు జేఏసీ నాయకులు మద్దెల సంతోష్ ముదిరాజ్, లక్ష్మిగారి ఆంజనేయులు , పండుగ ప్రభాకర్, శివకుమార్, మత్స్య సహకార సంఘం అధ్యక్షులు పందిరి శ్రీనివాస్, వాణి సంపాదకులు ఉప్పరి నారాయణ, గ్రేటర్ హైదరాబాద్ యువజన విభాగం అధ్యక్ష, కార్యదర్శులు పొల్కం ప్రశాంత్, గుండు నరసింహ, మహిళ నాయకురాలు నీరజ, సోషల్ మీడియా ఇంచార్జి శివకుమార్, ఉజ్జయిని మహంకాళి ఆలయ సభ్యులు దాకి అశోక్, తదితరులు పాల్గొన్నారు.

# నిర్మల్ వార్త

## కబ్జాలు చేసే టీఆర్ఎస్ నేతలను వేటాడాలి

**- ఆదిలాబాద్ ఎంపీ సోయంబాపురావు**

*నిర్మల్, ప్రభాతవార్త :*
అధికారం ఉందని భూ కబ్జాలకఉ పాల్పడుతున్న టీఆర్ఎస్ నేతలను ప్రజలు వేటాడాల్సిన టైం దగ్గర పడిందని ఆదిలాబాద్ ఎంపీ సోయం బాపురావు విమర్శించారు. గురువారం కుంటాలలో ఆయన మాట్లాడుతూ.. ఆదిలాబాద్, నిర్మల్ జిల్లాల్లో నాలుగు పులులు తిరుగుతున్నాయని పేర్కొన్నారు. చిరుత పులుల్లాగా ప్రజలు టీఆర్ఎస్ నాయకులను వేటాడాలని చెప్పారు. డబుల్‌బెడ్‌రూమ్ ఇండ్లు ఇస్తామని చెప్పి కేసీఆర్ మోసం చేస్తున్నాడని ఆరోపించారు. రైతు రుణమాఫీ చేస్తా అంటూ అన్నదాతలను పట్టించుకోవడం లేదన్నారు. బీజేపీ అధికారంలోకి వచ్చే వరకు మీరంతా నిద్రపోకుండా కుటుంబ పాలనను అంతం చేసేందుకు కార్యకర్తలు సైనికుల్లాగా పని చేయాలని సూచించారు.

## ఎయిడ్స్‌పై డిగ్రీ కళాశాలలో ఎన్‌సీసీ, ఎన్ఎస్ఎస్ అవగాహన ర్యాలీ

*నిర్మల్ రూరల్, ప్రభాతవార్త :*



అంతర్జాతీయ ఎయిడ్స్ దినోత్సవం సందర్భంగా స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఎన్‌సిసి, ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో విద్యార్థులు, సిబ్బంది గురువారం అవగాహన ర్యాలీ నిర్వహించారు. అనంతరం జరిగిన సమావేశంలో ప్రిన్సిపాల్ డాక్టర్ జె.భీమరావు ప్రసంగిస్తూ ఈ రోజుల్లో రక రకాల వ్యాధులు సంక్రమిస్తున్నాయని తెలిపారు. ఎయిడ్స్ మహమ్మారి బారిన అమాయకులు పడుతున్నారని ఈ విషమ పరిస్థితి గురించి వారిని అవగాహన కల్పించాల్సిన కనీస బాధ్యత విద్యార్థులపై ఉందన్నారు. ఈ ర్యాలీలో ఎన్ఎస్ఎస్ సమన్వయ కర్తలు నాగేశ్వర్, సరిత రాణి, అజయ్, నర్సయ్య, రమాకాంత్‌గౌడ్, ఉమేష్, దిలీప్ తదితరులు పాల్గొన్నారు.

## నేడు శివ వినాయక మందిర్ వార్షికోత్సవ ఏర్పాట్లు

**: గ్రామాభివృద్ధి కమిటి**

*లక్ష్మణచాంద, ప్రభాతవార్త :*
మండలంలోని మునిపెల్లిలో గల శివ వినాయక ఆలయ వార్షికోత్సవంను శుక్రవారం నిర్వహించనున్నారు. ఈ వార్షికోత్సవం సందర్భంగా ప్రత్యేక పూజలు జరుగనున్నవి. వార్షికోత్సవ ఏర్పాట్ల కోసం టిడిపి జిల్లా నాయకులు చిదుగు భీంరెడ్డి రూ.10 వేలు విరాళంగా ఇచ్చారు. ఇందుకోసం గ్రామాభివృద్ధి కమిటి అన్ని ఏర్పాట్లు చేసింది. ఈ ఉత్సవానికఇ హాజరయ్యే భక్తులకు, ప్రజలకు ప్రముఖ స్త్రీ వైద్య నిపుణురాలు డాక్టర్ స్వర్ణారెడ్డి సహకారంతో అన్నదానం చేయనున్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ కమల్‌కోట్ పద్మ వెంకటరెడ్డి, కమిటి సభ్యులు గురాల దేవేంధర్‌రెడ్డి, దొడ శ్రీకాంత్, కొండాపుర్ రాజు, మేడిపల్లి గంగాధర్, షేక్ హుస్సేన్, నల్ల శ్రీను, ముక్కెర రాజేంధర్, గోపాల్, మైరావణ, గోలి గంగవ్వ, నర్సవ్వ, శైలజ, కవిత, నర్సారెడ్డి, ముఖేష్, తదితరులు పాల్గొన్నారు.

## యోగాషెడ్‌కు శంకుస్థాపన

*దహెగాం,ప్రభాతవార్త :*
దహెగాం మండలంలోని బీబ్రా గ్రామంలో ఆయుర్వేద దవాఖానా పరిసరాల్లో నేషనల్ హెల్త్ మిషన్ పథకం కింద రూ. 4లక్షల నిధులతో యోగా కేంద్రాన్ని గురువారం రోజున శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ బండ కృష్ణమూర్తి మాట్లాడుతూ గ్రామానికి యోగా కేంద్రాన్ని మంజూరు చేయడం చాలా సంతోషకర విషయమని అన్నారు. యోగా చేయడం ద్వారా ఆరోగ్యంగా ఉంటారని గ్రామ ప్రజలందరూ యోగా చేసి ఆయుస్సు పెంచుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పీఆర్ఏఈఈ ఆత్మారావు, గ్రామస్థులు నాయికిని లక్ష్మణ్, రాజయ్య, శ్రీనివాస్,వెంకన్న, తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి ఆటల పోటీల విజేతలుగా మన నిర్మల్ జిల్లా దివ్యాంగులు

*నిర్మల్/ ప్రభాతవార్త :*



అంతర్జాతీయ వికలాంగుల దినోత్సవం పురస్కరించుకుని తెలంగాణ వికలాంగుల, వయోవృద్ధుల సంక్షేమశాఖ ఆధ్వర్యంలో హైదరాబాద్‌లోని ఎల్బీ స్టేడియంలో వికలాంగులకు ఆటల పోటీ నిర్వహించడం జరిగింది. మొదట జిల్లాస్థాయిలో నిర్వహించిన పోటీల్లో ప్రతిభకనబరిన 10 మంది వికలాంగులను రాష్ట్రస్థాయి పోటీలకు పంపించడం జరిగింది. అందులో భాగంగా 29వ నవంబర్ నుంచి 1వ తేది డిసెంబర్ 22 వరకు మూడు రోజులుగా నిర్వహించిన రాష్ట్రస్థాయి పోటీలలో నిర్మల్‌కఉ చెందిన అంజి రన్నింగ్, జావెలింగ్ త్రో, అలాగే రాహెల్ అహ్మద్ రన్నింగ్‌లో ప్రతిభకనబరిచి జిల్లాకు మూడు పథకాలు తీసుకురావడం జరిగిందని జిల్లా సంక్షేమశాఖ అధికారి కె.విజయలక్ష్మి తెలిపారు. అలాగే రాష్ట్రస్థాయిలో నిర్వహించిన ఆటల పోటీల్లో జిల్లాకు పథకాలు అందడం చాలా గర్వకారణం అని కొనియాడారు. అలాగే జిల్లాకఉ చెందిన ప్రముఖులు అభినందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో నిర్మల్ జిల్లా ఫీల్డ్ రెస్పాన్స్ ఆఫీసర్ మధుసూదన్‌రెడ్డి, జిల్లా స్పోర్ట్స్ పర్సన్ రాజరత్నం, క్రీడాకారులు నాగారావు, అజయ్, నరేష్, హరిత, సంధ్య, కైలాస్, ఇర్ఫాన్ అహ్మద్ తదితరులు పాల్గొన్నారు.

## పెంబి మండలంలో దివ్యాంగులకు బస్‌పాస్‌మేళా

*పెంబి/ ప్రభాతవార్త :*
పెంబి మండలం కేంద్రంలోని దివ్యాంగులకు బస్‌పాస్‌మేళాను శుక్రవారం రోజున ఉదయం 11 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు అర్హులైన దివ్యాంగులకు పల్లె వెలుగు, ఎక్స్‌ప్రెస్, డీలక్స్ బస్సులలో ప్రయాణములో 50 శాతం రాయితీతో కూడిన బస్‌పాస్‌లు ఇస్తున్నట్లు డిపో మేనేజర్ సాయన్న తెలిపారు. దివ్యాంగులు సదరం సర్టిఫికెట్ ఒరిజినల్, జిరాక్స్, ఆధార్‌కార్డు జిరాక్స్, ఒక పాస్‌పోర్టు సైజ్ ఫోటో, 50 రూపాయలు తీసుకుని మండల ప్రజాపరిషత్ కార్యాలయానికి వస్తే కార్డులు జారీ చేస్తామని ఆయన పేర్కొన్నారు. పెంబి మండలంలోని గ్రామాల దివ్యాంగులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

## అర్హులైన వారందరికీ దళితబంధు అమలు చేయాలి

**- ఎమ్మార్పీఎస్ నిర్మల్ జిల్లా కన్వీనర్ శనిగారపు కమలాకర్**

*పెంబి/ ప్రభాతవార్త :*



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన దళితబంధు పథకం అర్హులైన దళితులందరికీ అమలు చేయాలని ఎమ్మార్పీఎస్ నిర్మల్ జిల్లా కన్వీనర్ శనిగారపు కమలాకర్ అన్నారు. అధికార టీఆర్ఎస్ పార్టీ నాయకులు దళారులుగా వ్యవహరిస్తున్నారని మండిపడ్డారు. అమాయకులైన దళిత బిడ్డలను మోసం చేస్తూ ప్రశ్నించిన వారిని బెదిరిస్తున్నారని తెలియ జేశారు. ప్రభుత్వ అధికారులు నిష్పక్షపాతంగా వ్యవహరించి అర్హులైన దళితులకు దళితబంధు అమలు చేసేలా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. అధికారం అండతో లోటుపాట్లు జరిగితే తీవ్ర పరిణామాలను ఎదుర్కొనవల్సి ఉంటుందని హెచ్చరించారు.

## మైనార్టీల సంక్షేమానికి సిఎం కేసీఆర్ కృషి

**- ఎమ్మెల్యే రేఖా శ్యామ్‌నాయక్**

*ఖానాపూర్/ ప్రభాతవార్త :*



కడెం మండలం ఎలగడప, పాత మద్దిపడగ గ్రామంలో మసీదు ప్రహారీగోడ నిర్మాణానికి ఎమ్మెల్యే ఆజ్మీర రేఖాశ్యామ్ నాయక్ భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రేఖానాయక్ మాట్లాడుతూ తెలంగాణలో మైనార్టీలకు సీఎం కేసీఆర్ పెద్దపీట వేశారని అన్నారు. రంజాన్ పండుగను పండుగ బట్టలు పంపిణీ ఘనత సీఎం కేసీఆర్‌కు దక్కిందని అన్నారు. ప్రతీ ఒక్కరూ సీఎం కేసీఆర్‌కు రుణపడి ఉండాలని అన్నారు. అనంతరం ఎమ్మెల్యే సమక్షంలో పలువురు మైనార్టీ యువకులు పార్టీలు చేరారు. యువకులు ఉత్సాహంగా పని చేయాలని సూచించారు.

# ప్రజలందరి సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

## ...ఎమ్మెల్యే కోనేరు కోపన్న

**బెజ్జూర్,ప్రభాతవార్త :**

బెజ్జూర్ మండల కేంద్రంలో గురువారం ఎమ్మెల్యే కోనేరు కోనప్ప కళ్యాణలక్ష్మి, షాదిముబారక్ లబ్దిదారులకు 76 మందికి చెక్కులు పంపిణి చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్రంలోని ప్రజలందరి సంక్షేమం కోసం ఎన్నో పథకాలను అమలు చేస్తుందని అన్నారు. పుట్టిన బిడ్డ నుండి పండు ముసలి వరకు సంక్షేమ పథకాలు అనుభవిస్తున్నారని అన్నారు. పిల్లల చదువు కోసం గురుకులాలు, మోడల్ స్కూల్‌లు,కేజీబివిలు ఉన్నాయని వృద్ధులు, వితంతువులు,ఒంటరి మహిళలు, వికలాంగులకు అందరికి పెన్షన్ అందిస్తున్నామని పేదింటి ఆడ బిడ్డల పెళ్లిళ్లకు తల్లిదండ్రులకు అప్పులు చేసే భారం తప్పిందని, కళ్యాణలక్ష్మి ద్వారా రూ. 1లక్ష116 లబ్ది చేరుకూరుతుందని ఈ పథకం వారికి వరం లాంటిదని అన్నారు. మండలంలో ఇదివరకు లేని విధంగా అభివృద్ధి జరుగుతుందని, అన్ని మారుమూల గ్రామాలకు రోడ్డు సౌకర్యం కల్పిస్తామని అన్నారు. బెజ్జూర్ నుండి కుశ్నపల్లి వరకు తారురోడ్డు వేస్తామని అలాగే కుశ్నపల్లి వాగుపై వంతెన నిర్మిస్తామని ఎవరు కూడా అనుకోలేదని కాని తాము చేసి చూపామని అన్నారు. బెజ్జూర్ నుండి ఎల్కపల్లి వరకు ఎల్కపల్లి నుండి రంగాపూర్ రోడ్డు వరకు రోడ్డు పనులను త్వరలోనే ప్రారంభిస్తామని తెలిపారు. అనంతరం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో కోనేరుచారిటబుల్ ట్రస్టు ద్వారా నిర్వహిస్తున్న మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించారు. విద్యార్థులతో పలు విషయాల గురించి చర్చించారు. ఈ సందర్భంగా వారికి మరుగుదొడ్లు, సమయానికి బస్సు సౌకర్యం కావాలని తెలిపారు. బస్సు సౌకర్యం కోసం ఆర్టీసి డిపో మేనేజర్‌తో చరవాణి ద్వారా సంప్రదించి సమస్యను పరిష్కరిస్తామని తెలిపారు. అంతే గాకుండా త్వరలోనే మరుగుదొడ్ల సమస్యను కూడా పరిష్కరిస్తామని అన్నారు. అనంతరం విద్యార్థులతో కూలిసి మధ్యాహ్న భోజనం చేశారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి పంద్రం పుష్పలత, జిల్లా రైతుబంధు సమితి అధ్యక్షుడు కోంద్ర జగ్గాగౌడ్, కోఆప్షన్ సభ్యుడు బషరత్‌ఖాన్, పీఏసీఎస్ చైర్మన్ ఓం ప్రకాష్, తహసీల్దార్ శ్రీపాల్, వివిధ గ్రామాల సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, టీఆర్‌ఎస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.



# కార్మికులు, సామాన్యుల అభ్యున్నతికి ప్రభుత్వం ఎనలేని కృషి

## ... జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ కనక యాదవ్‌రావు

**జైనూర్,ప్రభాతవార్త :**

కార్మికులు, కర్షకులు, సామాన్యుల అభ్యున్నతికి ప్రభుత్వం ఎనలేని కృషిచేస్తుందని జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ కనక యాదవ్‌రావు అన్నారు. గురువారం మండల కేంద్రంలోని మార్కెట్ యార్డులో భవన నిర్మాణ కార్మికుల సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన మహాసభ కార్యక్రమంలో పాల్గొన్నారు. భవన నిర్మాణ కార్మికులు ప్రధాన చౌరస్తా నుండి ర్యాలీగా అంబేద్కర్ చౌరస్తాకు వచ్చి అక్కడున్న బీఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మాట్లాడుతూ ఎంతో కష్టపడి పనిచేసి భవన నిర్మాణ కార్మికులు సంఘటితంగా ఉండి పనులు చేపట్టాలని, ప్రతీ కార్మికులు ఇన్సురెన్స చేయించుకోవాలని సూచించారు. భవన నిర్మాణ కార్మికుల భవనం కోసం జైనూర్‌ల సంస్థ చూడాలని, జిల్లా జడ్పిచైర్‌పర్సన్ కోవలక్ష్మి, ఎమ్మెల్యే ఆత్రం సక్కుల దృష్టికి సమస్యలు తీసుకెళ్లి పరిష్కారానికి కృషిచేస్తామని అన్నారు. ఈ సమావేశంలో ఎంపిపి కుమ్ర తిరుమల, ఎస్ఐ మధూకర్, సీఐటియూ రాష్ట్ర అధ్యక్షులు రాంమోహన్, జిల్లా అధ్యక్షుడు బాల కృష్ణ, మండల అధ్యాక్షుడు షేక్ మౌలా, నాయకులు దయానంద్, శివానంద్, షేక్‌హసన్, ప్రకాష్, తదితరులు ఉన్నారు.




# ఎయిడ్స్‌పై ప్రతీ ఒక్కరు అవగాహన కల్గి ఉండాలి

**ఆసిఫాబాద్‌రూరల్,ప్రభాతవార్త :**

ఎయిడ్స్ వ్యాధి పట్ల ప్రతీ ఒక్కరు అవగాహన కల్గి ఉండాలని డీఎంహెచ్ఓ ప్రభాకర్‌రెడ్డి తెలిపారు. గురువారం జిల్లా కేంద్రంలోని స్థానిక ప్రభుత్వ ఆసుపత్రి ఆవరణలో ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవం సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో జెండా ఊపి అవగాహన ర్యాలీని ప్రారంభించారురు. ఈ సందర్భంగా డీఎంహెచ్ఓ మాట్లాడుతూ ఎయిడ్స్ వ్యాధిపై అవగాహన కల్పించుకుని హెచ్ఐవి నివారణకు కృషిచేయాలని పిలుపునిచ్చారు. జిల్లా వ్యాప్తంగా రెండు ఐసిడిసి సెంటర్‌లతో పాటు అన్ని ప్రాథమిక కేంద్రాల్లో హెచ్ఐవి టెస్టులు ఉచితంగా చేస్తున్నట్లు తెలిపారు. జిల్లాలో ఇప్పటి వరకు 170 మంది ఏఆర్‌టి మందులు ప్రతీ నెల వాడుతున్నారని, 144 మంది ప్రతీ నెల ఆసరా పెన్షన్‌లు పొందుతున్నారని గుర్తుచేశారు. హెచ్ఐవితో జీవిస్తున్న వారి పట్ల వివక్షత చూపరాదని పేర్కొన్నారు. అనంతరం జిల్లా స్థాయి క్విజ్, వ్యాసరచన పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు జ్ఞాపికలు, ప్రశంసాపత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో డిప్యూటి డీఎంహెచ్ఓ సుధాకర్ నాయక్, వైద్యులు సత్యనారాయణ, రమేష్,సతీష్, రఫియోద్దీన్, రసీద్,రమేష్, వాసుదేవ్,వైద్య సిబ్బంది విద్యార్థులు, ఆశాలు పాల్గొన్నారు.



# హమాలీల పెరిగిన రేట్ల జీవోను విడుదల చేయాలి

**ఆసిఫాబాద్‌రూరల్,ప్రభాతవార్త :**

ఒప్పందం ప్రకారం హమాలీల పెరిగిన రేట్ల జీవోను విడుదల చేయాలని ఏఐటియూసి జిల్లా ప్రధాన కార్యదర్శి భోగె ఉపేందుకు డిమాండ్ చేశారు. గురువారం జిల్లా కేంద్రంలో స్థానిక సివిల్ సప్లై ఇంచార్జి డీఎం తారమణికి ఏఐటియూసి ఆధ్వర్యంలో నిర్వహించే సమ్మెకు సంబంధించిన నోటీసును అందజేశారు. ఈ సందర్భంగా ఏఐటియూసి జిల్లా ప్రధాన కార్యదర్శి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం సివిల్ సప్లైలో పనిచేస్తున్న హమాలీ కార్మికులకు గత 11 నెలల నుండి పెరిగిన హమాలీ రేట్లను అమలు చేయకుండా కాలయాపన చేస్తుందని ఆరోపించారు. ప్రభుత్వం ధరలు ఆకాశానికి అంటుతుండే మరోపక్క మహాలీల రేట్ల పెంచిన జీవోను విడుదల చేయకుండా నిర్లక్ష్యం వహిస్తుందని ఆందోళన వ్యక్తం చేశారు. ఇప్పటికైన రాష్ట్ర ప్రభుత్వం హమాలీల సమస్యలను పరిష్కరించి పెరిగిన రేట్ల జీవోను విడుదల చేయాలని లేని పక్షంలో 14 నుండి నిరవధిక సమ్మె చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యాక్షుడు దివాకర్, ఉపాధ్యాక్షుడు రవీందర్, శంకర్, ఏఐవైఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి చిరంజీవి, హమాలీలు కిషన్, శ్రీనివాస్, తదితరులు ఉన్నారు.



# అవగాహనతోనే రక్షణ

**దహెగాం,ప్రభాతవార్త :**

ఎయిడ్స్‌పై అవగాహనతోనే రక్షణ కల్పించుకోవచ్చని కళాశాల ప్రిన్సిపల్ అమరేందర్ అన్నారు. ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవాన్ని పురస్కరించుకుని మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఎన్‌ఎస్‌ఎస్ ఆధ్వర్యంలో ఎయిడ్స్‌పై అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ మాట్లాడుతూ ప్రజలందరికి ఎయిడ్స్‌పై అవగాహన కల్పిస్తేనే ఎయిడ్స్ రోగుల సంఖ్యను తగ్గించుకోవచ్చని అందరూ అవగాహన చెందితే శాశ్వతంగా ఎయిడ్స్ వ్యాధిని పూర్తిగా నిర్మూలించవచ్చని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్‌ఎస్‌ఎస్ ప్రోగ్రాం అధికారి నోముల చంద్రశేఖర్, కళాశాల అధ్యాపకులు, విద్యార్థిని విద్యార్థులు, ఎన్‌ఎస్‌ఎస్ వాలంటీర్లు పాల్గొన్నారు.





# ప్రపంచ ఎయిడ్స్ డే సందర్భంగా పలువురికి అవార్డుల ప్రధానం

**ఆసిఫాబాద్‌రూరల్,ప్రభాతవార్త :**

జిల్లా ఎయిడ్స్ నివారణ, నియంత్రణ విభాగం వారి ఆధ్వర్యంలో అంతర్జాతీయ ఎయిడ్స్ దినంను పురస్కరించుకుని ఆసిఫాబాద్ స్థానిక ప్రభుత్వ ఆసుపత్రి నుండి బస్టాండ్ వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ కార్య



క్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా వైద్యాధికారి టి. ప్రభాకర్‌రెడ్డి , జిల్లా అదనపు వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ సుధాకర్ నాయక్‌లు పాల్గొన్నారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ జిఆల్లలో ఎయిడ్స్, బ్లడ్ గురించి అవగాహన కల్పించారు. అనంతరం పలువురికి ఎస్ఎస్ఎంఎం టిఐ ఎన్‌జీవో కాగజ్‌నగర్ నుండి ప్రాజెక్టు మేనేజర్ ఈర్ల సునిల్‌కుమార్, చేతన టిఐ సతీష్, ఔట్ రిచ్ వర్క్ కలకోట సరోజ, కృష్ణలకు ఉత్తమ ప్రశంస పత్రం అందజేసి సన్మానించి అవార్డు అందజేశారు. హెచ్ఐవి, బ్లడ్ డొనేషన్ వ్యాస రచన పోటీలలో గెలుపొందిన వారికి శీల్డ్ ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో మెడికల్ ఆఫీసర్ సత్యనారాయణ, టి సాక్క్ యూత్ కోఆర్డినేటర్ గందె రమేష్, చేతన స్వచ్ఛంద సంస్థ ప్రాజెక్టు మేనేజర్ సతీష్, శ్రీసాయి మహిళా మండలి ప్రాజెక్టు మేనేజర్ ఈర్ల సునిల్, ఎంఅండ్‌డి నక్క శివ, జీఎన్‌ఎం సవిత, ఔట్ రిచ్ వర్కర్లు భాగ్య, సరోజ, రజిత, ఆయా స్వచ్ఛందం సేవ స్థంస్థలు ఎన్‌జీవోలు, విద్యార్థులు పాల్గొన్నారు.

# రాష్ట్ర స్థాయి టెన్నిస్ బాల్ క్రికెట్ పోటీలకు ఎంపికైన విద్యార్థులు

**కాగజ్‌నగర్,ప్రభాతవార్త :**

కాగజ్‌నగర్ పట్టణంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఓల్డ్‌కు చెందిన నలుగురు విద్యార్థులు జాతీయ స్థాయి టెన్నిస్ బాల్ క్రికెట్ పోటీల్లో పాల్గొన్నట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు నజీర్ అహ్మద్ తెలిపారు. ఈ నెల 24తేదీలో బోయిన్ పల్లి కంటోన్మెంట్ మైదానంలో జరిగిన రాష్ట్రస్థాయి టెన్నిస్ బాల్ క్రికెట్ ఎంపిక పోటిల్లో పాల్గొని 9వ తరగతికి చెందిన కె.రాజు, కె. సాయితేజ, ఎస్‌కె అస్లాం, ఎస్ సంతోష్‌లు రాష్ట్ర జట్టులో స్థానం పొందినట్లు తెలిపారు. వీరు జట్టు తరపున ఈనెల 25 నుండి 29 వరకు కర్ణాటక రాష్ట్రంలోని బీజాపూర్‌లో జరిగిన జాతీయ స్థాయి టెన్నిస్ బాల్ క్రికెట్‌లో పోటీలలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా జాతీయ స్థాయి క్రీడాకారులను, పాఠశాల ప ఈడి బి. వేణుగోపాల్‌ను పాఠశాల బృందం అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల సీనియర్ ఉపాధ్యాయులు కిషన్‌రావు సర్టిఫికెట్లు అందజేశారు. ఉపాద్యా బృందం దామోదర్ , సబీర్, అజిముద్దీన్, జహీర్, తిరుపతి, శ్రీనివాస్, మనోజ్ కుమార్, ఆశాలత, రాజేందర్ సంధ్య, హమీద, వసింజ్, అమేరలు పాల్గొన్నారు.



## ప్రభుత్వ భూమి అక్రమణకు గురికాకుండా చర్యలు తీసుకోవాలి

మల్యాల, ప్రభాత వార్త:
మల్యాల మండలంలోని ముత్యంపేట గ్రామానికి చెందిన కొండగట్టులో గల 353 సర్వే నంబర్ గల భూమిని ఇతరులు అక్రమనకు పాల్పడకుండా రెవెన్యూ అధికారులు వెంటనే చర్యలు తీసుకోవాలని ముత్యంపేట సర్పంచ్ బద్దం తిరుపతి రెడ్డి, స్థానిక తహశీల్దార్ ను కోరారు. సదరు భూమిని సర్వే జరిపించి, హద్దులు ఏర్పాటు చేసి అట్టి భూమి అక్రమణకు గురికాకుండా చర్యలు తీసుకోవాలని ఈమేరకు మండల తహశీల్దార్ సుజాతకు వినతి పత్రం అందజేసినట్లు కూడా సర్పంచ్ తిరుపతి రెడ్డి తెలిపారు.

## విద్యార్థులకు రాగి జావా పంపిణీ

తిమ్మాపూర్, ప్రభాత వార్త:
తిమ్మాపూర్ మండలంలోని జూగుండ్ల పాఠశాలలో విద్యార్థులకు



గురువారం శ్రీ సత్యసాయి సేవ సమితి వారు విద్యార్థులకు రాగిజావా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ సాయిల్ల ఎల్లయ్య విద్యార్థులకు గ్లాసులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ సాయిల్ల ఎల్లయ్య, హెచ్ఎం డేనియల్, ఉపాధ్యాయురాలు రూప, యం.డి.యం కార్మికులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## అక్రమంగా పంటను కోసిన వారిపై కేసు నమోదు

ఎలిగేడు, ప్రభాత వార్త:
ఎలిగేడు మండలం నారాయణపల్లి గ్రామానికి చెందిన మాడ రామిరెడ్డి, అతని భార్య మాడ విజ్జమ్మపై కేసు నమోదు చేసినట్లు జూలపల్లి ఎస్ఐ



వెంకటకృష్ణ తెలిపారు. ఎస్ఐ కథనం ప్రకారం... నారాయణ పల్లి గ్రామంలోని సర్వే నెంబర్ 489లో మాడ మల్లారెడ్డికి 39 గుంటల భూమి ఉందని అందులో వరి పంట వేసుకుని పండించగా మాడ రామిరెడ్డి అక్రమంగా వీరి పొలంలోకి వెళ్ళి 10 గుంటల భూమిని కోసుకున్నాడని ఫిర్యాదు చేయడంతో విచారణ చేసి భార్యాభర్తలపై కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ తెలిపారు.

## భవన నిర్మాణ కార్మికులకు, హమాలీలకు టీ షర్ట్స్ అందజేత

ఎలిగేడు, ప్రభాత వార్త:
ఎలిగేడు మండల కేంద్రంలోని భవన నిర్మాణ కార్మికులు, పెయింటర్లు జూలపల్లి మండలం తెలుకుంట గ్రామానికి చెందిన హమాలీలు డ్రెస్ కోడ్ కావాలని కేసీఆర్ సేవాదళం రాష్ట్ర ఉపాధ్యక్షులు, జూలపల్లి జడ్పిటిసి బొద్దుల లక్ష్మణ్‌ను కోరగా వెంటనే స్పందించి ఎలిగేడు సర్పంచ్ సొల్లు పద్మ చేతుల మీదుగా టీ షర్టులను అందించి తన దాతృత్వాన్ని చాటుకున్నాడు. ఈ కార్యక్రమంలో కేసీఆర్ సేవాదళం పెద్దపల్లి జిల్లా ఉపాధ్యక్షులు చిప్ప రమేష్, చిప్ప శ్రీకాంత్, బొద్దుల వెంకటేశం, భవన నిర్మాణ కార్మికులు పెయింటర్స్ హమాలీలు, టీఆర్ఎస్ నాయకులు, పాల్గొన్నారు.



## పిచ్చి కుక్కల దాడిలో మేకలు మృతి

వీణవంక, ప్రభాత వార్త:
వీణవంక మండలం మామిడాలపల్లి గ్రామంలో బావు శ్రీనివాస్



యాదవ్‌కు చెందిన మేకల మందపై పిచ్చికుక్కలు దాడి చేయగా మేకలు మృతి చెందాయి. ఎన్నిసార్లు అధికారులకు చెప్పిన పట్టించుకోకపోవడం, వారి నిర్లక్ష్యం వలన గ్రామంలో 20 మందికి పైగా దాడి చేశాయి. నిరుపేద అయిన బావు శ్రీనివాస్‌కు చెందిన మేకలు మరణించగా వారు ఉపాధి కోల్పోయారని రోదిస్తున్నారు. కుక్కల విషయంలో సంబంధిత అధికారులు వెంటనే స్పందించాలని లేదా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్ళాలని గ్రామస్తులు డిమాండ్ చేస్తున్నారు.

## మూడవ మహాసభల పోస్టర్‌ను ఆవిష్కరించిన సిఐటియు నాయకులు

తంగళపల్లి, ప్రభాతవార్త :
తంగళపల్లి మండల కేంద్రంలో సిఐటియు రాజన్న సిరిసిల్ల జిల్లా 3వ మహాసభల పోస్టర్‌ను సిఐటియు నాయకులు గురువారం ఆవిష్కరించారు.



ఈ సందర్భంగా సిఐటియు కార్యదర్శి కోడం రమణ మాట్లాడుతూ మండలంలోని అన్ని రంగాల కార్మికులు పెద్ద ఎత్తున హాజరై ఈ మహాసభలను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి మోర అజయ్, గోవిందు లక్ష్మణ్, కుడిక్యాల కనకయ్య, కృష్ణవేణి, గడ్డం ఎల్లయ్య, అన్నల్దాస్ గంగాధర్, గోరంతల రాజమల్లు, హరిదాసు, గడ్డం రాజశేఖర్, మండలంలోని వివిధ రంగాల నాయకులు, కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

## నవోదయ కళాశాలలో ఫ్రెషర్స్ డే వేడుకలు

ధర్మపురి, ప్రభాతవార్త :
ధర్మపురి మండల కేంద్రంలోని నవోదయ డిగ్రీ కళాశాల విద్యార్థులు గురువారం ఫ్రెషర్స్ డే వేడుకలు ఘనంగా నిర్వహించుకున్నారు. విద్యార్థులు అధ్యాపకులు స్థానిక ఎస్‌హెచ్ గార్డెన్‌లో సమావేశమయ్యారు. వేడుకల్లో భాగంగా విద్యార్థులు ప్రదర్శించిన నృత్యాలు, సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. ఈ సందర్భంగా పలువురు అధ్యాపకులు మాట్లాడుతూ విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత స్థాయికి చేరుకోవాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల కరస్పాండెంట్ సంగోజు అంజయ్య, ప్రిన్సిపాల్ పోచన్న, లయన్స్ క్లబ్ సెక్రటరీ పైడి మారుతి, కళాశాల అధ్యాపకులు అశోక్, రాజ్‌కుమార్, బక్కిశెట్టి గణేష్, మహేష్, విజయ, లక్ష్మణ్, ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.




## ఎయిడ్స్ దినోత్సవ ర్యాలీ

బెజ్జూర్,ప్రభాతవార్త :
బెజ్జూర్ మండల కేంద్రంలో గురువారం ప్రపంచ ఎయిడ్స్ దినం సందర్భంగా వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో బెజ్జూర్ ప్రాథమిక ఆరోగ్య



కేంద్రం సిబ్బంది విద్యార్థులతో కలిసి అవగాహన ర్యాలీ నిర్వహించారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నుండి ప్రధాన వీధుల గుండా ఎయిడ్స్‌ను నివారిద్దాం దేశాన్ని కాపాడుదాం అంటు నినాదాలు చేశారు. ఎయిడ్స్ వ్యాధికి మందు లేదని నివారణ ఒక్కటే మార్గమని ఎయిడ్స్ గురించి భయపడాల్సిన అవసరం లేదని ప్రతీ ఒక్కరు అవగాహన కల్గి ఉండాలని వారు సూచించారు. ఈకార్యక్రమంలో డాక్టర్ సుంకన్న, హెచ్‌వి రేణుక, ఎల్‌టి దిలిప్‌కుమార్, ఏఎన్‌ఎంలు సునిత, మేఘన,సైదమ్మ, మంజుల, ఆశా కార్యకర్తలు,పాల్గొన్నారు.

## పార్టీ బలోపేతానికి కృషిచేస్తా

ఆసిఫాబాద్‌రూరల్,ప్రభాతవార్త :



కుమ్రం భీం ఆసిఫాబాద్ జిల్లాలో భారతీయ జనతాపార్టీని బలోపేతం చేసేందుకు కృషిచేస్తానని ఆ పార్టి జిల్లా ప్రధాన కార్యదర్శి సెర్ల మురళీధర్ పేర్కొన్నారు. గురువారం స్థానికంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో బీజేపి జిల్లా ప్రధాన కార్యదర్శిగా సెర్ల మురళీదర్‌ను ఆ పార్టీ జిల్లా అధ్యక్షుడు కొత్తపల్లి శ్రీనివాస్ రెండోసారి నియమించినట్లు పేర్కొన్నారు. తనపై ఉన్న నమ్మకంతో జిల్లా ప్రధాన కార్యదర్శిగా నియమించినందుకు తనపై మరింత బాధ్యత పెరిగిందని వెల్లడించారు.

## ఆధునిక కుమ్మరి ఉత్పత్తులపై శిక్షణ కేంద్రం ప్రారంభం

కాగజ్‌నగర్‌రూరల్,ప్రభాతవార్త :
కాగజ్‌నగర్ మండలంలోని అందవెల్లి గ్రామంలో గురువారం కుమ్మరి శిక్షణ కేంద్రాన్ని జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి అధికారి కె.



సత్యనారాయణరెడ్డి ప్రారంభించారు. జిల్లా కలెక్టర్ రాహుల్‌రాజ్, అదనపు కలెక్టర్ చాహత్ బాజ్‌పాయి ప్రోత్సాహంతో కుమ్మరి కులస్తులకు ఆధునిక కుమ్మరి ఉత్పత్తులపై శిక్షణ ఇవ్వడం జరుగుతున్నది. ఈ కార్యక్రమంలో జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి అధికారి సత్యనారాయణ రెడ్డి, జిల్లా టూరిజం అధికార రామకృష్ణ, జిల్లా కుమ్మరి సంఘం జిల్లా అధ్యక్షుడు మల్లేష్, నాయకులు, కుమ్మరి కుల సభ్యులు పాల్గొన్నారు.

## ఆరె అధ్యక్షుడిగా తిరుపతి

కోనరావుపేట,ప్రభాతవార్త
కోనరావుపేట మండలం మామిడిపల్లి గ్రామ ఆరె కుల సంక్షేమ సంఘం అధ్యక్షుడిగా సూరె తిరుపతి ఏకగ్రీవంగా ఎన్నికైయ్యారు.గురువారం స్థానిక ఆరె సంఘ భవనంలో జరిగిన అధ్యక్ష, కార్యవర్గ సభ్యుల ఎన్నికలు జరిగాయి.ఉపాధ్యక్షుడిగా దేవయ్య, కోశాధికారిగా కోల శ్రీకాంత్, కార్యదర్శిగా లడే నర్సింగం, సంయుక్త కార్యదర్శిగా సిందే రఘుపతిలు ఏకగ్రీవంగా ఎన్నికైయ్యారు. నూతన కార్యవర్గ సభ్యులకు సంఘ సభ్యులు అభినందనలు తెలిపారు.

# మన ఊరు మన బడి పనులు వేగవంతం చేయాలి



**వీర్నపల్లి, ప్రభాతవార్త:** ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న మన ఊరు మన బడి పనుల్లో వేగం పెంచాలని కలెక్టర్ అనురాగ్ జయంతి అన్నారు. వీర్నపల్లి మండలంలో గురువారం పర్యటించారు. పాఠశాలల్లో చేపడుతున్న పనులను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. అంగన్‌వాడీ కేంద్రంలో చిన్నారులతో ముచ్చటించారు. సీఎస్ఆర్‌లో భాగంగా నిర్మిస్తున్న భవన నిర్మాణ పనులు చూశారు. డబుల్ బెడ్రూం ఇళ్ల నిర్మాణంపై సమీక్షా నిర్వహించారు. పనుల్లో జాప్యంపై గుత్తేదారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో డీఈవో రాధాకిషన్, ఉప తహసీల్దార్ ప్రవీణ్‌కుమార్, పీఆర్ ఈఈ సూర్యప్రకాష్, సర్పంచులు జోగినపల్లి లత, భూక్య రవినాయక్ తదితరులు పాల్గొన్నారు.

## సింగరేణిలో నెంబర్ వన్‌గా ఆర్జీ వన్

**- 125శాతం ఉత్పత్తి సాధించి టాపర్‌గా నిలిచిందని వెల్లడించిన జీఎం కల్వల నారాయణ**





**గోదావరిఖని, ప్రభాతవార్త:** సింగరేణి కాలరీస్ సంస్థలో నవంబర్ నెలలో ఉత్పత్తి లక్ష్యాన్ని అధిగమించి ఆర్జీ 1 నెంబర్ వన్‌గా నిలిచింది. నవంబర్ నెలలో 3,70,708 టన్నుల ఉత్పత్తి లక్ష్యానికి గాను 4,64,243 టన్నుల ఉత్పత్తి సాధించి 125శాతంతో సింగరేణి సంస్థలో అధికోత్పత్తి సాధించి టాపర్‌గా నిలిచింది. ఈ మేరకు ఆర్జీ 1 జీఎం కల్వల నారాయణ గురువారం జీఎం కార్యాలయంలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడుతూ నవంబర్ నెలలో సాధించి ఉత్పత్తి వివరాలు తెలిపారు. సింగరేణి సంస్థలో మణుగూర్ డివిజన్ కూడా 114శాతం బొగ్గు ఉత్పత్తి సాధించి ద్వితీయ స్థానంలో నిలవగా, ఆర్జీ 2 డివిజన్‌లో 106శాతం ఉత్పత్తి సాధించి మూడవ స్థానంలో నిలిచింది. సింగరేణి సంస్థలో మొత్తం 11 డివిజన్‌లలో ఇల్లందు డివిజన్ 100శాతం ఉత్పత్తి సాధించింది. కొత్తగూడెంలో 84శాతం, ఆర్జీ 3 డివిజన్‌లో 72శాతం, అడ్రియాల ప్రాజెక్ట్ 78శాతం, భూపాలపల్లి 54శాతం, బెల్లంపల్లి 64శాతం, మందమర్రి డివిజన్‌లో 82శాతం, శ్రీరాంపూర్ డివిజన్‌లో 85శాతం బొగ్గు ఉత్పత్తి సాధించాయి. నవంబర్ నెలలో మొత్తం 11 డివిజన్లల్లో 71,91,730 టన్నులకు గాను 60,51,781 టన్నుల ఉత్పత్తి సాధించి ఓవర్ ఆల్‌గా నవంబర్ నెలలో 84శాతం ఉత్పత్తి సాధించింది. సంస్థ ఈ 2022-23 ఆర్థిక సంవత్సరానికి నిర్దేశించిన 74 మిలియన్ టన్నుల బొగ్గు ఉత్పత్తి సాధించడానికి మరో నాలుగు నెలల కాలం మిగిలి ఉంది. ప్రస్తుత ఉత్పత్తి పరిస్థితులను పరిశీలిస్తే జనవరి నుంచి మార్చి నెలలను ప్రొడక్షన్ నెలలుగా ప్రకటించి ఆ మూడు నెలల పాటు ముఖ్య మైన అధికారులకు, సూపర్ వైజర్ స్టాఫ్‌కు సెలవులు ఇవ్వకుండా కఠినమైన నిర్ణయాలు కఠినమైన నిర్ణయాలు అమలు పరిచి ఉత్పత్తి సాధనే ధ్యేయంగా ముందుకు సాగుతూ ఉత్పత్తి లక్ష్యాలను అధిగమించడానికి అధికారులు ఒక పథకం ప్రకారం ఉత్పత్తి సాధిస్తారు. ఈ సందర్భంగా జీఎం కల్వల నారాయణ మాట్లాడుతూ ఇదే తరహాలో ఉత్పత్తి సాధిస్తే ఉత్పత్తి లక్ష్యాలను సాధించి తీరుతామని జీఎం దీమా వ్యక్తం చేశారు. ఇంకా ఈ విలేకరుల సమావేశంలో ఏజీఎం ఎఫ్అండ్ఏ రామక్రిష్ణ, డిజీఎం పర్సనల్ సిహెచ్.లక్ష్మీనారాయణ, డిజీఎం సివిల్ నవీన్, ఓసిపి 5 పివో చంద్రశేఖర్, డిజీఎం ఏరియా వర్క్‌షాప్ మదన్ మోహన్, డిజీఎం ఐఈడి ఆంజనేయులు, డిజీఎం ఎన్విరాన్‌మెంట్ ఆంజనేయప్రసాద్, ఎస్ఎస్ఓ వీరారెడ్డి, సీనియర్ సర్వే అధికారి ప్రభాకర్, ఎసిఎంఓ డాక్టర్ అంబిక తదితరులున్నారు.

## మన ఊరు మన బడి పనులను పరిశీలించిన కలెక్టర్

**చొప్పదండి ప్రభాతవార్త:** మండల పరిధిలోని రాగంపేట గ్రామంలో ప్రాథమిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జరుగుతున్న మనఊరు మన బడి పనుల పురోగతిని జిల్లా అదనపు కలెక్టర్ గరిమా అగర్వాల్ పరిశీలించారు. ఈ మేరకు వారు మాట్లాడుతూ తరగతి గదులు చీకటిగా ఉన్నందున విద్యుత్ దీపాలు వినియోగించుకోవాలని ఉపాధ్యాయులకు సూచించారు. ప్రాథమిక పాఠశాల గదులకు వేసిన రంగులు,విద్యుత్ పనులను పరిశీలించారు. మరుగుదొడ్లలో టైల్స్ పనులు పూర్తి చేయాలని కుళాయిలు పనిచేసేలా చూడాలని అన్నారు. ఉన్నత పాఠశాలలో తరగతి గది పైకప్పు పెచ్చులు ఊడుతున్నందున మరమ్మత్తులు పూర్తి చేయించాలని కోరారు. ఉన్నత పాఠశాలలో మన ఊరు మన బడి పనులు వేగవంతం చేయాలని క్రీడా ప్రాంగాణం ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. రాగంపేట పాఠశాలను ఆదర్శ పాఠశాలగా అభివృద్ది చేయాలని అటల్‌టింకరింగ్ ప్రయోగశాల మంజూరు చేయాలని అంగన్‌వాడి భవనాన్ని నిర్మించాలని ఎంపిటిసి ఫోరం అధ్యక్షులు, స్థానిక ఎంపిటిసి సింగిరెడ్డి క్రిష్ణారెడ్డి కోరగా ప్రతిపాదనలు పంపాలని జిల్లా విద్యాధికారిని, ఎంపిడిఒను ఆదేశించారు. అనంతరం ఉపాధి హామీ నర్సరీ పరిశీలించి మొక్కల పెంపకంపై పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో డిఆర్‌డి పిడి శ్రీలత, తహసీల్దార్ అంబటి రజిత, ఎంపిడిఒ ఇనుకొండ స్వరూప, జిల్లా విద్యాధికారి, ఎంపిఒ రాజగోపాల్‌రెడ్డి, మామిడి రాజేశం, పంచాయతీ రాజ్ కార్యనిర్వాహక సహాయ ఇంజనీర్లు మండల విద్యాధికారి, గ్రామ కార్యదర్శి శ్రీకాంత్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఉపాధి హామీ మండల అధికారి, సిబ్బంది వార్డు సభ్యులు మామిడి గంగరాజు పాల్గొన్నారు.

# సెంట్రల్‌లైటింగ్ పనులను పరిశీలించిన అడిషనల్ కలెక్టర్



**చొప్పదండి ప్రభాతవార్త:** పురపాలక సంఘం చొప్పదండి పట్టణాన్ని అడిషనల్ కలెక్టర్ గరిమా అగర్వాల్ సందర్శించారు. ఇట్టి సందర్భనలో భాగంగా మన ఊరు మన బడి కార్యక్రమంలో జరుగుతున్న పనులను పర్యవేక్షించారు. పర్యవేక్షణ అనంతరం చేపట్టిన పనులను వెంటనే పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. అలాగే పట్టణంలో జరుగుతున్న సెంట్రల్ లైటింగ్ పనులను పర్యవేక్షిస్తూ అధికారులకు పలు సూచనలు అందజేసి పనులను త్వరితగతిన పూర్తిచేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ గుర్రం నీరజ, రెండవ వార్డు కౌన్సిలర్ మాడూరి శ్రీనివాస్, ఇఇ సంపత్, మండల తహసీల్దార్ అంబటి రజిత, ఎంపిడిఒ స్వరూప రెడ్డి, మున్సిపల్ కమీషనర్ శాంతికుమార్, ఎఇ రాజేశం, సిబ్బంది పాల్గొన్నారు.

# రోడ్డు ఇరువైపులా నాటిన మొక్కల పెంపకంపై అశ్రద్ధ చేయొద్దు

**- జగిత్యాల అదనపు కలెక్టర్ ముకరంద్**



**మల్యాల, ప్రభాత వార్త:** మొక్కలు నాటిన నుండి వాటిని సక్రమ రీతిలో సంరక్షించి, మొక్కల పట్ల నిర్లక్ష్యం చేయకుండా బాధ్యత వహించాలని జగిత్యాల జిల్లా అదనపు కలెక్టర్ మంద ముకరంద్ అన్నారు. గురువారం మల్యాల మండల పరిధిలోని రాజారం, రామన్న పేట, నూకపల్లి, ముత్యంపేట గ్రామ పంచాయతీ పరిధిలోని జాతీయ రహదారి ఇరువైపులా గల ఏవెన్యూ ప్లాంటేషన్ కు మొక్కల చుట్టూ పెరిగిన పిచ్చి గడ్డితో తొలగించి, సాసరింగ్ చేసి, పెద్దగా పెరిగిన మొక్కలకు వాటర్ కలిపిన రంగును వేయాలన్నారు. అంతే కాకుండా రెగ్యులర్‌గా మొక్కలను కాపాడే విధమైన ట్రీగార్డ్‌లు ఏర్పాటు చేసి ట్యాంకర్ ద్వారా వాటరింగ్‌తో పాటు ప్లాస్టిక్ కవర్ రహిత గ్రామాలుగా చర్యలు చేపట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో డిఆర్‌డివో వినోద్, డిఎఫ్ఒ, ముత్యంపేట సర్పంచ్ బద్దం తిరుపతి రెడ్డి, ఉపాధి హామీ ఏపివో శ్రీనివాస్, మండల పంచాయతీ వాసవి, కార్యదర్శులు పాల్గొన్నారు.

# అర్హులందరినీ ఓటరు జాబితాలో చేర్చండి

**- రాష్ట్ర ఎన్నికల అబ్జర్వర్ వాణి ప్రసాద్**



**పాలకుర్తి, ప్రభాతవార్త:** అర్హులైన వారిని ఓటరు జాబితాలో చేర్చాలని రాష్ట్ర ఎన్నికల అబ్జర్వర్ వాణి ప్రసాద్ బిఎల్ఓలకు సూచించారు. గురువారం వాణి ప్రసాద్ మండలంలోని జిడినగర్, బసంతనగర్ పాఠశాలల్లో ఉన్న పోలింగ్ కేంద్రాలను ఆమె సందర్శించారు. స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ నర్సింహమూర్తి, పాలకుర్తి తహశీల్దార్ కటకం వరంధన్‌తో కలిసి ఆమె ఈ రెండు కేంద్రాలను సందర్శించారు. ఈ సందర్భంగా ఆమె బిఎల్ఓలకు పలు సూచనలు చేశారు. ప్రతి ఇంటికి వెళ్లి అర్హులను గుర్తించాలని అన్నారు. 17 సంవత్సరాలు నిండిన వారిని కూడా ఓటరు నమోదు జాబితాలో చేర్చాలని అన్నారు. ఎన్నికలు మరో సంవత్సరం ఉన్నందున అప్పటి వరకు వీరు 18 సంవత్సరాల నిండి ఓటు హక్కు పొందడానికి సులభతరం అవుతుందని అన్నారు. ఒకటి రెండు, నెలలు తక్కువ ఉన్నా గానీ వారి పేర్లు నమోదు చేసుకోవాలని సూచించారు. అలాగే ఫారం 7 ప్రకారంగా సవరణలు చేయాలని అన్నారు. చనిపోయిన వారి పేర్లను గుర్తించి కుటుంబ సభ్యుల ఆమోదం మేరకు జాబితా మేరకు వారి పేర్లను తొలగించాలని అన్నారు. కొత్తగా పెళ్లి అయిన వారిని జాబితాలో చేర్చాలని అన్నారు. పెళ్లి అయి వేరే ప్రాంతానికి వెళ్లిన వారి పేర్లను జాబితా నుంచి తీసివేయాలని అన్నారు. ఈ క్రమంలో కుటుంబ సభ్యుల సంతకాలు తప్పనిసరిగా తీసుకోవాలని వాణి ప్రసాద్ సూచించారు. కేంద్ర ఎన్నికల సంఘం ఇటీవల ప్రకటించిన షెడ్యూల్ ప్రకారం ఓటరు నమోదు కార్యక్రమాన్ని చేపట్టాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఇంకా బసంతనగర్ సర్పంచ్ కట్టకోల వేణుగోపాల్ రావు, ఆర్ఐ భాను ప్రసాద్, బిఎల్ఓ సూపర్ వైజర్స్ కిరణ్ తదితరులున్నారు.

## పారదర్శకంగా ఓటరు నమోదు ప్రక్రియ నిర్వహణ జరగాలి

**- అదనపు సీఈవో మాణిక్ రాజ్ కన్నన్**



**పెద్దపల్లి జిల్లాబ్యూరో, ప్రభాతవార్త:** జిల్లాలో పారదర్శకంగా ఓటరు నమోదు ప్రక్రియ నిర్వహించాలని అదనపు ముఖ్య ఎన్నికల అధికారి మాణిక్ రాజ్ కన్నన్ అధికారులకు సూచించారు. అడిషనల్ చీఫ్ ఎలెక్టోరల్ అధికారి మాణిక్ రాజ్ కన్నన్, రాష్ట్ర ప్రభుత్వ ప్రిన్సిపాల్ సెక్రటరీ, పర్యావరణ పరిరక్షణ శిక్షణ, పరిశోధనా సంస్థలో డైరెక్టర్ జనరల్‌గా పని చేస్తూ పెద్దపల్లి జిల్లా ఎలెక్టోరల్ రోల్ అబ్జర్వర్‌గా వచ్చిన ఏ వాణి ప్రసాద్, జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్.సంగీత సత్యనారాయణతో కలిసి గురువారం సమీకృత జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో ప్రత్యేక ఓటరు నమోదు కార్యక్రమం, స్వీప్ కార్యక్రమాలపై సంబంధిత జిల్లా అధికారులతో సమీక్షించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పారదర్శకమైన ఎన్నికల నిర్వహణకు అర్హులైన ప్రతి ఒక్కరికి తప్పనిసరిగా ఓటు హక్కు అందించాలని, ఓటరు జాబితా పకడ్బందీగా సిద్ధం చేయాలని అన్నారు. ఓటరు నమోదు ప్రక్రియలో భాగంగా క్షేత్రస్థాయిలో అనుసరిస్తున్న విధివిధానాలపై బూత్‌స్థాయి అధికారులు, ఎఈఆర్ఓలు , ఈఆర్ఓలను ఆరా తీశారు. జిల్లా ఎలెక్టోరల్ రోల్ అధికారి ఏ.వాణి ప్రసాద్ మాట్లాడుతూ క్షేత్రస్థాయిలో పోలింగ్ కేంద్రాల పర్యటన సందర్భంలో తాను బూత్ స్థాయి అధికారులు పని తీరును పరిశీలించడం జరిగిందని, ప్రతీ ఒక్క బూత్ స్థాయి అధికారి రిజిస్టర్ నిర్వహించాలని సూచించారు. జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్.సంగీత సత్యనారాయణ మాట్లాడుతూ అదనపు సీఈవో, జిల్లా ఎలక్టోరల్ రోల్ అబ్జర్వర్ తెలిపిన సూచనలను అధికారులు తూచా తప్పకుండా పాటించాలని కలెక్టర్ ఆదేశించారు. సమావేశంలో అదనపు కలెక్టర్ వి.లక్ష్మీనారాయణ, ఈఆర్ఓలు డి.వెంకట మాధవ రావు, వీరబ్రహ్మచారి, నర్సింహమూర్తి, ఏఈఆర్ఓలు, స్వీప్ యాక్టివిటీస్ శ్రీధర్, జిల్లా సంక్షేమాధికారి రౌఫ్ ఖాన్, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ ప్రమోద్ కుమార్, జిల్లా ఇంటర్మీడియట్ అధికారి కల్పన, సంబంధిత అధికారులు, ఎలక్షన్ డిటి ప్రవీణ్ తదితరులున్నారు.

